దావణగెరె

ఫ్యాషన్ ఫ్యాబ్రిక్స్



చేతికి మెత్తగా తగిలే
ప్రియ మరియు ప్రేమిక,
టెరీన్* చీరలు
వ్యక్తిగత అభిరుచులకు తగినట్టుగా
రకరకాల రమ్యమైన రంగులు,
దివ్యమైన డిజైన్లు గల చీరలు

ఇంకా ఇవి కూడా లభిస్తాయి

- సూటింగ్స్ ● షర్టింగ్స్
- డ్రెస్ మెటీరియల్స్ ● కేంబ్రిక్స్
- టూ X టూ రూబియాలు
- టర్కిష్ టవళ్లు

T/8 88/B/TEL

*టెరీన్ అన్నది CAFI ట్రేడ్ మార్క్

ది దావణగెరె కాటన్ మిల్స్ లిమిటెడ్

హనుమంతప్ప బిల్డింగ్స్ చిత్రదుర్గ రోడ్ దావణగెరె 577 002

షో రూములు కావేరీ భవన్, బెంగుళూరు 560 009 దాజీబన్ పేట హుబ్లి 580 020 చిత్ర దుర్గ రోడ్ దావణగెరె 577 002

ఉత్తరాలు

కథలు

నటి జీవిత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగుంది సస్పెన్స్ డాడీ వియ్ నీడ్ లవ్ కథలు చాలా ఆనందదాయకంగా వున్నాయి బొండా అప్పారావు నెల్లిమర్ల

* * *

నటి జీవిత ముఖచిత్రంతో వెలువడిన వారపత్రికలో తానొకటి తలిస్తే మరియు డాడీ వియ్ నీడ్ లవ్! కథలు చాలా బాగున్నవి

నిమ్మల ఉమామహేశ్వరరావు ఖర్గపూర్

సీరియల్స్

జీవిత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా ఉన్నది ప్రేమసాగర మదనం ముగింపు బాగున్నది రావినూతలసువర్ణా కన్నన్ సీరియల్ మంజీరనాదం చాలా ఆసక్తికరంగా సాగుతున్నది రచయిత్రికి మా ధన్యవాదములు

బి వి రమణ బి రఘునాద్ రాయగడ

* * *

డి యస్ ఎ విజయ్ సీరియల్ అద్భుతంగా వుంది ముఖ్యంగా నవలలోని ప్రతీ కదలికా హృదయాన్ని హత్తుకుంటోంది రచయిత్రికి అభినందనలు చోడవరపు నాగేశ్వరరావు

హైదరాబాద్

దురాచారం అరికట్టాలి

9 15 అక్టోబర్ 87 నాటి జీవిత ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది సతీ సహగమనం మానవతకు మచ్చ అనే వ్యాసం చదివి చాలా చలించిపోయాను అంతరించి పోయిందనుకున్న దురాచారం మళ్ళీ ఇన్నేళ్ళకి విషపు చిగుర్లు వేస్తున్నది ప్రభుత్వం దీనిని అరికట్టాలని ఆ చిగుర్లను తుంచివేయాలని కోరుతున్నాను

బి కేశవ్‌నాయుడు గుంటూరు

శోచనీయం!

9 15 అక్టోబర్ 87 సంచికలో సతీసహగమనం గురించి ప్రభుత్వం యీ దారుణంపై ఎటువంటి చర్య తీసుకోక పోవడం శోచనీయం ఇటువంటి సంఘ వ్యతిరేక చర్యలపై ప్రభుత్వం ఎల్లప్పుడూ జాగరూకత వహించగలదని కోరుతున్నాను

ఎన్ శ్రీనివాసులు పర్లాకిమిడి

న్యూఢిల్లీ లేఖ

శ్రీ జయ్‌దుబాషీగారి న్యూఢిల్లీ లేఖ కమ్యూనిస్టుల నిజ స్వరూపాన్ని ముఖాన కుంద్రబద్దలు కొట్టినట్లు ఉన్నది వున్నట్లు చెప్పారు మాతృదేశాభిమానం లేని పార్టీలు దేశానికి ప్రజలకూ సర్వ వినాశనకరమైనవి వెనక న్యూఢిల్లీ లేఖ రచయిత శ్రీ కృష్ణగారి తర్వాత శ్రీ జయ్‌దుబాషీగారే దేశభక్తి జ్యోతిని అయోమయంలో కారు చీకటిలో కొట్టుమిట్టాడే యువత కోసం వెలిగించి సత్‌పథ దర్శనం కావిస్తున్నారు వారికి నా నమస్సులు వందే మాతరమ్!

డా డి యల్ నరసింహాచార్యులు

గుంటూరు ☐

కొత్త శీర్షిక

న్యాయపీఠం

పాఠకులకి ఆసక్తిదాయకంగా ఉపయోగకరంగా ఉండే ఈ శీర్షికలో న్యాయ సంబంధమైన ఎన్నో సమస్యలకి సుప్రీమ్ కోర్టు హైకోర్టులు ఇచ్చిన తీర్పులని ఉదహరిస్తూ రచయిత ప్రముఖ న్యాయవాది శ్రీ బలివాడ బాస్కరరావు ఎం ఎ ఎల్ ఎల్ బి రాసిన వ్యాసాలని వారం వారం ప్రచురిస్తాము ఈ కొత్త శీర్షిక పాఠకులందరికీ ముఖ్యంగా న్యాయవాదులు పోలీసు అధికారులు వ్యాపారస్తులు ఉద్యోగులు మొదలైన వారికి ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాము –సం

త్వరలో ప్రారంభం!

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938 1972)

6 12 నవంబర్ 87

శ్రీ ప్రభవ నామ సం కార్తీక బ పాడ్యమి

సంపుటము 80 సంచిక 11

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యనిర్వాహక (యాక్టింగ్) సంపాదకుడు

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు	2 75
పోస్టులో 6నెలల చందా	రు	80 60
పోస్టులో 12నెలల చందా	రు	161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక


ముఖచిత్రం

నటి విజయశాంతి

(ఫోటో జగ్‌మోహన్)

న్యూఢిల్లీ లేఖ

డా. జయ్ దుబాషి




భారతీయత, మతం ఒకవరలో ఇమడవా?

కొందరు మనుషులు తాము మొదట భారతీయులమని, తర్వాతనే హిందువులమో, ముస్లింలమో, క్రైస్తవులమో నని అంటారు. మరి కొందరు తాము మొదట హిందువులమో, ముస్లింలమోనని, ఆ తర్వాతనే భారతీయులమని అంటారు. మూడో తరగతిలో ఏక కాలంలో భారతీయులు గానూ, హిందువులుగానూ లేదా క్రైస్తవులు గానూ, లేదా ముస్లింలుగానూ ఉండే వాళ్ళున్నారు. ఇంకా ఒక నాలుగో తరగతి కూడా ఉన్నది. అది చాలా ప్రమాద కరమైనటువంటిది. దానిలో వ్యక్తులు భారతీయులూ కారు, హిందువులో ముస్లింలో కూడా కారు వాళ్ళు పూర్తిగా అవినీతి పరులు పూర్తిగా మత వ్యతిరేకులు కనుక వాళ్ళు ఏక కాలంలో మీ తల నరికేసి మీ దేశాన్ని గొంతు నులమ గలరు ఇదంతా వాళ్ళు మార్క్సిజం అని పిలిచేటటువంటి ఏదో ఉన్నత భావ జాలం పేరు మీద చేయగలరు

నేను మూడో తరగతికి చెందిన వాణ్ని నేను ఏక కాలంలో భారతీయుణ్ని హిందువును కూడా ఆ రెంటి మధ్య నేనెటువంటి వైరుధ్యాన్ని చూడడం లేదు ఎందుకంటే భారతీయుడు గానూ ముస్లింగానూ ఉన్న వ్యక్తితో లేదా భారతీయుడు గానూ క్రైస్తవుడు గానూ ఉన్న వ్యక్తితో నా కెటువంటి ఘర్షణా లేదు ఐతే విడివిడి భాగాలలో నివసించే మనుషుల మీద అంటే మొదట భారతీయులు గానూ తర్వాత మరేదో గానూ నివసించే మనుషుల మీద నాకు అనుమానం కలుగుతుంది హిందువు గానో ముస్లింగానో క్రైస్తవుడు గానో ఉండడం ఏదో సిగ్గుపడ వలసి నటువంటి తప్పుడు పనిగా వాళ్ళు భావిస్తారని ఏస్తుంది ఐతే అటు భారతీయులు గానూ ఇటు హిందువులు గానూ ఉండకుండా ఆ రెండూ సిగ్గు పడవలసిన పని భావించే నంబూద్రిపాద్ రణదివేల వంటి మనుషులను నేను ఇంకా ఎక్కువగా అనుమానిస్తాను ఇటువంటి మనుషులకు ఇంకేదో ప్రయోజనం కోసం తమ భారతీయతను వదులుకోవడానికి గాని ఒక మార్మిక తత్వశాస్త్రం పేరు మీద దేశానికి ద్రోహం చేయడానికి గాని ఏ అభ్యంతరమూ ఉండదు. కమ్యూనిస్టులు అటువంటి పనులు పదే పదే చేశారు. మార్క్స్ పేరు మీద, ఆధునికీకరణ పేరు మీద స్టాలిన్ రెండు కోట్లకు పైగా రష్యన్లను హత్య చేశాడు. నంబూద్రిపాద్‌లు, రణదివేలు అంతకు పది రెట్లు భారతీయులను మసి చేయడానికి ఏమీ సంకోచించి ఉండేవాళ్ళు కారు. ఎందుకంటే, వాళ్ళు స్వయంగా భారతీయులు కారు. వాళ్ళ రాజకీయ ఆయుధా గారంలో పెద్ద ఎత్తున ప్రజల హత్యలనేది సాదాగా మరొక ఆయుధం మాత్రమే.

హిందువుగా ఉండడమే మత తత్వం కలిగి ఉండడమయితే. ఆట్లీ. ఐన్‌స్టీన్. స్టాఫోర్డ్ క్రిప్స్‌లు బహుశా ఆదునిక చరిత్రలో తీవ్రమైన ఘతవాదులవుతారు ఆట్లీ ఆయన లాగనే స్టాఫోర్డ్ క్రిప్స్ మంచి మతారాధకులు నిజానికి ఒక వ్యక్తిని క్రిస్టియన్ సోషలిస్ట్ అని అభివర్ణించడం ఒకప్పుడు గొప్ప పొగడ్తగా ఉండేది ఇప్పటికీ అంతే యూరోప్‌లోని క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీలు గత ప్రపంచ యుద్ధం చివరి రోజుల్లో నాస్తిక కమ్యూనిస్టుల నుంచి కమ్యూనిస్టు పార్టీలకు సన్నిహితు లయిన సోషలిస్టుల నుంచీ తాము వేరని చూపుకునేందుకు తమ క్రైస్తవత్వాన్ని నొక్కి చెప్పాయి వాటిని మత



తత్వ పార్టీలని ఎవరూ అనలేదు బ్రిటన్‌లో పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో తమ రాజకీయ వ్యవహారాల లోకి వెళ్ళే ముందు వెస్ట్ మినిస్టర్ అబేలోకి వెళ్ళి ప్రార్థనలు జరుపుతారు అబేలోకి వెళ్ళకుండా కమ్యూనిస్టులు ఉంటారేమో నాకు తెలియదు ఎందుకంటే ఇప్పుడిక బ్రిటిష్ పౌరులు కమ్యూనిస్టులను పార్లమెంటుకు ఎన్నుకోవడం లేదు గత ముప్పై సంవత్సరాలలో బ్రిటన్‌లో ఒక్క కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు కూడా లేడు

ఐన్‌స్టీన్ విషయం చూడండి ఆయన యూదులందరినీ మించిన యూదు కాని ఆయన మతతత్వ వాది అని ఎవరూ అనలేదు హిట్లర్ హిట్లర్ ముఠా మనుషులు ఆయనను నాజీ జర్మనీ నుంచి తోసేసిన తర్వాత ఆయన యూదు సమస్యపైనే ఎక్కువ సమయం కేటాయించాడు ముఖ్యంగా యూదు రాజకీయాలలో పాల్గొన్నాడు ఆయన ఎంతగా యూదు అంటే ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పుడు ఆ కొత్త దేశానికి అధ్యక్షుడుగా ఉండమని ఆయనను ఆహ్వానించారు ఆయన యూదుడనే కారణం మీద ఆయనకు నోబెల్ బహుమతిని నిరాకరించడానికి ప్రయత్నాలు జరిగాయి కేవలం మామూలు యూదు అని కాదు రాజకీయాలున్న యూదు అని అందువల్ల నోబెల్ బహుమతి కమిటీలో అప్పుడూ ఇప్పుడూ కూడా ఆధిక్యతలో ఉన్న క్రైస్తవులు ఆయన విషయంలో జాగ్రత్తగా ఉండాలని భావించారు ఇది మూర్ఖమైన వాదన కాని హిందూ సంస్థలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసే వాదన కంటే మూర్ఖమైనటువంటిది కాదు జాతీయ ఆలోచనా చట్రం మొత్తాన్ని చూసినప్పుడు తమ తమ మతాల ప్రయోజనాల కోసం ముఖ్యంగా ఆ మతం భారతదేశంలోని హిందూమతమంత విస్తృతమైనదయినప్పుడు పని చేయడం ఆయా సంస్థలకు పూర్తిగా న్యాయసమ్మతమైనది న్యాయసమ్మతం కానటువంటిదేమిటంటే జాతీయ ఆలోచనా చట్రానికి బైట పని చేయడం కొన్ని సంస్థలు ఆ పనే చేస్తున్నాయి


ఐతే కమ్యూనిస్టులు కూడా జాతీయ ఆలోచనా పరిధికి బైటనే పని చేస్తారు వాళ్ళ ప్రయోజనాలు జాతీయ ప్రయోజనాలతో సమన్వయంతో ఉంటాయని చెప్పడానికి వీలులేదు కమ్యూనిస్టులు చెప్పే మాటలు వేరు అధికారంలో ఉన్నప్పుడు చేసే పనులు వేరు అందుకే వాళ్ళు అధికారానికి వచ్చినప్పుడు రాజ్యాంగంలో పొందు పరిచిన జాతీయ లక్ష్యాలకు భిన్నమైన పనులన్నీ చేస్తారు

న్యూఢిల్లీ లేఖ


*ఇతర దేశాలలో వాళ్ళు చేసిన పని అదే. ఇతర చోట్ల చేసిన పనులే ఇక్కడ కూడా చేస్తారనడంలో నాకెటువంటి సందేహమూ లేదు. జనతా పార్టీ పత్రికయిన జనతా లో ఒక వ్యాసంలో సుబోధ్ రాయ్ అనే రచయిత కమ్యూనిస్టులు అదికారాన్ని కైవసం చేసుకుంటే రాగల పరిణామాల చిత్రాన్ని ప్రదర్శించాడు (1987 అక్టోబర్ 4 సంచిక) ఈ పత్రిక సంపాదక వర్గానికి అద్యక్షుడు పార్టీ అద్యక్షుడయిన చంద్రశేఖరే

కమ్యూనిస్టులు అదికారాన్ని వశం చేసుకుంటే రాగల పరిస్థితిని గురించి ఇప్పటికైనా మన కొక స్పష్టమైన అవగాహన ఉండాలి బావ ప్రకటనా స్వేచ్ఛ సంఘాలు పెట్టుకునే స్వేచ్ఛ మొట్టమొదట రద్దయిపోతాయి దానితో కమ్యూనిస్టుకు సంబందించినటువంటివి మినహా మిగిలిన రాజకీయ పార్టీలన్నిటి కార్యాలయాలు మూసి వేయబడతాయి కార్మిక సంఘాల స్వేచ్ఛ రద్దయి పోయి కార్మికవర్గం పాలక ముఠా దయ మీద ఆదార పడుతూ దాని ప్రయోజనాలను కాపాడుతూ దాని ఆదేశాలను పాటిస్తూ ఉండవలసి వస్తుంది మత ఆచారాలు ఉత్సవాలు నిషేదించబడి ప్రార్థనా స్థలాలు మూసి వేయబడతాయి యువకులు విద్యార్థులు నియంత్రించబడతారు యువతరాన్ని కమ్యూనిజానికి గుడ్డి అనుచరులుగా మార్చే శిక్షణా సాధనంగా విద్యా విధానం ఉపయోగపడుతుంది. ఒక కొత్త అవకాశాలు, హక్కులు గల వరం తలెత్తుతుంది అది పూర్తిగా కమూనిస్టు అధికారులు కమూనిస్టు పార్టీ నాయకులు ఉండే వర్గంగా ఉంటుంది దాన్ని మిలోవాస్ జిలాస్ చాలా సరిగ్గా కొత్త వర్గం అని ఎలిచాడు విదేశ వ్యవహారాలలో కమూనిస్టులు మనను ఏదో ఒక కమూనిస్టు అగ్రరాజ్యానికి తోబడిలొత్తులుగా మార్చేస్తారు చివరిగా ప్రభుత్వ రాజకీయాలను గాని ఆదేశాలను గాని వ్యతిరేకించే సాహసం గల వ్యక్తులు జైళ్ళలో పెట్టబడతారు లేదా మానసిక చికిత్సాలయాలకు పంపించ బడతారు ప్రవాసానికి పంపించబడతారు ఒక్క మాటలో ప్రతిపక్షం పూర్తిగా రద్దయి పోతుంది

ప్రజాసామ్యం పట్ల ద్వేషం తప్ప మరేమీ లేని కమ్యూనిస్టులు ఒక ప్రజాస్వామిక ప్రతిపక్షంలో ఎప్పుడైనా ఎట్లా బాగం కాగలరో నేను అర్థం చేసుకోలేను కమ్యూనిస్టులు ఒక ప్రతిపక్ష పార్టీ కారు వాళ్ళు ఎప్పుడయినా అదికారంలో ఉన్న పార్టీని ఆ మాట కొస్తే అధికారంలో ఉన్న వ్యవస్థను సమర్థించారు గాంధీకి వ్యతిరేకంగా వాళ్ళు బ్రిటిష్ వాళ్ళను సమర్థించారు వాళ్ళు నెహ్రూకు ఇందిరా గాంధీకి విదేయులైన అనుచరులుగా ఉన్నారు వాళ్ళకు కమ్యూనిస్టులు అవసరం లేనప్పటికీ కమ్యూనిస్టులు ఎప్పుడూ అవకాశం దొరికినప్పుడల్లా ప్రవర్తించే పద్ధతిలోనే కుమారమంగళం ఎ ఎన్ హక్సర్ వంటి తమ మనుషులను ప్రభుత్వంలో ప్రవేశపెట్టారు కాని ఏ ఆత్మగౌరవం గల ప్రభుత్వమైనా కమ్యూనిస్టులను తన అదికార బృందంలో చేర్చుకోవడానికి ఒక హద్దుంటుంది అందుకే వీళ్ళలో చాలా మంది తోసేయబడ్డారు డిల్లీలో ఈ మధ్యనే మతతత్వ వ్యతిరేక వేదిక అనబడే దాని మీది నుంచి హక్సర్ వి ఏ సింగ్ తదితరులను ఉద్దేశించి మాట్లాడం చూస్తే వింతగా ఉంది దాని నుంచి మదు దండావతే తదితరులు దూరంగా ఉండడం చాలా మంచి విషయం సందర్భవశాత్తూ మదు దండావతే కూడా జనతా సంపాదక వర్గ సభ్యుడు సుబోద్ రాయ్ వ్యాసాన్ని జాగ్రత్తగా చదవమని నేను ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నాను మన ప్రజాస్వామ్యం ప్రతిపక్షం స్వేచ్ఛ సమానత్వం మొదలైన వాటి గురించి ఆ పదాలకు అర్థమేమిలేనట్టు సులభంగా మాట్లాడుతుంటాం కమ్యూనిస్టులకు ఆపదాలకు అర్థం లేకపోవచ్చు వాళ్ళు ప్రతిదాన్నీ వాళ్ళ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటారు కాని ఈ పదాలు మనకు జీవన శ్వాసతో సమానం □



1వ వారం



2వ వారం



3వ వారం



4వ వారం



5వ వారం



చూడండి!
కేవలం 6 వారాల్లో త్వరగా
మీ చాయ మెరుగవుతుంది

6వ వారం



క్లియర్-టోన్ తెచ్చే మెరుగైన చాయను మీరూ చేజిక్కించుకోవాలిక కదూ?

క్లియర్·టోన్
ద్వారా చాయ మెరుగయ్యే పధకం

మీ ముఖంపైన చాయ మరింత మెరుగా మిలమిల మెరిసేలా, ప్రకృతి మీకిచ్చిన వరంలా.

క్లియర్-టోన్- చాయను మెరుగు పరిచే క్రీమ్ చేస్తుందిది నిజం


క్లియర్-టోన్‌ని రోజుకి రెండుసార్లు మృదువుగా రాయండి దానిలోని మృదుత్వాన్ని మీ చర్మంలో లోపలికి యింకుతూన్న అనుభవాన్ని పొందండి —మిగిలేదిక కేవలం అద్భుతమైన ఆ ఫ్రెంచి సుగంధం క్లియర్ టోన్ యొక్క 4 విధాల చర్య యిక మొదలు

అద్వితీయమైన తీరులో చర్మపు చాయని మెరుగు పరిచే పదార్థం (మరే క్రీములోనూ లేదు యిది) మీ చర్మం లోపలనుంచి ప్రకృతి సహజమైన ఆ మెరుగు మెరుపును పునరుజ్జీవితం చేస్తుంది.

సూర్యకిరణాలను వడగట్టగల ప్రత్యేకమైన పొర మీకు రోజంతా రక్షనిస్తుంది సూర్యకిరణాల నుంచి నల్లబడకుండా

సమృద్ధవంతమైన మాయిశ్చరైజర్ మీ చర్మాన్ని అలా కోమలంగా యవ్వనంలోని నేవళంగా వుండే ఆ లక్షణాన్ని తీసుకొస్తుంది

వారాలు తిరిగే సరికల్లా చర్మంపైన మచ్చలలా మాసిపోతాయి అలా చూస్తూచూస్తూ ఆరు వారాలు తిరిగేసరికల్లా క్లియర్-టోన్ తెచ్చే ఆ తేడాని మీరే చూస్తారిక దేశంలోని వేలకి వేల స్త్రీలూ యిప్పటికే వాడి అనుభవంలోకి తెచ్చుకున్న ఆ అనుభవాన్ని



లండన్ • ప్యారిస్ న్యూయార్క్

daCunha/NICL/93/87 TEL

సీరియల్

ఈతరం యువతి

వడ్లమన్నాటి కుటుంబరావు



(గత సంచిక తరువాయి)

అదే రాత్రి మధుసూదనం గారింట్లో

నర్సు గుర్రు కొట్టి నిద్ర పోతుంటే తన గదిలోంచి మృదులే నాలుగైదు సార్లు వచ్చి చూసింది అతన్ని

ఇంకా స్పృహ రాలేదతనికి

కాని ఆ మూలుగు మాత్రం తగ్గింది అనుకోకుండా అతని ముఖానికేసి తేరిపార జూసింది

స్ఫురద్రూపి

ఒక్క చూపుకే ఆకర్షించేట్టున్నాడు అనుకుని ఇదేమిటి? తనిలా ఆలోచిస్తోంది తప్పుకదూ! అనుకుని తనని తానే మందలించుకుంది

ఏమయినా అతనీ స్థితికి రావటానికి కారకురాలు తను!

అతన్ని బాగా ట్రీట్ చేయించి రికవర్ చేసి పంపించటం తన బాధ్యత

అసల తనెవరో ఏమో?

పర్సులో ఏమన్నా స్లిప్పు ఉంటుందేమో?

తీసి చూస్తే?

ఛీ!

దొంగలా ఎందుకా పని?

నాలుగు గంటల కల్లా స్పృహ వస్తుందని డాక్టరు చెప్పాడు కదా!

వెయిట్ చేస్తే సరి!

రెండు గంటలకు వెయ్యాల్సిన టాబ్లెట్ మృదులే వేసింది

అతని నోరు తెరిచి టాబ్లెట్ వేసి గ్లాసుతో మంచినీళ్ళు పోస్తుంటే అదో రకమైన అనుభూతి!

మృదుల టాబ్లెట్ వేసి గ్లాసు కింద పెడుతుండగా అలారం చప్పుడికి మెలకువ వచ్చి లేచింది నర్సు

"ఎందుకమ్మాయి గారూ మీకు శ్రమ... నేనున్నాగా?" అంటూ నొచ్చుకుంది

"ఇట్సాల్‌రైట్!" అంది మృదుల.

ఆ తరవాత ఆమె అసలు నిద్రే పోలేదు.

జరిగిన కథ— 3: మధుసూదనం కూతురు మృదుల అందగత్తె అయినా సంబంధాలన్నీ తిరిగి పోతుంటాయి. మృదుల స్కూటర్ ఆక్సిడెంట్‌కు గురయి ఒక యువకుడికి దెబ్బలు తగులుతాయి. ఆ యువకుణ్ని చికిత్స కోసం తమ ఇంటికే తీసుకు వెళ్తారు. వారం రోజులు కదల కుండా ఉండాలని డాక్టర్ అంటాడు. ఆ యువకుడు ఫిజిక్స్ లెక్చరర్ రవికాంత్ అని తెలుస్తుంది.

ఓ అరగంట కల్లా నర్సు మాత్రం హాయిగా నిద్రలోకి జారి పోయింది

కళ్ళు పత్తికాయల్లా చేసుకుని చూస్తూ ఉంది మృదుల అతనికి ఎప్పుడు మెలకువ వస్తుందా అని

చూస్తున్న కొద్దీ అతని ముఖం ఇంకా అందంగా కనిపించసాగింది

ఒకరిని చూస్తే తిట్ట బుద్ధవుతుందని ఇంకొకరిని చూస్తే పెట్ట బుద్ధవుతుందనే సామెత ఊరికే పుట్టలేదు! అది అనుభవం మీద చెప్పిందే అనుకుంది మృదుల

ఒకటి రెండు సార్లు కదిలాడతను కానీ స్పృహలోకి రాలేదు

ఇతనెవరయి ఉండొచ్చు? టైం పాస్ కోసం ఊహించటం మొదలు పెట్టింది

ఇంజినీరా?

ఇన్‌కమ్ టాక్స్ డిపార్టుమెంటా?

పి డబ్ల్యూడీనా ఎలక్ట్రిసిటీనా?

కమర్షియల్ టాక్సా హాండ్‌లూమా?

లేకపోతే ప్రైయివేటు కంపెనీలో ఉద్యోగమా?

ఏదీకాక ఏ హోటలు సర్వరో జులాయిగ తిరిగే వేగబాండో అయితే?!

ఆ వేషధారణ చూస్తే అలా అనిపించటం లేదు తను

తన పిచ్చిగానీ ఇతనెవరయితే మాత్రం తనకేమిటి?

వారం రోజుల తరవాత అతనెవరో తనెవరో?

తను యాక్సిడెంట్ చేసింది కాబట్టి అతనికి వైద్యం చేయించి పంపాలి

డాక్టరుకూ రోగికీ డ్రయివరకు ప్రయాణికులకు ఉన్న సంబంధం ఎలాంటిదో ఇదీ అంతే!

దట్సాల్!

ఆలోచనలు తూలుతున్న నిద్రలోకి దారి తీయగా కాసేపు కునికి పాట్లు పడింది

మళ్ళీ మెలకువ తెచ్చుకుని గడియారం వేపే చూస్తూ కూర్చుంది

తెల్లవారు ఝామున నాలుగ్గంట లయింది

అతను ముందుగా అటూ యిటూ కదిలాడు

తరవాత ఒళ్ళు విరుచుకున్నాడు అంతే! అమ్మా అన్నాడు బాధగా కళ్ళు తెరిచి చూస్తూనే ఆశ్చర్యపోయాడు

వ్వాట్? నేనెక్కడున్నాను? మీరెవరు? ఇవి అతని నోటివెమ్మట వెలువడిన తొలి మాటలు

పడుకోండి లేవకండి గాయాలు బాధ పెడతాయి మృదువుగా అంది అతనికి స్పృహ వచ్చిన సంతోషంతో

గాయాలా బాధలా? అన్నాడతను చెల్లెళ్ళ పెళ్ళిళ్ళ గురించి ఆలోచిస్తూ పరధ్యానంగా నడుస్తున్న తనని ఏదో గుద్దెయ్యటం ఆ

తరవాత తను బ దతో అమ్మా అని కేకేసి పడిపోవటం తప్ప ఇంకేమీ తెలియదు తనకన్న సంగతి అప్పుడు గుర్తొచ్చింది

నన్ను క్షమిస్తారు కదూ నొచ్చుకుంటూ అంది అప్రయత్నంగా ఆమె కళ్ళల్లో నీళ్ళు చిప్పల్లాయి

అరెరెరె! ఎమిటది? ఎందుకలా బాద పడుతున్నారు?

మీకీ ఉపకారాన్ని చేసింది నేనే! ఎదో ఆలోచించుకుంటూ డ్రయివ్ చేస్తూ స్కూటర్ని మీకు గుద్దేశాను సారీ! మీకు బాగా దెబ్బలు తగిలాయి నాకేమో స్వల్పంగా

మీకెలా ఉందిప్పుడు

ఒకె కొంచెం చిమ చిమలాడుతున్నాయ్ అంతే అతని కేసి ఆశ్చర్యంగా చూసింది మృదుల కళ్ళు పెద్దవి చేసి అంత పెద్ద దెబ్బలు అతనికి తగలటానికి కారణం తనని తెలిసుండి కూడా అతని దెబ్బల్ని మరిచిపోయి తనని గురించి పరామర్శ చేస్తున్నాడు హేట్సాప్! ఇతను ఖచ్చితంగా మంచి మనిషె అయి ఉండాలి అనుకొంది అతని కేసి ఆరాదనగా చూస్తూ

మీకో చిన్న తమాషా చెప్పమంటారా?

చెప్పండి

నిజానికి ఆ యాక్సిడెంటు మీరు చెయ్యలెదు

వ్వాట్ అదిరిపడింది మృదుల

దానికి కారణం నేనే

ఎలా?

నాకు బాగా గుర్తు మీరు మామూలుగానే లెఫ్టులొ వస్తున్నారు నేను మీకు ఆపోజిట్‌గా సెంటర్లో నడుస్తున్నాను మీ స్కూటర్ హేండిల్ కాస్త



వంపు తిప్పారనుకుంటాను. సడన్‌గా మీ హెడ్‌లైట్ కాంతి నా కళ్ళల్లో పడింది. అసలే పరధ్యాన్నంగా నడుస్తున్న నేను కన్‌ఫ్యూజ్ అయ్యి మీ స్కూటర్ పరుగెత్తే డైరక్షన్‌లోకి వచ్చి అడ్డం పడ్డాను అప్పుడు యాక్సిడెంటవక ఎం చేస్తుంది?

నిజమా? నమ్మలేనట్టుగా చూసింది

పచ్చి నిజం

కొన్ని క్షణాలేదో ఆలోచించింది మృదుల

అదేం కుదరదు గట్టిగా అంది

ఏం కుదరదు? ఆశ్చర్యంగా అన్నాడతను


కాక్ అండ్ బుల్ స్టోరీస్ చెంతే మిమ్మల్నిక్కడ నుంచి పంపేస్తాం అనుకుంటున్నారు గాబోలు వారం రోజులు రెస్టు కావాలన్నాడు డాక్టరు

ఆమెను గెలవలేనట్టుగా చూశాడతను ఇంతకీ మీరెవరు? అన్నాడు

మొత్తం వివరాలు చెప్పింది మరి మీ సంగతి చెప్పలేదు అంది నవ్వుతూ

బతకలేని బడిపంతుల్ని అన్నాడు నవ్వేస్తూ విషాదంలో కూడా నవ్వగల అతని బాలన్స్ ఆఫ్ మైండ్‌కి హాట్సాఫ్ అనుకుంది

ఎలిమెంటరీ స్కూలు టీచరా లేక సెకెండరీ గ్రేడు టీచరా? అది అతన్ని



ఆట పట్టించటానికేనన్న విషయం ఆమెకు తెలుసు

చిన్న చదువు చిన్న ఉద్యోగంలెండి ఎం ఎస్‌సిద్ధార్థ కాలేజీలో ఎథిక్స్ లెక్చరర్

మీ ప్రశ్నావళి చూసి అప్పుడే అనుకున్నాను లెండి ఎనీ వే థాంక్ గాడ్! మీకు పెద్దగా ప్రమాదం జరగలేదు లేకపోతే ఈపాటికి ఎన్నిసార్లు పోలీసు స్టేషను చుట్టూ ప్రదక్షిణాలు చెయ్యాల్సి వచ్చేదో మీకు థాంక్స్

సారీ మిస్ మృదులగారు వెంటనే చెప్పటం మరిచి పోయాను ఈపాటికి నేనేమయ్యానో తెలియక అయిదు ప్రాణాలు ప్రేమతో బాధతో గిలగిలలాడి పోతుంటాయి

ఎవరు వాళ్ళు?

మా అమ్మా నాన్న బామ్మ చెల్లెళ్ళిద్దరు

ఎక్కడున్నారు వాళ్ళు?

అడ్రసు చెప్పాడు రవికాంత్

మీరేం వర్రీ పడకండి మీ వాళ్ళని కారులో ఇక్కడికి రప్పిస్తాను విషయం చెప్పి పంపించి

థాంక్స్ ఎలాట్

మెన్షన్ నాట్! బైదిబై మీరు కాసేపు రెస్టు తీసుకోండి ఒక గంటలో మా వాళ్ళందరికీ మీకు స్పృహ వచ్చిన శుభవార్త ని చెప్పి తీసుకొస్తాను పరామర్శ చేయటానికి

మీరు నా గురించి చాలా శ్రమ పడుతున్నారు మృదులా

నాటిటాల్ అంటూ వెళ్ళింది

ఆమెలో మూర్తీభవించిన దేవతను చూడగలిగాడు రవికాంత్

ఈ యాక్సిడెంటే గనక జరగక్కపోతే ఈ దేవత పరిచయం అయ్యేది కాదు కదా అతని మనసు ఆనందంగా మూలిగింది

తెల తెలవారిపోతోంది

పక్షుల కలకల కూజితాలు వినిపిస్తున్నాయి ఉషస్సు విచ్చుకోగా తమస్సు పారిపోతోంది

నర్సు అన్నీ ఎద్దం చెయ్యగా ఒక పక్కకు ఒరిగి పేస్టుతో బ్రష్ చేసుకోసాగాడు పళ్ళని టంగ్ క్లీనర్‌తో నెమ్మదిగా క్లీన్ చేసుకొని నర్స్ అందించిన తడిగుడ్డతో ముఖాన్ని తుడుచుకున్నాడు రవికాంత్

దువ్వెనతో ఒక చేత్తోనే హైరోడ్ దువ్వుకున్నాడు

ఇన్ని పనులు నెమ్మది నెమ్మదిగా చేసుకోగలగ్గా లేనిది ఇంకా రెస్టు ఎందుకు? అని సన్నగా తనలో తనే నవ్వుకున్నాడు

మిస్టర్ రవికాంత్ మీట్ మై డాడీ అండ్ ఆల్ అదర్ ఫామిలీ మెంబర్స్ అంటూ పేరు పేరునా పరిచయం చేసింది మృదుల

చేతులు పర్మిట్ చేసినంతలో నమస్కారం చేశాడు అందరికీ అతన్ని అందరికీ పరిచయం చేసింది మృదుల

సారీ! ఫర్ ది మిస్‌హాప్ మా బేబీతో పాటు మేమ్మందరం కూడా బాధపడుతున్నాం మీరు పూర్తిగా రికవర్ అయిన తరవాతనే ఇక్కడ్నుంచి వెళ్ళేది అన్నారు మధుసూదనంగారు

మీకు ట్రబులేమోనని అంటూ నొచ్చుకున్నాడు శ్రీకాంత్

ట్రబులేమీ కాదు మా అమ్మాయి చేసిన పనికి ఒక రకంగా పరిహారం

అందరితో పాటు తనూ నవ్వేశాడు రవికాంత్

మీ పేరెంట్స్ కూడా వచ్చేస్తుంటారు అమ్మాయి కారు పంపింది అన్నారు మధుసూదనం గారు

మాటల్లోనే వచ్చేసింది కారు

హారన్ మోగించాడు డ్రయివర్

అందరూ దిగి హడావుడిగా రవికాంత్ ఉన్న గదిలోకి అడుగు పెట్టారు

బాబూ! అంది సీతమ్మ బావురుమంటూ రవికాంత్ తల నిమురుతూ

ఏం పరవాలేదు గద రవీ కొడుకు చాతీమీద చెయ్యి వేసి మృదువుగా నిమిరారు రామవయ్యగారు

ఒరేయ్ కాంత యే ఎలా వున్నావురా నాయనా! లేచిన వేళ ఎంత మంచిది? వళ్ళు నిమిరింది బామ్మగారు

అన్నయ్యా! అంటూ బేలగా ఏడ్చేశారు పద్మిని వసంతలు

అందరి ప్రశ్నలకీ సమాధానంగా తలూపాడు రవికాంత్

మమతల వెల్లువ పొంగింది తన మనసులో

దీనికంతటికీ కారకురాలు మా అమ్మాయి మీరే శిక్ష విధించినా స్వీకరించటానికి రెడీగా వుంది వాళ్ళ ప్రేమాభిమానాలు చూసి కళ్ళు చెమర్చగా పూడిపోయిన గొంతుతో అన్నారు మధుసూదనంగారు

అందర్నీ పరిచయం చేశాడు రవికాంత్ తన తల్లిదండ్రులకి నమస్కార ప్రతి నమస్కారాలయ్యాయి

అదేంమాట మధుసూదనంగారూ రాత్రంతా గుండెలవిసి పోగా తల్లడిల్లిన మాకు మా అబ్బాయిని సురక్షితంగా చూపించారు ఒక విధంగా మేమే మీకు రుణపడి ఉన్నాము ఇక మా అబ్బాయిని మేం తీసుకెళ్ళొచ్చా? ఆశగా అడిగారు రామవయ్యగారు

మమ్మల్ని ఋణగ్రస్తుల్ని చెయ్యాలని చూస్తున్నారా ఎమిటండీ రాఘవయ్యగారు? పూర్తిగానయిం కానిదే మీ అబ్బాయిని ఎంపంచం అప్పటి వరకూ మీరు కూడాఇక్కడే ఉండొచ్చు హాయిగా

రాఘవయ్యగారి మనసు ఆర్ద్రమయింది వారి ఆప్యాయత చూసి

రోజూ వచ్చి చూసి వెడుతుంటాంలెండి

అయితే రోజూ మా డ్రయివర్ మిమ్మల్నందరినీ ఎకప్ చేసుకు వచ్చి తరువాత తీసుకెళ్ళి డ్రాప్ చేస్తాడు

ఎందుకండీ శ్రమ?

అలా అనొద్దు

మృదులా

ఎస్ డాడీ'

అందరికీ కాఫీ టిఎన్ ఏర్పాట్లు చేయించమ్మా

ఓ కె డాడీ

సరిగ్గా అదే టైముకి డాక్టరుగారు కూడా వచ్చి చూశారు పరిచయం చేసింది మృదుల రవికాంత్‌ని

విష్ చేశాడు రవికాంత్

గుడ్' దేరీజ్ ఇంప్రూవ్‌మెంట్ కాంప్లిమెంటిచ్చారు డాక్టరుగారు

మందులు ఇంజెక్షన్‌లు ప్రిస్క్రిప్షన్ రాసిచ్చి ఏం చెయ్యాలో చెప్పాడు నర్స్‌కి

అలాగే డాక్టర్ అంది నర్స్ వినయంగా

రవికాంత్‌కి లిక్విడ్ డయట్ ఇచ్చారు మదుసూదనంగారి ఆప్యాయమయిన సత్కరింపుతో అందరి కాఫీ టిఫన్లూ ముగిశాయి సందడిగా

కాసేపుండి రాఘవయ్యగారి కుటుంబం వెళ్ళిపోయింది కారులో ంపు వస్తామని చెప్పి

సీతమ్మ మాత్రం ఉండబట్టలేక ఉండిపోయింది కొడుకు దగ్గర

ఇప్పుడు రాఘవయ్యగారి మనసు కుదుటపడింది

మరోసారి మనసులో అనుకున్నారు ఓం శాయి శ్రీ శాయి జయ జయ సాయి అని

ఇంటికొచ్చిన రవికాంత్ కో లెక్చరర్‌కి రవికాంత్ సంగతి చెప్పారు రాఘవయ్యగారు

వాళ్ళు షాకయిపోయి మదుసూదనం గారింటికి వెళ్ళి చూసొచ్చారు తమ కొలీగ్‌ని లీవ్ లెటర్ రాసి సంతకం చేయించి పట్టుకెళ్ళారు కాలేజీకి

* * * * * * *

మర్నాడు బాంక్‌కి శెలవు పెట్టించింది మృదుల రవికాంత్ చెపుతున్నా వినకుండా

మా అమ్మ ఉంది నర్స్ ఉంది ఇంకా మీరెందుకు శెలవు పెట్టినట్టు?

ఐ వాంట్ టు పర్సనల్లీ అటెండ్ ఆన్ యు ఇక మీరేం మాట్లాడకండి అంద వారిస్తూ

ప్రసన్నంగా చూసింది సీతమ్మ మృదులకేసి

మోటారు కార్లతో సైకిళ్ళతో స్కూటర్లతో యాక్సిడెంట్లు చేసి ఏమీ ఎరగని నంగనాచుల్లాగ పారిపోయే ఈ రోజుల్లో ఒక అపరిచిత వ్యక్తికి ఇంత ట్రీట్‌మెంటు చేయించటం చాలా అపురూపంగా తోచిందామెకి అందులోనూ అమిత ధనవంతులయి వుండి మాకేం తెలియదు మేమసలు యాక్సిడెంటే చెయ్యలేదన్నా వారి మాటే చెల్లగలదని తెలుసుండి గూడా

కాసేపు రవికాంత్‌తో కబుర్లు చెప్పి ఫ్రంట్ యార్డ్‌లో కెళ్ళింది మృదుల

లూనాలమీద వచ్చిపడ్డారు నిర్మల సుశీల కమలలు

ఏమిటేవ్? స్కూటర్ని రోడ్డు మీద ఓవర్ స్పీడుగా డ్రయివ్ చెయ్యటమే కాక మనుషుల మీద కూడా దూకించేస్తున్నావుట కూరగాయల మార్కెట్‌కెడుతూ



నూనె, క్రొవ్వు పదార్థాలు తగ్గించుకోండి
రుచిని మాత్రం తగ్గించుకోకండి.


నిర్లేప్ మీకు రుచి, దాంతోటే ఆరోగ్యం అందిస్తుంది
ప్రత్యేకమైన నాన్‌స్టిక్ పూత కల్గినది కనుక నూనె పదార్థాలు
తక్కువగా వాడినప్పటికీ మీ కుటుంబం వారికి పసందైన
భోజనం రుచికరంగా తయారుచేసుకోవచ్చు

అవునండీ మీ కుటుంబానికంతా మంచి ఆరోగ్యానికి
హామీ ఇస్తుంది నిర్లేప్

- పంట పాత్రల విస్తృత శ్రేణి
- తక్షణ విక్రయానంతర సేవ
- ఐఎస్ఐ మార్కు పొందిన ఉత్కృష్ట నాణ్యత

నిర్లేప్
నాన్‌స్టిక్ కుక్ వేర్

అన్ని ప్రసిద్ధి చెందిన దుకాణములలో లభించును



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
Mahavir Enterprises
కాంచన్‌జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి రోడ్,
హైదరాబాద్-1 ఫోన్స్: 231198, 235856.

కారాం మీ డ్రయివర్ చెంతే మన స్నేహితురాళ్ళని తీసుకొని నేను వాంటా వాంటిన వచ్చేశాను ఉన్నాడా గురుడు యమలోకానికి పార్సెల్ అయ్యాడా'

నిర్మలా కోపంగా అంది మృదుల ఇది హాస్యానికి టైం కాదు ఒక వ్యక్తి జీవిత సమస్య! అతని వెనకాల తల్లీ తండ్రీ బామ్మ ఇచ్చను పెళ్ళికాని చెల్లెళ్ళున్నారు నువ్వన్నదే గనక జరిగివుంటే వాళ్ళందరి ఉసురు నేను పోసుకోవలసి వచ్చేది రండి! అతన్ని పరిచయం చేస్తాను

సారీనే టేకిటీజీ! ఏదో కాజువల్‌గా అన్నాను నొచ్చుకుంది నిర్మల

సుశీల కమలలు మౌనంగా అనుసరించారు రవికాంత్‌ని స్నేహితురాళ్ళకి పరిచయం చేసింది మృదుల

మృదులకి కృతజ్ఞతలు ఎంత గొప్పగానో చెప్పాడు రవికాంత్ ఆమె స్నేహితురాళ్ళతో

కాసేపు కూర్చుని వెళ్ళొస్తాం అంటూ లేచారు

వాళ్ళతో పాటు వాకిట్లోకి వచ్చింది మృదుల

కాఫీ టిఫిన్లు పూర్తయిన తర్వాత చాలా బాగున్నాడంది నిర్మల

దీనికి కారణం నా పెళ్ళిచూపులకి నువ్వు స్కూటర్ మీద రావటం కదూ నొచ్చుకుంది కమల

కాదు నేను పార్టీ యివ్వటం అంది నిర్మల

సుశీల మౌనంగా ఉండిపోయింది ఏం మాట్లాడాలో తెలియక

అంతలో కాంపౌండు గోడ మీంచి ఒక రాయికి చుట్టిన కాగితం వచ్చి మృదుల కాళ్ళ దగ్గర పడింది ఆతృతగా విప్పి చదివింది

అంతే అందులో

ఓ అందమైన బొమ్మా! మృదులమ్మా! నీకు ఆడతనమే లేదటగా ప్రజిడిటీ ఉన్న నిన్ను ఎవడయినా ఎందుకు చేసుకుంటాడమ్మా?

ఏం చేసుకుంటాడమ్మా?

అడివి గాచిన వెన్నెల

అని ఉంది

గబుక్కున గేటు దగ్గరికి పరుగెత్తింది నిర్మల ఎవరూ కనుపించలేదు

ఇది ఎవరో ప్రప్లాన్డ్‌గా చేయించిన పనే ఇందుకు సందేహం లేదు

అంతేనంటావా

అవును

మీరు ముగ్గురూ చెప్పండే నాకు ఆడతనం లేదా? నేను ఆడదాన్ని కాదా? నాకు పెళ్ళి అక్కరలేదా? నెర్వస్‌గా అంది మృదుల ఆమెకు నవనాడులూ కుంగిపోతున్నట్టు తననెవరో కావాలని పాతాళంలోకి తోస్తున్నట్టు అనిపించింది

ష్ అంది నిర్మల మూతి మీద వేలుంచి

ఆతృతగా చూశారు మిగతా యిద్దరూ మృదులతో పాటు

ప్రాణస్నేహితురాలయిన నీకు వచ్చిన కష్టాన్ని చూస్తూ ఊరుకునే మూర్ఖులం కాదు మేము నీకు అండగా నిలబడతాం దీని అంతేదో తేలుస్తాం దానికేదో పథకం పన్ని అందాకా ఈ విషయం మన నలుగురి మధ్యలోనే ఉండిపోవాలి పెద్దవాళ్ళకి తెలియపర్చకూడదు


అంతేనా?

అంతే! నువ్వు ఒప్పుకో ముందు

సరే

మీరు కూడా

ఓ కే అన్నారు కమల సుశీలలు నిర్మల ఆ కాగితాన్ని చింపి ముక్కలు చేసి పారేసింది



ధర్మపథం — యోగ్యతాయోగ్యతలు

ప్రపంచంలోని ఏ దేశాన్ని గమనించినా అందులో ప్రభుత్వం నిర్వహిస్తున్న పక్షానికి ప్రతిపక్షం సర్వసాధారణంగా కానవస్తుంది. ప్రతిపక్షం ప్రభుత్వాన్ని విమర్శించడం, లోపాలు చూపడం పరిపాటి ఆ విధంగానే ఎంత మంచివాణ్ణయినా కొందరు విమర్శించడం కొందరు అభినందించడం జరుగుతూ ఉంటుంది. అవతార పురుషుడైన శ్రీరాముణ్ణి విమర్శించేవారూ శ్రీకృష్ణుణ్ణి విరోధించిన వారూ యుగ యుగాల క్రిందటనే ఉండేవారు

అయితే తమ్ము ద్వేషించిన వారందరూ అయోగ్యులనీ అభినందించే వారందరూ యోగ్యులనీ అనుకోవడం తగదు. విరోధుల్లో యోగ్యమైన వారూ ఉండవచ్చును తన కిష్టులైన వారిలో అయోగ్యులూ ఉండవచ్చు బుద్ధిమంతులు ఈ విషయాన్ని గ్రహించి తమ పక్షంలో వారు కాకపోయినా యోగ్యులయిన వారిని ప్రశంసించి వారి మైత్రిని సంపాదించుటకు ప్రయత్నిస్తారు తమ పక్షంలో ఉన్న వారయినా అయోగ్యులను దూరంగా ఉంచుతారు ఇది వారు అనుసరించే దర్మం

ఈ విషయం మహాకవి కాళిదాసు రచించిన రఘువంశంలో దిలీప మహారాజు శీలాన్ని వర్ణించిన సందర్భంలో వివరంగా ఇలా తెలుపబడింది.



"ద్వేష్యోపి సమ్మతశ్శిష్ట
స్తస్యార్తస్య ఇవౌషదమ్
త్యాజ్యో దుష్ట ప్రియో వ్యాసీ
దంగుళీ వే రగక్షతా

శత్రుపక్షంలో ఉన్నవాడైనా సరే ఉత్తముడై ఉన్నవాడు ఇష్టుడుగానే ఉంటాడు. అతన్ని ఆదరించవలసి ఉన్నది. ఉదాహరణకు – రోగంతో బాధపడుతున్నవాడు తనకు ఇష్టం లేకపోయినా చేదుమందును స్వీకరించవలసినదే!! లేకపోతే రోగం కుదరదు దిలీపుడు ఆ విధంగానే తన్ను విరోధిస్తున్న వాడైనా సరే శిష్టుడుగా – (ఉత్తముడుగా) ఉన్న వానిని ఆదరించేవాడు.

దుష్టుడు తన బంధువర్గంలో ఉండి ప్రేమింప దగిన వాడై ఉన్నప్పటికీ, దానివల్ల ఎప్పటికయినా ఉపద్రవం కలుగవచ్చును కాబట్టి వానిని దగ్గర చేరనీయకుండా దూరంగా ఉంచడం అవసరం. లేకపోతే అపాయం కలుగుతుంది సర్పం వేలిని కరిచిన యెడల ఆ విషం శరీరమున వ్యాపించకుండా, ఆ వేలిని ఖండించడం అవసరం లేకపోతే ప్రాణాపాయం తప్పదు దీనిని గ్రహించే దిలీపుడు తనవాడైనా సరే–దుష్టుణ్ణి దగ్గరకు రానీయకుండా దూరంగానే ఉంచేవాడు

ఈ రెండు దృష్టాంతాలూ విషయాన్ని బాగా వివరిస్తున్నవి

–బులుసు వేంకటరమణయ్య

నువ్వు ధైర్యంగా ఉండు మేం వస్తాం మృదుల భుజం తట్టింది నిర్మల

వెంటనే ముగ్గురూ వెళ్ళిపోయారు

తన గర్ల్ ఫ్రెండ్స్‌ని ఎం.ఎ వచ్చాక ఆమె ముఖం కళావిహీనంగా ఉంటం గమనించాడు రవికాంత్

ఏమిటలా ఉన్నారు? టైరయిపోయారా? రెస్టు తీసుకోండి అన్నాడు సజెస్టివ్‌గా

తలబద్దలయి పోతోంది టాబ్లెట్ వేసుకొని పడుకొంటాను అవసరమయితే నర్సుతో కబురు చెయ్యండి అంది

అంత శ్రమ మీకు కలగనీయనులెండి అన్నాడు రవికాంత్ నవ్వుతూ

పాపం పిల్ల గలగలా అటూ యిటూ తిరిగేసరికి దిష్టి తగిలిందేమోరా? బాధపడింది సీతమ్మ

తల్లి అభిప్రాయం కరక్టు కాదని తెలిసినా ఖండించలేదు రవికాంత్

తనూ కాస్సేపు కళ్ళు మూసుకు పడుకున్నాడు

నీరసంగా ఉందా? బోర్నవిటా గానీ ఏమన్నా కలిపి ఇమ్మన్నావా? అంది సీతమ్మ ఆప్యాయంగా

వద్దన్నట్టు తలూపాడు

కళ్ళల్లో ఆమె కదులాడుతోంది

మృదుల ఎంత మంచి పేరు?

ఎంత మృదువైన మనస్సు?

ఎంత మధురమైన మాట తీరు? ఈమెను చేపట్టే వాడే అందాల రాకుమారుడో గానీ చాలా అదృష్టవంతుడు

లక్షల కట్నం ఇవ్వగలడు వాళ్ళ కాన్న ఎ బిజినెస్ మాగ్నెట్ ఇంటి కోడలో అవుతుంది అష్ట లక్ష్మీ వైభవంతో కలకలలాడుతుంది

తనకామె యాక్సిడెంట్ చేసినా ఆమె నిరంతర సుఖసంతోషాలలో ఓలలాడాలనే కోరుకొనే వాళ్ళలో తను ప్రథముడు

అలా అనుకున్న రవికాంత్ సుఖనిద్రలోకి జారిపోయాడు

(ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె.రామలక్ష్మి

బి. హెచ్. జిల్లేడుపల్లి

★ ఆడది గాజులు ఎందుకు వేసుకోవాలి?

● అలా అని ఎక్కడా రూలు లేదే" నేను వేసుకోను!

★ ఆడది మగవాడితో స్నేహం చేయడం తప్పా?

● స్నేహం దేనికి చేశారో తెలియాలి కద స్నేహం తప్పుకాదు దానికి కలర్ యివ్వడం తప్పు నేను అన్నయ్యలా ప్రేమిస్తున్నాను అయినా నన్నంతా ఆదోలా చూస్తున్నారంటారు అలా అన్నయ్యలా చూడడం ఎందుకు- సాటి వ్యక్తిగా స్నేహితునిగా చూడకల్గాలి ఆ ధైర్యం వుండాలి అప్పుడే స్నేహానికి లో కబీతి పాపబీతి కూడా వుండదు

★ ఆడదాన్ని మగవాడు ఎందుకు నమ్మడు?

● అంతా తనలాగే ఏమో నన్న బయంతో!

★ మన దేశంలో డేటింగు వుంటే బాగుంటుందా?

● మనబ్బాయి లింకా అంత మానసికంగా ఎదగలేదు తిరగడానికి స్వేచ్ఛ కావాలి పెళ్లాడ్డానికి అమ్మా నాన్నా ఒప్పుకోవాలి వాళ్లకి కట్నం కావాలి అంచేత ఇక్కడ అది రాణించదు

జి ఎం ఎన్ ఆర్ హైదరాబాదు

★ నాకో వ్యక్తితో స్నేహం కలిగింది కాని ఎన్నో నెలలు గడిచిపోయినా- నమ్మకం కుదరడం లేదు ఈ స్నేహం పెంచుకోవాలా వద్దా అన్నది తేల్చుకో లేకుండా వున్నాను మీ సలహా ఎమిటి?

● మీ అపనమ్మకానికి కారణం నేను చెప్పలేను కాని నమ్మకం అనే మొక్క చాలా స్లో గ్రోయింగ్ అని మటుకు చెప్ప కలనంతే ఒక్కొక్కప్పుడు మనలో ఏదో మనకు తెలియని సిక్సు సెన్సు హెచ్చరిస్తున్నట్టుగా అనిపించుతుంది- అది సహజం

ఎన్ ఎం ఆర్ జగ్గయ్యపేట

★ ఈనాటి రాజకీయంపై మీ అభిప్రాయం ఏమిటి??

● అసలు ప్రజాస్వామ్యం అంటేనే- ప్రజలు- కోరి కొరివితో తలకెత్తుకున్నదని! అంచేత ఎలా చెప్పడం? బాగున్నా బాగు లేకపోయినా బాధ్యత మనదే కద? అయితే ఒక్కదారి వుంది- మళ్లీ దింపేయకల హక్కు అది తెలుసుకుని తెలివి మీరకుండా చూసుకుంటుంది గద్దె నెక్కిన రాజకీయం

సి హెచ్ ఎన్ ఆర్ సత్తెనపల్లి

★ సమాజంలోని సమస్యలపై వ్యాసాలు వ్రాయడం కష్టమా?? కథలు రాయడం కష్టమా??

● వ్యాసం రాయడమే దానికై విషయ సేకరణ చేయాలి కథకేముంది గాలి వార్తపై కూడా కథ కట్టేయవచ్చు

★ రామలక్ష్మిగారూ మీకు స్విస్ బ్యాంకులో కాతా వుందా?

● ఇక్కడి బ్యాంకులోనే ఉన్నది అంతంత మాత్రం ఇక అదో దండగా నాయనా?? ఎవర్నేం ప్రశ్న వేయాలో కూడా ఆలోచించక పోతే ఎలా?

★ కొన్ని అల్ప సంఘటనలపై రాజకీయ పార్టీలు కొండంతలు చేసి తమ ప్రచారానికి వుపయోగించుకుంటున్నాయి?!

● ప్రచారం మీద బ్రతికేవారికి సంఘటన చిన్నదైనా పెద్దదైనా ఒకటే!!

★ ఉద్యోగులు, వర్తకులు, కార్మికులు, డాక్టర్లు లాయర్లు మొదలగు అనేక వర్గాల వారు వున్నారు వీరిలో ఏ వర్గం వారు రచనా రంగంలో ఎక్కువగా రాణిస్తున్నారు?

● ఇంకా నయం- ఏ కులం వారని కూడా అడగలేదు రంగానికీ రచనకీ సంబంధం తక్కువ ఆయా రంగం వారు ఆయా రంగాల వాతావరణానికి తమ రచనలలో ఎక్కువ ప్రాధాన్యత నివ్వవచ్చు వాస్తవికంగా చిత్రించవచ్చు-నే గాని- యింకేం లేదు

టి జె ఆర్ విజయవాడ

★ అరవై ఏళ్లు వచ్చినా వేదించే అత్తగార్లను మార్చలేమా?

● మార దల్చుకోని వాళ్లని మార్చడం ఎవరితరం? చచ్చేదాకా అంతే కొందరు వినలేదా? కర్ర వంకర నిప్పు తీర్చాలని"

ఎ కె ఆర్ అనకాపల్లి

★ వధూవరులకు అరుంధతీ నక్షత్రాన్ని చూపిస్తారెందుకు?

● అలవాటు? పతివ్రతల్లోకే పతివ్రత అరుంధతి అంచేత చూసి తరించండి అని పట్ట పగటి ముహూర్తానికి కూడా నక్షత్ర దర్శనం చేయించేస్తారు పురోహిత్యులు" ఆ కనిపించింది కనిపించింది అంటారు వధూవరులు"

జి ఎన్ ఆర్ రామకృష్ణాపూర్

★ రాజీవ్‌గాంధీపై హత్యా ప్రయత్నంపై మీ అబిప్రాయం ఏమిటి?

● అబిప్రాయ బేదాలుండవచ్చు గాని అవి హత్యా రాజకీయాలుగా మారడం చాలా దారుణం అనాగరికం

బి వి ఆర్ రాయగడ


★ బోఫోర్సు నిజా నిజాలు బయటకు చెప్పకుండా వుండడానికి కారణం ఏమిటి??


● బ్లఫ్ఫింగ్ యీజ్ ఎ నేషనల్ గేమ్ ఫర్ అజ్ అంచేత!

డి ఎం రాయగడ

★ కవిత్వానికి బావకవిత్వానికి గల తేడా ఏమిటి?

● మనస్సుకి ముల్లులా తగిలినా అతి సుతారంగా తాకినా స్పందించి ఆలోచింప చేసే ఏదైనా కవిత్వంలాగ కన్పిస్తుంది నాకు అనిపిస్తుంది నాకు నాకీ 'ఇజాలు అర్థం కాదు నా మనసే నా కవితా పరిజ్ఞానానికి కొలబద్దగా అనుకుంటాను నేను బావ అనుభూతి ఆవేశ ఆందోళన విప్లవ వీర విప్లవ ప్రేమ ప్రణయ హింస హెచ్చరిక ఇన్ని రకాల పేర్లెందుకు? అనవసరం- కవిత్వానికి □




McDowell's
McDowell
ఫస్ట్ క్లాస్!
నాటికీ, నేటికీ ఎన్నటికీ ఇది No.1

నైతిక మరణం

ఎస్. భాస్కర రామం



రైల్వే స్టేషన్లో వేసిన ప్లాస్టిక్ కుర్చీలో కూచుని లోకల్ రైలు కోసం చూస్తున్నాను రైలు రావడానికి ఇంకా చాలా టైముంది ఈ లోపులో వెళ్ళవల్సిన అజంతా ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారం మీద రడీ గా ఉంది అది బయలుదేరబోతోంది అన్నట్టుగా కూత వినిపించింది ప్లాట్‌ఫాం మీద సంచలనం మొదలయింది ఆత్మీయతని వ్యక్తం చేసుకుంటూ కౌగలింతలు షేక్‌హేండ్లు పాదాభివందనాలు కానిచ్చి రైలు ఎక్కుతున్నారు ప్రయాణీకులు ఇక్కడ ఉండిపోతున్న వాళ్ళ ఆత్మీయులు వాళ్ళకి ఉచితరీతిని వీడ్కోలు చెబుతున్నారు కొందరు వెళ్ళే వాళ్ళకంట నీరయితే తమవాళ్ళు దూరమవుతున్నందుకు కొందరు ఇక్కడ ఉండే వాళ్ళు కంట నీళ్ళు తుడుచుకుంటున్నారు తనకు ఎవరి అంతరంగాలతోను సంబంధం లేదన్నట్టు రైలు మరోమారు మీంకరించి ఎందరినో విడదీస్తూ మరెందరినో కలుపబోతూ నెమ్మదిగా బయలుదేరింది ప్లాట్‌ఫాం మీద జనం చేతులూపుతూ వీడ్కోలు చెబుతుండగా రైలు ప్లాట్‌ఫారం విడిచి వెళ్ళింది జనం హడావిడిగా స్టేషన్ బయటికి పరుగులు తీస్తున్నారు రెండు నిమిషాల్లో సంచలనం సర్దుమణిగింది లోకల్ రైలు అరగంట లేటు అంటూ ఎనౌన్సుమెంటు వినిపించింది ఈ లేటు పోటు నాకు అలవాటే అయినా అబ్బా! అని బారంగా నిశ్వసించి చేతిలో ఉన్న వీక్లీ తెరిచాను ఇంకా అరగంట గడపాలి అనుకుంటూ ఓ కథలో లీనం అయ్యాను కథ మంచి పట్టులో ఉండగా నా కాలికి ఏదో మెత్తగా తగిలింది తల త్రిప్పి చూసాను ఓ చంటిపిల్ల క్రింద పడి లేచి ఆడుకుంటోంది ఆ పిల్ల నా కాలికి తగిలిందన్న మాట అనుకుని నా దారిన మళ్ళీ కథలో నిమగ్నమయ్యాను మళ్ళీ ఆ పిల్ల నా పాదం తాకింది తల త్రిప్పకుండా కాళ్ళు సర్దుకున్నాను ఓ నిమిషం తరవాత ఆ పిల్ల మళ్ళీ నా కాళ్ళు తాకింది ఈమారు తల తిప్పి చూసాను ఆ పిల్లని పట్టుకుని ఇంకో చిన్నపిల్ల కనబడింది ఆ పసిపిల్లని ఇది ఎత్తుకుని పోతుందిలే అనుకున్నాను కాని ఆ చిన్నపిల్ల ఈ పసిపిల్లని నా కాళ్ళ దగ్గిర పెట్టింది ఆ పసిపిల్ల చేతులు నా పాదాలు తాకేటట్టు అసలు సంగతి నా కప్పుడు అర్ధమయింది తీక్షణంగా ఆ పెద్దపిల్ల కళ్ళలోకి చూసాను అది చేతులు జోడించి నాకేసి దీనంగా చూస్తూ ఓ గజం దూరంలో నిలబడింది ఈ పిల్లకి సుమారు ఎనిమిదేళ్ళు ఉంటాయి చింపిరిజుట్టు సబ్బు ముఖమెరుగని ఒళ్ళు బాగా మాసిపోయి ఏదో చుట్టబెట్టుకున్నట్టున్న లంగా జాకెట్టు కేవలం తిండి తప్ప మరో వ్యాసంగం లేనట్టున్న ఆమె వాలకం అది పొట్టమీద కొట్టుకుంటూ అయ్యా! ఆకలి!! అంది నేను ఆ పసిదానికేసి చూసాను ఇంకా బ్రతుకంటే తెలీని ఆ పసిపిల్ల ఉత్సాహంగా కేరింతలు కొడుతోంది అది నా రెండో కూతురు వయస్సుదే ఒక్కక్షణం నా హృదయం జాలితో



నిండిపోయింది వెంటనే జేబులో చెయ్యి పెట్టి పైసలు తియ్యబోయాను

కానీ అంతలోనే ఆగిపోయాను నేను ఇలా ధర్మం చెయ్యటం దర్మమా కాదా అన్న మీమాంస బయలు

ఇ·వేమన·పద్యాలు



విను వివేకమనెడి వింత గొడ్డలిచేత
నలయ విద్యయనెడు నడవి నఱకి
తెలివి యనెడు గొప్ప దీపంబు చేబట్టి
ముక్తి జూడవచ్చు మొనసి వేమ.

దేరింది ఆ ఎల్లలు దరిద్రపు బాదలో ఉన్నారు కాదని కాదు కాని దానికి ఇది పరిష్కారమా? ఇప్పుడు నేను గొప్పగా ఓ పది పైసలు దర్మం చేసినంతలో వాళ్ళ ఈతి బాదలు తీరిపోవు కాని ఈ అడుక్కోవడమనే అంటువ్యాదిని ప్రోత్సహించినవాడినవుతాను ఎల్లల్ని కని ఇలా లోకం మీదికి వదిలే వాళ్ళకి బుద్ధి రావాలి ఈ సువిశాల ప్రపంచంలో ఎన్నో జీవితాలు వాటిని ఈడేర్చడానికి ఎన్నో తాపత్రయాలు ఎవరిని ఎవరు ఆదుకోగలరు ఎవరి బాదలు వారివి! ఇతరులు ఎదో చేస్తారనే లేక చెయ్యాలనే బావన ఇలా చిన్నతనం నుంచి మొదలయే అస్కారం ఇవ్వకూడదు ఈ చెడును సంస్కరించాలి

అయ్యా! అందా ఎల్ల

ఆ పిల్ల కుంటిదికాదు గుడ్డిది కాదు మూగది కాదు అది ఎదైనా పని చేసుకోలదు అది అడుక్కు బ్రతకాలని కోరుకుంటోంది పైగా ఆ పసిదానికి కూడా శిక్షణ ఇస్తోంది నాలో మరింత అసహనం కలిగింది లేదు వెళ్ళు! అన్నాను నిక్కచ్చిగా

అపిల్ల నిరుత్సాహంగా ప్రక్క వరసలో కుర్చీలవైపు వెళ్ళింది అక్కడున్నవాళ్ళు కూడా కొందరు అసహనంగా ముఖం తిప్పుకున్నారు ఆ పసదాన్ని అలా కాళ్ళమీద వేస్తున్నందుకు కొందరు అసహ్యించుకుంటున్నారు కొందరు దాన్ని తిడుతున్నారు కొందరు పోనీలే అని పైసలు వేస్తున్నారు ఈ వయసునుంచే వీళ్ళు ఇలా పారసైట్లలాగ బ్రతకడం అలవాటు చేసుకుంటున్నారు దీన్ని గురించి ఎవరూ పట్టించుకోరు వ్యవస్థని గురించిన ఆలోచన కొంచం కూడా లేదు వీళ్ళ బాద పడలేక కొందరు పుణ్యం కోసం కొందరు పైసలు పడేస్తున్నారు బాద్యతగల పౌరునిగా నేను ఆలోచనా తరంగాల్లో మునిగి ఉన్నాను

ఇంతలో వాళ్ళు నాకు కొంచం దగ్గరగా నేలమీద కూచున్న ఓ వయసు మళ్ళిన వ్యక్తి దగ్గర కెళ్ళారు తన మూటలు జాగ్రత్తగా చూసుకుంటున్నాడు అతను మామూలుగానే ఈ చిన్న ఎల్ల ఆ పసిదాన్ని అతడి కాళ్ళమీద పడేసింది నేను దీక్షగా వాళ్ళని చూస్తున్నాను అతను వాళ్ళకి ఏం దర్మం చేస్తాడు? అతని జీవన ప్రమాణమే అంతంత మాత్రం అనుకుంటున్న నాకు అతని ప్రవర్తన చూసి ఆశ్చర్యం కలిగింది అతను తన కాళ్ళ దగ్గర ఉన్న పసిఎల్లని చేతిలోకి తీసుకున్నాడు చేతులు జోడిస్తూ దూరంగా నిల్చున్న ఆ చిన్న పిల్లని తన దగ్గరికి రమ్మని సైగ చేశాడు ఆమె వచ్చింది ఆ పిల్లని తన పక్కన కూచోపెట్టుకున్నాడతను ఓ మూట విప్పి తను తెచ్చుకున్న రొట్టెలలో ఓ రెండు తీసి ఓ కాగితంలో అవిపెట్టి ఆ చిన్న పిల్ల చేతిలో పెట్టాడు ఇవి మీరిద్దరూ తినండి పైసలు పట్టుకెళ్ళి మీ అమ్మకి వాళ్ళకి ఇయ్యకండి వాళ్ళు తినేస్తారు అన్నాడు

ఆ చిన్న ఎల్ల అతడి కేసి అయోమయంగా చూస్తోంది

నువ్వు కూడా ఏవైనా చిన్న చిన్న పనులు చెయ్యడం నేర్చుకో పాపా పెద్దదాని వవుతున్నావు ఇంక అడుక్కోవడం మానెయ్యాలి అడుక్కోవడం తప్పు వెళ్ళు అన్నాడు ఆ చిన్న పిల్ల పసదాన్ని చంకనేసుకుని అతనికేసి అలాగే చూస్తూ చిన్నగా అడుగులు వేసుకుంటూ వెళ్ళి పోతోంది అప్పుడప్పుడే లోకాన్ని అర్థం చేసుకుంటున్న ఆ పిల్లకి అతని హిత బోద బాగా వంట బట్టినట్టు కనుపించింది దూరంగా వెళ్ళిపోయి మరొక్క మారు అతన్ని చూసి చేతులు జోడించి ఆ చంటిపిల్లని చంకనేసుకుని కనుమరుగయి పోయింది ఆ పిల్ల

ఆ వ్యక్తి చూపించిన ఇంగిత జ్ఞానానికి నేను ఒక్క క్షణం విచలితుణ్ణయ్యాను అతను ఏం చదివి ఉంటాడు? నాతో పోలిస్తే అతని జీవన ప్రమాణ మెంత? అతను పరిస్థితిని తన చేతిలోకి తీసుకుని తాను నమ్మిన మార్గాన మార్పు కోసం తనవంతు ప్రయత్నం చేస్తున్నాడు మరి నేను? సిద్ధాంతాల చాటున తర్కపు మాటున నా స్వార్థ పరత్వాన్ని కప్పి పెట్టుకుని శుష్క ఆలోచనతో ఆత్మవంచన చేసుకుంటూ నా వ్యక్తిత్వాన్ని చంపుకుంటున్నాను నా విద్యుక్త దర్మం ఏమిటి? కనీసం ఆ వ్యక్తిపాటి విశాల దృక్పదం నేను ప్రదర్శించ లేక పోయేను నాతో ప్రారంబమయిన అంతర్మదనం నన్ను నిలువునా చీల్చసాగింది నా చదువు ఆలోచనా పటిమ తర్కజ్ఞానము అన్నీ కలిపి నన్ను చావు దెబ్బ తీశాయి నేను నైతికంగా చచ్చిపోయాను. □


మార్వెల్ - కంచిపట్టు వంటి మృదువైన,
అపూర్వమైన అనుభూతి
పట్టు కుచ్చు వంటి కోమలత్వం కంచిపట్టువంటి లావణ్యం కొబ్బరి
నూనె సహజ గుణాన్ని రంగరించుకున్న పాల మీగడవంటి నురగ
Godrej
Marvel
సాధారణమైన సబ్బులకన్న
3 రెట్లు అధికంగా కొబ్బరి నూనెను కలిగి యున్నది

వ్యక్తిగతం

అవినీతి తుఫానులో కూలిన కొలినో



ఆకాశంబున నుండి శంభుని శిరంబందుండి శీతాద్రి అని పతన క్రమం ఎంత వడిగా ఎంత చివరి దాకాసాగిపోతోందో వర్ణించ బడింది అమెరికాకు చెందిన రిచర్డ్ కొలినోకు ఈ ఉపమానం పూర్తిగా సరి పోతుంది ఆయన 14 నెలల క్రితంవరకు ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక మైన సంస్థలలో ఒక దానికి డైరెక్టర్ జనరల్ ఆయన వార్షిక వేతనం రెండున్నర లక్షల డాలర్లు డ్రైవర్‌తో సహా అత్యాధునికమైన కారు సంవత్సరానికి ఇంటి అద్దెగా నలభైవేల డాలర్లు ప్రపంచంలో ఏమూలకైనా ఉచిత విమాన ప్రయాణ సౌకర్యం ఆయన అనుభవించిన విలాసాలలో కొన్ని మాత్రమే 1984 జనవరిలో అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్స్ ఆర్గనైజేషన్ అత్యున్నత పదవిని అధిరోహించిన కొలినో అనేక అవినీతికరమయిన వ్యవహారాలకు పాల్పడ్డాడని అనేక కంపెనీల దగ్గర లంచాలు తీసుకుని స్వస్ఖాతాల్లో వేసుకున్నాడని తెలియడంతో ఆయన ఉద్యోగం పోయింది ఒక్క రోజులో నిరుపేదగా మారిపోయాడు పాస్‌పోర్ట్ రద్దయింది ఇల్లు వేలం వేయబడింది!


గ్లాస్ నోస్ట్‌పై విమర్శ!



సోవియెట్ రష్యా అధినేత మిఖయిల్ గోర్బచేవ్ ప్రకటించి ఆచరిస్తున్న గ్లాస్ నోస్ట్ (బహిరంగం) విధానం పట్ల రష్యాలో తీవ్ర మైన వ్యతిరేకతే ఉన్నట్లు ఉన్నది ఈ విమర్శలకు ఒక వ్యక్తీకరణగా యెగోర్ లిగాచెవ్ అనే కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరోలోని ద్వితీయ స్థాయి నాయకుడు సోవియెట్ పాత్రికేయుల ముందు గ్లాస్ నోస్ట్‌ను విమర్శించారు 66 సంవత్సరాల వయసు గల లిగాచెవ్ 1985లో గ్లాస్‌నోస్ట్ ప్రకటన వెలువడి నప్పటి నుండి దానిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు మాస్కో న్యూస్‌అనే వారపత్రిక విక్టర్ నెక్రసోవ్ అనే సోవియెట్ రచయిత మరణ వార్తను ప్రచురించినందుకు ఆయన ఆ పత్రికను దుయ్య బట్టారు ఆ రచయితను 1972లో కమ్యూనిస్టు పార్టీ నుంచి బహిష్కరించిన తర్వాత ఆయన పశ్చిమ దేశాలకు వెళ్ళిపోయారు లిగాచెవ్ విమర్శ వెలువడిన సమావేశంలోనే ఉన్న ఆ పత్రికా సంపాదకుడు తన చర్యను సమర్థించుకున్నారు

శాంతిస్థాపన కృషికి నోబెల్ బహుమతి

మధ్య అమెరికా ఒక సంక్షుభిత క్షేత్రం ఉత్తర అమెరికానూ దక్షిణ అమెరికానూ ముడివేసే ఆ




చిన్న భూభాగంలో ఉన్నవి అయిదారు చిన్నదేశాలే అయినా అవి అగ్ర రాజ్యాల సైనిక క్రీడాంగణాలు నిత్యం యుద్ధాలతో అంతర్యుద్ధాలతో అశాంతితో వేగిపోయే అల్లకల్లోల ప్రాంతాలు వాటిలో ఒక దేశం కోస్టారికా దాని అధ్యక్షుడు ఆస్కార్ అరియాస్ సాంకెజ్ తన స్వస్థలంలోని సంక్షోభాన్ని నివారించడానికి కనీసం తగ్గించడానికి చేయగల ప్రయత్నాలన్నీ చేశారు ఆ కృషికి గుర్తింపుగానే ఆయనకు 1987 నోబెల్ శాంతి బహుమతి అందుతున్నది 1987 ఆగస్టులో ఆయన చొరవతో రూపొందిన ఒక శాంతి ప్రణాళికను ఐదుగురు మధ్య అమెరికా దేశాల అధ్యక్షులు అమెరికాఅధ్యక్షుడు ఆమోదించారు

వివియన్ రిచర్డ్స్ రికార్డు



కరాచీలో జరిగిన రిలయన్స్ కప్ పూల్ బి మాచ్‌లో వెస్ట్ ఇండీస్ జట్టుకు చెందిన వివియన్ రిచర్డ్స్ అనితర సాధ్యంగా ఆడి ఇప్పటి వరకూ ఉన్న రికార్డ్‌ను అధిగమించాడు ఇప్పటి వరకూ జరిగిన ప్రపంచ కప్ పోటీలలో చేసిన పరుగులన్నిటి కంటే ఎక్కువ పరుగులు చేసిన వెస్ట్ ఇండీస్ జట్టు ఈ పోటీలో గెలుపు సాధించింది జట్టు సాధించిన 360 పరుగులలో వివియన్స్ రిచర్డ్స్ ఒక్కరే 181 పరుగులు సాధించి అత్యధిక వ్యక్తిగత పరుగుల రికార్డును నెలకొల్పారు రిచర్డ్స్‌తో పాటు సహ బ్యాట్స్‌మన్‌గా డెస్మండ్‌హేన్స్ ఆడారు శ్రీలంకతో ఆడిన ఈ పోటీలో వీరిద్దరి బ్యాట్ల నుంచి పరుగులు మెరుపు వేగంతో ప్రవహించాయని పత్రికలు రాశాయి

ఆధ్యాత్మిక గురువు చట్టాల అతిక్రమణ



చాలామంది ప్రపంచ ప్రముఖులకు ఆధ్యాత్మిక గురువైన చంద్రస్వామి ప్రస్తుతం విదేశమారక ద్రవ్య నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణపై విచారణలో ఉన్నారు అద్నాన్ ఖాషోగ్గి అనే అంతర్జాతీయ ఆయుధ వ్యాపారితో సన్నిహిత సంబంధాలు గల చంద్రస్వామికి దేశంలో పేరున్న ప్రతి రాజకీయవేత్తతోనూ సంబంధా లున్నాయి అన్ని పార్టీల రాజకీయ నాయకులతో పారిశ్రామికవేత్తలతో ఆయనకు గల సంబంధాల గురించి గతంలో తీవ్రమైన వివాదాలు చెలరేగాయి పాలక పక్షంతో కన్న రామనాథ్ గోయెంకా వర్గంతో ఆయన ప్రస్తుతం ఎక్కువ సంబంధాలు కలిగి ఉన్నారని అంటున్నారు సెప్టెంబర్‌లో మద్రాసు విమానాశ్రయంలో ఆయనను నిర్బంధించారు అప్పటి నుంచి రెండు మూడు దఫాలుగా గంటలకొద్దీ ఆయనను ప్రశ్నిస్తున్నారు ఈ విచారణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహిస్తున్నది □



రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

రసన్‌లో చిత్రమైన మార్పొచ్చింది

మన్ను తిన్న పాములా స్తబ్దుగా వుండే అతను ఇప్పుడు వువ్వెత్తునించి దుమికి పడే జలపాతంలా వుత్సాహంగా వుంటున్నాడు ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టు శూన్యంలోకి చూస్తున్నట్టుండే అతని కళ్ళు చిత్రమైన కాంతులతో తళతళలాడుతున్నాయి ఎన్నడూ లేనంత వుత్సాహంగా చిత్రీకరణ ప్రారంబించాడు మునుపు గీసిన చిత్రాలన్నీ ఒక ఎత్తు ఇప్పుడు గీస్తున్న చిత్రాలు మరొక ఎత్తు

ఇదంతా గమనించిన యజమాని విస్తుపోయాడు ఎంత ఆలోచించినా కారణం బోదపడలేదతనికి

పది రోజులు పది క్షణాల్లా గడిచిపోయాయి చందన వచ్చిన పని మరిచిపోయినట్టు నవ్వుతూ త్రుళ్ళుతూ గడిపేస్తోంది దాయమ్మ సందిగ్ధావస్థలో పడిపోయింది

దాయమ్మకా ప్రాంతాలన్నీ క్షుణ్ణంగా తెలుసు ఈశునది వెంట నడుస్తూ అడివిలోకెళ్తే అక్కడో పాడుపడ్డ శివాలయం వుంటుంది ఆ శివాలయంలో పాములునివాసం ఏర్పరుచుకున్నాయని ఆ చాయలెవరూ వెళ్ళరు కానీ దాయమ్మఆ శివాలయాన్నేతమ ప్రస్తుత నివాస గృహంలా మార్చింది ప్లాన్ ప్రకారం

జరిగిన కథ– 14 చందన విక్రమ్‌ల పెళ్ళి ప్రయత్నాలు మొదలవుతాయి చందన విక్రమ్‌ను చేసుకోనని చెప్పేస్తుంది రసన్‌ను ప్రేమిస్తున్నానని దాయమ్మతో చెపుతుంది పెళ్ళి ప్రయత్నాలు తీవ్రతరం కావడంతో రసన్‌ను పెళ్ళి చేసుకునే అవకాశం లేదని తెలియడంతో చందన ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యబోతుంది అడ్డుకున్న దాయమ్మను రసన్‌తో ఒక్కసారి మాట్లాడే అవకాశం ఇప్పించమని కోరుతుంది స్వామీజీ దగ్గరికి తీసుకెళ్తున్నానని చెప్పి దాయమ్మ చందనని రసన్ దగ్గరికి తీసుకెళ్తుంది చందన రసన్‌లు ఒకటవుతారు

నిజానికా గుళ్లో పావు(లూ లేవు తేళ్ళూ లేవు గబ్బిలాలు గుడ్లగూబలు మాత్రం వున్నాయి

దాయమ్మ వెళ్ళిన వెంటనే ఆ గుడిని శుభ్రం చేసి ఓ కాగడా వెలిగించింది ఆ వెలుగును బరించలేని గబ్బిలాలు గుడ్లగూబలు ఎగిరిపోయాయి

అక్కడే వంట చేసి చందనకి పెట్టి తనింత తినేది ఆమెకి ప్రతి క్షణం ఒడిలో నిప్పు పెట్టుకున్నట్టే అనిపించేది ఏ క్షణాన ఆ నిప్పు బగ్గుమంటుందో అన్నట్టు బిక్కు బిక్కుమంటూ గడపసాగింది

అయితే ఇదేం చందనకి అర్థం కావడంలేదు దాయమ్మకుండే బయంలో పదిలో ఒకవంతయినా ఆ ఎల్లకి లేదు

తను ఏమనుకుని ఇక్కడికొచ్చింది ఏం జరుగుతోంది? చందమ్మ తనకేం చెప్పింది ఏం చేస్తోంది?'

తను పొరపాటు చేసింది మరోసారి కానీ ఈ పొరపాటుని సరిదిద్దుకోవాలి ఇంక ఈ నాటకానికి తెర దించాలి అనుకుంది దాయమ్మ గట్టిగా

అందుకే ఆ సాయంత్రం ఈశునదికేసి వెళ్తున్న చందనని ఆపింది చందమ్మా! అంటూ

చంగు చంగున గెంతుతున్నట్టు వుత్సాహంగా అడుగులు వేస్తున్న చందన దాయమ్మ పిలుపుకి ఆగి వెనక్కి తిరిగి ఏవిఁటి? అన్నట్టు చూసింది

ఆమె కళ్ళు ఆనందంతో రెప రెపలాడుతున్నాయి

ఎక్కడికి? గంబీరంగా అంది దాయమ్మ

ఏవిఁటి దాయమ్మా! కొత్తగా అడుగుతున్నావ్? రెండు అడుగులు వెనక్కి వచ్చి అంది చందన

పొంగుతున్న ఉత్సాహం మీద నీళ్ళు చల్లడం కాస్త బాదనిపించినా అంతకన్నా గత్యంతరం లేదనుకున్న దాయమ్మ మొహాన్నిండా గాంబీర్యాన్ని పులుముకుని

మనం ఇక్కడికెందుకొచ్చాం? అంది

నీకు తెలియదా? నవ్వింది చందన

నాకు తెలుసు కానీ నీకే తెలియదేమో అని!

నాకూ తెలుసు! మెల్లగా అంది చందన

ఎందుకు?

రసన్ దగ్గర వీడ్కోలు తీసుకోవడానికి!

అయితే అతని దగ్గర వీడ్కోలు తీసుకోవడం ఇంకా పూర్తవలేదా? సూటిగా అడిగింది దాయమ్మ

చందన వుత్సాహం చప్పగా చల్లారిపోయింది

నువ్వునాకేం మాటిచ్చావ్? మళ్ళీ దాయమ్మే అంది

క్షమించు దాయమ్మా!

నేను క్షమిస్తాను కానీ మీ నాన్నగారు క్షమించరు

దీనంగా చూసింది చందన

ఇప్పటికే ధాయమ్మ తనకు మించిన సాహసం చేసిందని అమెకి బాగా తెలుసు తన తాతగారి రాజ్యంలో వుంటూ తన వునికిని తెలియనియ్యకుండా ఈ అడవిలో నివాసం ఏర్పరచి తన అవసరాలు తీరడం కోసం తనకి ఆహారం సమకూర్చడం కోసం ఆ వృద్ధురాలు అంత దూరం నడిచి వూళ్ళోకెళ్ళి పప్పువుప్పులు తేవడం ఎవరికీ అనుమానం రాకుండా మసలుకోవడం సామాన్యమయిన విషయంకాదు అమె దయవల్లే తను అంతా మర్చిపోయి హాయిగా నవ్వుతూ తుళ్ళుతూ రసన్‌తో కబుర్లు చెప్తూ రోజుల్ని క్షణాలుగా గడిపేస్తోంది కానీ ఇప్పుడు తన పరిస్థితి గుర్తు చేస్తోంది దాయమ్మ ఇప్పుడేం చెయ్యడం? అనుకున్న చందనకి ఒంట్లో సత్తువంతా ఎవరో తీసేసినట్టు నిల్చున్న చోటే కూలబడి పోయింది

చందమ్మా! కంగారుగా అమె దగ్గరికొచ్చింది దాయమ్మ

చందన నీరసంగా నవ్వింది

నాకేం కాలేదు దాయమ్మా!

కాకూడదనేనమ్మా నేనీ సాహసం చేసింది ఇంక నీ గుండె రాయి చేసుకో! అనునయంగా అంది దాయమ్మ అమె మనసు చదివిన చందన మళ్ళీ రసన్ గురించి ఏదో చెప్పబోయింది అయితే దాయమ్మ అందు కవకాశం ఇవ్వలేదు అమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ

చందమ్మా! ఇప్పుడు మనం ఎంత సాహసం చేశామో తెలుసా? అంది

తెలుసు! అన్నట్టు తల ఊపింది చందన

అయితే ఇది బైటపడితే మనకి శిక్షేమిటో కూడా తెలుసుగా?

అదీ తెలుసు!

తెలిసే ఇలా ప్రవర్తిస్తున్నావా?

హటాత్తుగా దాయమ్మ మెడ చుట్టూ చేతులు వేసి


దాయమ్మా! నువ్వయినా కాస్త నన్ను అర్థం చేసుకో దాయమ్మా! నేను రసన్ దగ్గర శలవు తీసుకుందామనే వచ్చాను కానీ నా రసన్ లేకుండా బ్రతకడం నాకు సాధ్యం అయ్యేలా లేదు దాయమ్మా! గారాబంగా అంది చందన

దాయమ్మ మొహం గంభీరంగా అయిపోయింది

ఇది పాత పాటే! అందుకే నీ చేత వాగ్దానాలు చేయించుకొని మరీ ఇక్కడికి తీసుకొచ్చాను నిన్ను పూర్తిగా నమ్మాను! ఇప్పుడు నువ్విలా అంటే అమ్మగారికి నేనేం చెప్పను? కఠినంగా అంది

అది కాదు దాయమ్మా! నేను

ఇంకేం మాట్లాడకు! మనం త్వరలో మన దేశానికి వెళ్ళిపోతున్నాం! పద! రసన్ దగ్గరికి! ఇదేమీ ఆఖరి కలయిక ఇంక మీదట నిన్న తనుగానీ



అతన్ని నువ్వుగానీ చూడ్డానికి వీల్లేదు!... మాట్లాడేదేమైనా ఉంటే ఇవాళే మాట్లాడు!" ఆజ్ఞాపించినట్టే అంది దాయమ్మ

దాయమ్మా! ఒణికిపోయింది చందన

అవును! మనం మొదట్లో అలా అనే అనుకున్నాం! నువ్వు ప్రమాణం చేశావు కూడా పద! నీతో నేనూ వస్తాను!

చందన కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి

అదేం పట్టించుకోనట్టు ముందుకు నడిచింది దాయమ్మ

దిగులుగా అనుసరించింది చందన

లోకంలో ఉన్న దైన్యమంతా ఆమె మొహంలో నే వున్నట్టుంది


ఇద్దరూ ఈశునది చేరుకునేసరికి బాగా పొద్దుపోయింది అప్పటికే రసన్ వచ్చి ఆతృతగా చందన కోసం చూస్తున్నాడు దూరం నించి వీళ్ళ ని చూచి గబగబా ఎదురెళ్ళి

చందనా! ఏమిటి? ఇవాళ ఇంతాలస్యం అయిందేం? అన్నాడు

చందన దాయమ్మ కేసి చూసింది

ఆమెకంటి నించి రెండు నీటి చుక్కలు జారి పైట మీద పడ్డాయి

ఎమైంది చందనా? కంగారుగా అన్నాడతను



చందన మాట్లాడలేదు

చందనా! నేనిలా కూర్చుంటాను పది నిమిషాల్లో వచ్చెయ్యాలి అంటూ తను మామూలుగా కూర్చునే చోటికెళ్ళి పోయింది దాయమ్మ

ఆమె మనసంతా అల్లకల్లోలంగా ఉంది

రసన్ చందనల జంటను చూస్తుంటే వాళ్ళని విడదీయడం అంత పాపం మరొకటి లేదనిపించింది వెంటనే రాజావారి వుగ్ర స్వరూపం ఆయన పట్టింపు ఆపై మమతాదేవి దీనమైన ముఖం కనిపించి ముందు భావన మాయమై పోతోంది

దూరం నించి కొండ నుంచి దుమికిపడే జలపాతాలకేసి అతి వేగంగా వచ్చిన ఆ నీరు సుళ్ళు తిరుగుతూ ఈశునదిలో కలవడం ఆ నీరు అడవి పువ్వులను ఆకులను అంతకన్నా వేగంగా పల్లానికి లాక్కుపోవడం చూస్తూ అలా ఆలోచిస్తూ కూర్చుండి పోయింది

చందన రసన్ మామూలు చోటికెళ్ళి కూర్చున్నారు రెండు నిమిషాలు మౌనంగా దొర్లిపోయాయి

చందనా! మెల్లగా ఎల్చాడు రసన్

ఊ! అంతకన్నా మెల్లగా పలికింది చందన

ఎమిటలా వున్నావ్?

చందన మాట్లాడలేదు

ఆమె కళ్ళు శ్రావణమే ఘాలయ్యాయి

చందనా! ఏడుస్తున్నావా? గబాల్న ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు రసన్

అవును రసన్! నేనింక జీవితాంతం ఏడుస్తుండాల్సిందే! పక్కనే ఉన్న గరిక మొక్కల్ని తుంపుతూ అంది చందన

ఏమైంది చందనా? చెప్పకపోతే నాకెలా తెలుస్తుంది? అనునయంగా అన్నాడు రసన్

రసన్! ఇంక నన్ను నువ్వు పూర్తిగా మర్చిపోవాలి! మొహాన్ని దోసిట్లో దాచుకుంటూ అంది చందన

చందనా! పిడుగు పడ్డట్టు చూశాడు రసన్ అప్పుడు గుర్తొచ్చిందతనికి చందన తనతో శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదనీ కేవలం వీడ్కోలు చెప్పడానికి మాత్రమే వచ్చిందనీ

అసలు తనా చేదు నిజాన్ని ఎలా విస్మరించాడు? చందన సాన్నిధ్యంలో తనకిమరే విషయమూ గుర్తుండదు కానీ ఇప్పుడు చందన వెళ్ళి పోతాననేనా చెప్పబోయేది? అతని గుండె వేగంగా కొట్టుకుంది

కాస్త అర్థమయ్యేలా చెప్పు చందనా! అన్నాడు బయం బయంగా

అర్థం కాకపోవడానికేముంది రసన్! రేపో ఎల్లుండో మేం వెళ్ళిపోతున్నాం! తల వంచి అంది ఆమె కళ్ళ నుంచి నీరు ముత్యాల్లా రాలి నేలమీద పడి ఇంకి పోతున్నాయి

ఎదురు చూస్తున్న పిడుగు పడనే పడింది! నోట మాట రానట్టు అలా మౌనంగా ఉండిపోయాడు రసన్ అతని చెవుల్లోంచి "సన్నగా హోరు మొదలైంది

చందనా! ఆమెచేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు రసన్

ఊఁ!

నువ్వెళ్ళొద్దు చందనా! నువ్వు లేకపోతే నేనూ లేను! అందుకే నువ్విక్కడే వుండిపో!

పేలవంగా నవ్వింది చందన

అదెలా కుదురుతుంది రసన్?

ఎందుక్కుదరదు? మనం పెళ్ళి చేసుకుందాం!

పెళ్ళి చేసుకుంటే మనని వెంటాడుతున్న ఆపద పారిపోతుందా?

ఊఁహూఁ! మనమే దాన్నుంచి దూరంగా పారిపోదాం!

అంటే ?

మనం ఎక్కడికన్నా దూరప్రాంతాలకి వెళ్ళిపోదాం! ఉద్వేగంగా అన్నాడు రసన్

అతని అమాయకత్వానికి నవ్వొచ్చింది చందనకి

పిచ్చిరసన్! అంత తేలిగ్గా మనల్ని వదుల్తారనుకుంటున్నావా? మారాజవంశం సంగతి పూర్తిగా నీకు తెలియదు జాలి దయ అన్న వాటిని అవసరం అయితే కాల్చి బూడిద చేస్తారు! పగపట్టారంటే జంతువుకన్నా ఎక్కువగా వేటాడి మరీ చంపుతారు

మనం దొరికితే గదా?

మాసైనికులు వేటకుక్కల్లాంటి వాళ్ళు ఎలాగైనా గాలం వేసి పట్టుకుంటారు దొరికిన వెంటనే మనకి వేసే శిక్ష ఏమిటో తెలుసా?

తెలుసు!

ఏమిటి?

ఉరి! గంభీరంగా ఉందతని స్వరం

అయినా బయంగా లేదా నీకు?

ఊఁహూ! ఏం? నీకుబయంగా వుందా?

అవును! గబాల్న అంది చందన

రచయిత్రి జవాబులు



ఉత్తమ ప్రశ్న

చామర్తి గణపతి ప్రసాద్, ఖుర్దా రోడ్డు (ఒరిస్సా)

ప్ర : సువర్ణాకన్నన్‌గారూ! మంజీరనాదం చదివే వేళాది పాఠకుల్లో నేనూ ఒకణ్ని ఝుంఝూ మారుతం వచ్చిన క్లిక్ క్లిక్ క్లిక్ జలపాతంలో ఎగసపడిన పాతాళగంగ ల్లాంటి సస్పెన్స్ నవలలు రాస పాఠకుల్లో అలజడి సృష్టించి ఇప్పుడు చల్లగ పారే సెలయేరులా మంజీరనాదాన్ని వ్రాయడం ఎంతో ముదావహం (1) రచయిత(త్రు)లు ఒకే ఒరవడికి అంకితమై పోవాల్నా లేక వివిద శైలుల్లో వ్రాయవచ్చా? (2) వాస్తవానికి దగ్గరగా వున్న ఈ రచన యదార్ధమేనా? దీనికేమైనా చారిత్రాత్మిక ఆదారాలున్నాయా లేక కల్పనేనా?

జ నా రచనలు చదువుతున్నందుకు కృతజ్ఞతలు (1) రచయిత (త్రు)లైనా నటులైనా ఒకే ఒరవడికి అంకితం అయిపోయుండక్కూడదు అన్నిరకాల రచనలు చెయ్యగలవాళ్ళే నిజమైన రచయిత (త్రు)లు అన్ని రకాలుగా నటించగలిగే వారే మంచి నటులు అని నా నమ్మకం! (2) ఈ మంజీరనాదం కేవలం నా వూహే!

వెల్లూరి బాలాజీ తిరుపతి

ప్ర ఒకే కాలంలో వేర్వేరు రెండు పత్రికల్లో సీరియల్స్ రావటం మీకు సమంజసంగా వుందా? మరొకరికి అవకాశం ఇవ్వచ్చుగా?

జ మీకు తెలియదా! ప్రస్తుతం నా సీరియల్స్ అయిదు పత్రికల్లో వస్తున్నాయి మరేం చేస్తాం బాలాజీ! మీ అందరి అభిమానమే నాకు ఎన్‌కరేజ్‌మెంట్!

పి. సౌభాగ్యలక్ష్మి, అనంతపురం

ప్ర : ఓ వుద్యోగిని స్త్రీ మెటర్నటీ లీవడిగితే "అబార్షన్ చేయించుకో!" అనే యజమానులపై మీ అభిప్రాయం ఏమిటి?

జ మెటర్నటీ లీవ్ అడిగేటప్పటికి దాదాపు పురిటి టైము దగ్గర పడుతుంది ఇంకా అబార్షన్ చేయించుకోమని ఎలా అంటారు?

యల్లపు బాస్కరరావు అనకాపల్లి

ప్ర రచయితగా అవాలంటే ఏం చెయ్యాలి?

జ రచనలు చెయ్యాలి

ఐ నాగమణిప్రసాద్ అములాపురం

ప్ర 1 మంజీరనాదం చదువుతుంటే మళ్ళీ పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసేలా వుంది ఇంత అద్భుతంగా రచనలు చెయ్యడం సహజంగా వస్తుందా లేక దేవుడిచ్చిన వరమా అక్కయ్యా! 2 బానుగుహని గురించి చదువుతుంటే నిజంగా చూస్తున్నట్టే ఫీలింగ్ కలుగుతోంది నిజంగా అలాంటి గుహలున్నాయా?

జ 1 పుట్టుకతో నే ఏ విద్యా రాదమ్మా! కృషి చేస్తే రాని విద్య లేదు 2 ఎక్కడో వుండకపోవు

హెచ్ ఆర్ వి రాజకుమార్ బళ్ళారి (కర్నాటక)

ప్ర పవిత్రమైన సాహిత్యా ప్రపంచంలో సాహిత్యానికి విరుద్ధంగా రచయిత(త్రు)లమధ్య కాంపిటేషన్ సృష్టించింది పాఠకులా? రచయిత(త్రు)లేనా లేక వాళ్ళు రాసిన నవలలా?

జ పాఠకులే!

జుత్తుగ జ్యోతి విశాఖపట్నం

ప్ర : మీ మంజీరనాదం మా హృదయాలను కూడా సున్నితంగా మీటుతోంది రచయిత్రిగారూ! రసన్ శవంపై జల్లిన (శవం పాడవకుండా) రసాయనాలు ఇప్పుడు వున్నాయంటారా?

జ : అలాంటివే కాకపోయినా ఇప్పుడూ వున్నాయి కొన్ని రసాయనాలు. హైదరాబాద్ మ్యూజియంలో కొన్ని వేల సంవత్సరాల కిందటి శవం వుంది చూళ్ళేదూ?

ఎ సత్యనారాయణ మార్టూరు

ప్ర మంజీరనాదం నాకన్నివిదాలా ఎంతో నచ్చిందక్కయ్యా! రసన్ చందనల సున్నితమైన బావాల్ని ఎంతో రమ్యంగా రాశారు (1) నవలల్లో గానీ వ్యాసాల్లో గానీ నిజమైన విమర్శకు కొలబద్ద ఏమిటి? (2) నిజమైన విమర్శకునికి బాషాజ్ఞానము అవగాహన ఎంత వరకు వుండాలి?

జ నా నవల నచ్చినందుకు థాంక్స్ తమ్ముడూ! (1) రచనల్లోని మంచిచెడ్డల్ని సున్నితంగా చెప్పడమే విమర్శ! (2) చదివిన రచనని పూర్తిగా అర్ధం చేసుకునే పరిజ్ఞానం వుంటే చాలు

చలపాక ప్రకాష్ విజయవాడ

ప్ర (1)ఇంతవరకు సాంఘిక నవలలు రాసిన మీరు జానపద నవల రాయడం ఇదే ప్రథమమా? (2) ఇటీవల మరికొన్ని పత్రికలలో మీ సీరియల్స్ చూశాను ఇన్ని నవలలు ఒకేసారి ఎలా రాయ గలుగుతున్నారు?

జ (1) ఇది కూడా దాదాపు సాంఘికమే! (2) మీ అందరి ప్రోత్సాహంతో నే

సయ్యద్ వహబ్ జక్కల్

ప్ర అక్కయ్యా! నేనేదైనా నవల చదువుతున్నప్పుడు అందుల్లో బాదాకరమైన విషయం వుంటే బాధ పడతాను ఒకోసారి కన్నీళ్ళు కూడా వచ్చేస్తాయి ఎందుకంటారు?

జ మీది సున్నితమైన మనస్సు కావచ్చు □

చందనా! బిత్తరపోయాడు రసన్

అవును రసన్! నాకు చాలా భయంగా ఉంది! కానీ అది నాచావును గురించిన భయం కాదు-రసన్! నా మూలంగా నువ్వు ఎక్కడ మృత్యువాత పడతావో అన్నభయం నన్ను నిలవనియ్యడం లేదు రసన్! అతని మెడకి రెండు చేతులూ పెనవేసి బోరుమంది చందన

రసన్ కదిలిపోయాడు ఆమెను వోదారుస్తూ-

చ! చ! ఏం భయంలేదు చందనా! మనం ఇక్కడెక్కడా వుండద్దు! ఏకీకారణ్యాల్లోకో వెళ్ళిపోదాం! కందమూలాలు తిని బ్రతుకుదాం! జంతువుల్లో జంతువుల్లా వుండిపోదాం స్వేచ్ఛా విహంగాల్లా విహరిద్దాం! హాయిగా ఒకేసారి కన్నుమూద్దాం! అప్పుడు మనల్నెవ్వరూ కనుక్కోలేరు చివరికాదేవుడైనా మనల్ని వేరు వెయ్యలేడు!

ఆమెని కౌగలిలోకి తీసుకుంటూ అన్నాడు

చందన కళ్ళ ముందు ఆ సుందరజీవితం నిల్చింది కళ్ళు తళుక్కుమన్నాయి కానీ మళ్ళీ ఏదో అనుమానం!

కానీ అంటూ ఆగిపోయింది

ఏమిటి నీ అనుమానం?

దాయమ్మ నన్నిక్కడికి తీసుకొచ్చింది నామ టల్ని పూర్తిగా నమ్మి ఇప్పుడు మనం వెళ్ళిపోతే ఆమె ఏమైపోతుంది? అమ్మా వాళ్ళకేం చెప్తుంది?

చందన కళ్ళలో అంతులేని భయం!

నిజమే! అన్నట్టు ఆలోచనలో పడ్డాడు రసన్

పోనీ ఓ పనిచేస్తే?

చెప్పు!

ఇప్పుడు దాయమ్మతో నేను వెళ్ళిపోతాను! తరవాత ఎలాగో -నువ్వురమ్మన్న చోటి కొస్తాను ఇద్దరం కలిసి వెళ్ళిపోదాం! అంది చందన

మంజీరనాదం

రావడం కుదరకపోతో ? బయంగా అన్నాడు రసన్

తప్పకుండా వస్తాను! నమ్మకంగా అంది చందన

మౌనంగా ఉండి పోయాడు రసన్

ఎంతసేపటికీ చందన రాకపోతే ఒకటి రెండు సార్లు ఎల్చింది దాయమ్మ ఎదో ఆలోచనల్లో వున్న వాళ్ళకి ఆవిడ పిలుపు వినిపించనే లేదు

అందుకే వారికి చేరువగా వచ్చి వారి ప్రస్తుత సంబాషణ దాదాపు వినవే విన్నది దాయమ్మ

ఓ సారి నిశితంగా ఆ ప్రేమికుల కేసి చూసింది రెండు శరీరాలే గానీ ప్రాణం మాత్రం ఒకటే అనిపించిందామెకి దీర్ఘంగా నిట్టూర్చి అప్పుడే వచ్చినట్టు–

చందనా! అంది గంబీరంగా

అదోలాంటి తన్మయావస్థలో వున్న ఇద్దరూ తృళ్ళిపడ్డారు దాయమ్మను చూసి చటుక్కున లేచి నిల్చున్నారు

చందనా! మళ్ళీ పిల్చింది దాయమ్మ

అంతే!

ఒక్క అంగలో రసన్ చందనా వచ్చి ఆమె కాళ్ళమీద పడి పోయారు

అనుకోని ఈ సంఘటనకి బిత్తర పోయింది దాయమ్మ అప్రయత్నంగా ఆమె చేతులు రెండు ఇద్దరి తలల్నీ ఆప్యాయంగా నిమిరాయి కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి

అస్పష్టంగా ఏదో గొణుగుతూ ఇద్దర్నీ లేవదీసి అక్కున చేర్చుకుంది

దాయమ్మా! నేనూ రసన్ ఏదో చెప్పబోయింది చందన

విన్నాను తన మనస్సు అదుపులో పెట్టుకుంటూ కోపాన్ని బలవంతంగా తెచ్చుకుని అంది దాయమ్మ

అది కాదు రేపు మనం

మన ఊరెళ్ళి పోతున్నాం!

అవును! అదే నేనూ చెప్పబోతున్నాను రేపు మనం వెళ్ళి పోదాం! స్థిరంగా అంది చందన

ఆశ్చర్యంగా చూసింది దాయమ్మ

కానీ నువ్వు నాకో సహాయం చెయ్యాలి! దాయమ్మ మౌనాన్ని చూసి మళ్ళీ తనే అంది చందన

ఏమిటి?

మనం వెళ్ళి పోయాక మళ్ళీ ఒకరోజు నిర్ణయించుకుని నేను రసన్ దగ్గరి కొచ్చేస్తాను ఆపై ఇద్దరం ఎక్కడికైనా వెళ్ళిపోతాం! నువ్వు నన్నెలాగైనా పొలిమేరలు దాటించాలి! వేడికోలుగా అంది చందన

తృళ్ళిపడ్డ దాయమ్మ–

అసంభవం! అంది గబాల్న

ఏం?

ఒకసారి వెళ్ళాక మళ్ళీ ఇక్కడికి రాగలననే అనుకుంటున్నావా?

నీ సహాయం వుంటే

నా సహాయం వున్నా నువ్వు వెళ్ళలేవు! నా సహాయం వుండనూ వుండదు! గంబీరంగా అంది దాయమ్మ

అయితే చందన శవాన్ని మాత్రమే నువ్వు చూసేది అంతకన్నా గంబీరంగా అంది చందన

ఓసారి చందనకేసి నిశితంగా చూసింది దాయమ్మ ఆ పిల్ల కళ్ళల్లో ధృడ నిశ్చయం కనిపించిందామెకి

పోనీ ఇప్పుడే వెళ్ళి పోవచ్చుగా? అంది మెల్లగా

ఎలా వెళ్తాం?

ఏం?

అమ్మకి నచ్చచెప్పి నన్ను ఇక్కడికి తీసుకొచ్చావ్! ఇప్పుడు నువ్వు వంటరిగా వెళ్తే నీప్రాణాలు పోతాయి అమ్మా నాన్నా నిన్ను బ్రతకనివ్వరు! బాదగా అంది చందన

పరవాలేదు! ముసలి ప్రాణం పోయినా బాదలేదు! నా కోసం బాదపడే వాళ్ళూ లేరు మీక్కావల్సింది మీ సుఖం! అదోలా అంది దాయమ్మ

చ! నేనంత విశ్వాసఘాతకురాల్లాగా కనిపిస్తున్నానా దాయమ్మా? నొచ్చుకుంటూ అంది చందన

సరే! అయితే పద!

ఎక్కడికి? బయంగా చూసింది చందన

మన రాజ్యానికి!

కానీ


ముందు పద! ఇప్పటికే మన మీద చాలా మందికి చాలా రకాలుగా అనుమానాలు రావచ్చు! ఇంతవరకు మీ తాతగార్ని కలవలేదు ఈ పాటికే మీ నాన్నగారూ ఆయనా కలిస్తే కొంప మునిగి పోతుంది! అంది దాయమ్మ


బేలగా చూశారు ప్రేమికులిద్దరూ రసన్ ఏదో చెప్పబోతూంటే ఆపి –

రసన్! నేనొకటి అడుగుతాను చెప్తావా? అంది సూటిగా

అడుగు దాయమ్మా!

నీ చరిత్రేమిటి?





డాక్టర్ సలహాలు

డా॥ కె.వెంకటేశ్వరరావు



వై టి ఆర్ బెంగుళూరు

నా వయస్సు 23 సంవత్సరములు నాకు రెండు నెలలుగా రెండు పాదముల చివరన పగుళ్ళు ఎర్పడి చాలా నెప్ప కల్గించుచున్నది. అప్పుడప్పుడు నెత్తురు గూడా వచ్చుచున్నది

పాదాలకి నీళ్ళు మట్టి తగలకుండా చూసుకోవటం చాలా ముఖ్యం అంటే విశ్రాంతి చాలా అవసరం.

పగుళ్ళు ఉన్న ప్రాంతానికి బెంజాయిక్ యాసిడ్, సాలిసిలిక్ యాసిడ్‌ల మిశ్రమంతో చెయ్య బడిన ఆయింట్ మెంట్ పూస్తూ రావటం వల్ల పగుళ్ళు మానే అవకాశం ఉంటుంది.

ఏ ఎమ్ విజయనగరం

నా వయస్సు 17 సంవత్సరములు చిన్నప్పటి నుండి నా బుగ్గలు లో పలికి వున్నాయి బుగ్గలు పెరగటానికి ఏమైనా మందులు వున్నాయా?

బుగ్గలు మాత్రం పెరగటానికి ప్రత్యేకమైన మందులేవీ లేవు

క్రమబద్ధంగా ఆహారాన్ని తీసుకోవటం, తగిన విశ్రాంతి, మానసిక ఆందోళన లేకుండా ఆహ్లాద కర పరిస్థితులు కల్పించుకోవటం శరీరంలో ఏరోగాలూ లేవని వైద్య పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకోవటం మొదలయినవి శరీరం ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోతగిన చర్యలు.

ఆహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేటట్లు చూడటం అవసరం. అలాగే కేలరీలను సరపరా చేసే ఇతర ఆహార పదార్థాలు – పిండి పదార్థాలు – క్రొవ్వు పదార్థాలు కూడా సమపాళ్ళలో వాడవలసి ఉంటుంది ఇలా చెయ్యటం వల్ల ప్రోటీన్ల వల్ల జరిగే శరీర నిర్మాణ కార్యక్రమం తగ్గటం జరగదు

సి. హెచ్. ఎస్. ఆత్మకూరు

మా బాబుకి రెండు సంవత్సరముల వయస్సునుండి బొడ్డు లావుగా వుంటోంది. ఒకరోజు బొడ్డు దగ్గర నెప్పవస్తే డాక్టర్‌కి చూపించాము డాక్టర్ ఆపరేషన్ చెయ్యాలన్నారు ఆరేషన్ వల్ల ఏమైనా ప్రమాదమున్నదా?

అంబెలికల్ హెర్నియా అనేది ఎక్కువగా పుట్టుకతో నే ఏర్పడుతుంది. మామూలుగా రంధ్రం చిటికెన వేలుకన్నా చిన్నగా వుంటే ఆపరేషన్ అవసరంలేదు పెద్ద రంధ్రం వుండి వాపు ఎక్కువగా వున్నప్పుడు ఆపరేషన్ చేయవలసి వుంటుంది ఆపరేషన్ వల్ల ప్రమాదమేమీ లేదు □

అంటే ?

ఒక దేశాన్నేలే రారాజు కూతుర్ని ప్రేమించే తాహతు, అర్హత నీకున్నాయా?"

రసన్ మాట్లాడలేదు

రాజావారు నిన్ను కన్న బిడ్డలా పెంచారు!.... నీకంటూ ఒక జీవితాన్ని ఏర్పరిచారు అలాంటి రాజాగారి సంతానాన్నే అకాల మరణం పాలు చేస్తావా? దాయమ్మ గొంతు ఒణికింది

దాయమ్మా! నిర్ఘాంత పోయాడు రసన్.

అవును రాజావారు విషయం తెలిస్తే అమ్మాయిగార్ని మాత్రం తేలిగ్గా వదులాతరనుకుంటున్నావా? సాంప్రదాయాన్ననుసరించి మరీ చంపేస్తారు!... ఆపై కడుపు శోకంతో రాజా రాణీలు ఇద్దరూ కన్నుమూస్తారు? ఇదంతా నీకు ఇష్టమా?

ఊఁహూఁ! ఏడుస్తూ అన్నాడు రసన్

అలాంటప్పుడు చందనని మర్చిపో! జరిగిందంతా ఓ కల అనుకో!" అంది దాయమ్మ ఎలాంటి బావం లేకుండానే–

అంతేనా దాయమ్మా!" దీనంగా అన్నాడు రసన్.

అంతే కాదు మీరు చేసిన పనికి మీకుటుంబాన్ని కూడా నాశనం చెయ్యచ్చు రాజావారు

రెండు నిమిషాలు అలాగే నిల్చుండి పోయాడు రసన్

అతని మనసు ఆశనిరాశల మధ్య కొట్టుకుంది కాస్సేపు

తర్వాత ఏదో దృఢనిశ్చయం కనిపించిందతని మొహంలో చందనా! అన్నాడు గంభీరంగా

ఏవిఁటి రసన్? కళ్ళు తుడుచుకుంటూ అంది చందన

దాయమ్మ చెప్పిందే మంచిది చందా!

అంటే? తృళ్ళి పడింది చందన

నువ్వు మీ ఇంటికెళ్ళి పో! విక్రమ్‌బాబుని చేసుకుని హాయిగా వుండు! అతని గొంతు ఒణికింది

"రసన్!" అరిచినట్టు అంది చందన

"అవును చందనా! మనకలయిక ఎవరికీ ఇష్టం లేనప్పుడూ ఎవరికీ శ్రేయస్కరం కానప్పుడూ ఎందుకీతపన? ఇంతమందిని బాద పెట్టి మనం మాత్రం ఏం సుఖంగా వుంటాం" కొలుకుల్లో వూరుతున్న నీటిని కొనగోటితో తుడుచుకుంటూ అన్నాడు రసన్

బావురుమంది చందన

తనని తాను మరిచి అతని ఎదమీద ఒరిగిపోయి–

"అలా అనకు రసన్!. మనం ఇద్దరం కలిసి వుందాం లేక పోతే ఇద్దరం చచ్చిపోదాం!.... అంతేగానీ చెరో చోటా జీవచ్ఛవాల్లా బతకద్దు! అంటూ ఏడవ సాగింది. అతని చేతులు ఆమె వీపుని నిమురుతూండి పోయాయి

"చందమ్మా!" అరిచినట్టు అంది దాయమ్మ

"ఇంక విడిపోతున్నాంగా దాయమ్మా! కాస్సేపు మమ్మల్ని ఇలా వుండనీ! ఏడుస్తూ అంది చందన.

"అదికాదు.... ఓసారటుచూడండి! అంది దాయమ్మ

ఇద్దరూ ఆమె చూపించిన వైపు చూశారు

అక్కడ కొండ చివరి బాగాన ఓ విచిత్రమైన పక్షి కూర్చుని ఏదో తింటోంది

"అదేం పక్షి?" అంది దాయమ్మ దాన్నే ఆశ్చర్యంగా చూస్తూ పరిశీలనగా చూశారు రసన్ చందన

అయితే అదేం పక్షో వాళ్ళకీ తెలియలేదు రంగురంగులుగా వుండి ఆకర్షణీయంగా వుంది

అది తినడం ఆవ ఓసారి పెద్దగా అరిచింది ఆ అరుపుకి తృళ్ళిపడ్డారు ముగ్గురూ

అంత నీళ్ళ హోరులోనూ దాని అరుపు స్పష్టంగా వినిపిస్తుంద అంతకు ముందు అలాంటి పక్షిని ఆ ముగ్గురిలో ఎవరూ చూడలేదు

(ఇంకా ఉంది)

మన సంస్కారాలు ఓం విశేషాలు

ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి

బ్రహ్మచర్యాశ్రమం యొక్క ప్రత్యేకత –

హైందవ సంప్రదాయాను సారంగా నాల్గు వర్ణాలు నాల్గు ఆశ్రమాలు లోకశ్రేయ ప్రాప్త్యై ఈశ్వరునిచే ఏర్పరుప బడినాయి (చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణ కర్మ విభాగశ గీత) వీనినే వర్ణాశ్రమ దర్మాలనీ వర్ణాశ్రమాచారాల నీ అంటారు మానవుల జాతీయాభ్యుదయం అనేది వీని మీదే ఆదారపడి ఉంది కనుకనే దార్మికులైన నాటి క్షత్రియ ప్రభువులు ఈ దార్మికాచారాలను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేస్తూనే రాజ్య పాలన చేస్తూండేవారు దీనితో నాడు సాంఘిక దేశాభ్యుదయాలు సులభంగా చేకూరేవి

మానవ సంఘంలోని ప్రజలందరు తేజ ఓజో బల వీర్య పుష్టి సంపదలు కలవారైనప్పుడే అట్టి వారు కల ఆ సంఘం అట్టి సంఘాలు కల దేశము కూడా ద్రఢిష్టంగానూ బలిష్టంగానూ తేజోవంతంగాను ప్రభావవంతం గానూ తయారౌతుంది

ఇట్లు మానవుల జీవితాభ్యుదయాలకు తద్వారా దేశాభ్యుదయానికి పరంపరా కారణ సామగ్రి ఐన మానవుల తేజఓజో బల వీర్య పుష్టి తుష్టి మేదాశక్తి సంపదల ప్రాప్తికి బ్రహ్మ చర్యాశ్రమం పుట్టి నిల్లు గా ప్రపంచ ప్రశస్తిని పొందినది కారణం మానవుని భావి జీవిత వికాసానికీ పూర్ణ జీవిత సిద్ధికీ మూల సాదనాలైన సర్వవిద శక్తులూ సర్వవిద యోగ్యతలూ ఈ ప్రాథమికాశ్రమం లోనే ప్రాదుర్భ వించ వలసి ఉన్నాయి కనుక మానవుని యొక్క ఐహికాముష్మి కాభ్యుదయ సిద్ధికి ఈ మొదటి ఆశ్రమం మూలాదారంగానూ మిగతా 3

(గత సంచిక తరువాయి)

ఆశ్రమములకు ముఖద్వారం గనూ ఉంచనడంలో సందేహం లేదు

బ్రహ్మ చర్యం

బ్రహ్మ అనగా వేదం చర్యం అనగా ఆవేదాధ్యయనంలో ప్రవర్తించడం అని అర్థం బ్రహ్మచారి తన ఈ మొదటి ఆశ్రమంలో ఉన్నంత వరకూ వేద ప్రవచనం చేయుడం ముఖ్యంగాన ఈ ఆశ్రమానికి బ్రహ్మచర్యాశ్రమం అనే పేరు వచ్చింది ఉపనయన తంత్రానికి చివర బాగంలో ఆచార్యుడు అనబడే తండ్రి కొడుకునకు ఈ ఆశ్రమ నియమాలను బోధిస్తాడు ఇక వేదాధ్యయనం పూర్తి చేశాక ఆ బ్రహ్మచారి వేదగురువు అతడు గృహస్థాశ్రమంలో ఆచరించ వలసిన ముఖ్య ప్రవర్తన నియమాలను శిక్షావల్లి బోధించినట్లు ప్రబోధిస్తాడు ఈ బ్రహచర్య వ్రతకాలంలో చెప్పబడిన ప్రతి ఒక నియమం కూడా అచిర భావిలో బ్రహ్మచారి యొక్క 'వీర్య పరిణతిక వీర్య పరిపోషణ పటుత్వాదులకు ముఖ్య సాదనమై అది అతడి భావిజీవితాభ్యున్నతికి జీవిత వికాసానిక ఎంతగా తోడ్పడు తూందో ఇక సంగ్రహంగా తెలుసుకొందాం

బ్రహ్మచారి యొక్క పూర్ణ జీవిత వికాసానికి వీర్య పరిణతి అనేది ప్రాణం వంటిది ఇది ఇంద్రియ నిగ్రహం వీర్య సంరక్షణం అనే వాటిపై ఆదార పడి ఉంది బ్రహ్మచర్య వ్రత నియమ పాలనమునకు క్రుంగటి వేరు అనతగిన ఇంద్రియ నిగ్రహం ప్రాణతుల్యం కాగా ఈ నిగ్రహానిక బ్రహ్మచర్య వ్రత పాలనం మూలమంత్రం అనదగి ఉంది ఈ వ్రత పాలనం చేతనే బ్రహ్మచారికి మిగిలిన తన మూడు ఆశ్రమ దర్మాలను నిర్వహించడానికి అవసరములైన – అపేక్షితము లైన– సర్వ విదశక్తులు యోగ్యతలు ఈ బ్రహ్మ చర్యాశ్రమంలోనే బ్రహ్మచారికి బీజ ప్రాయంగా ప్రాప్తిస్తున్నాయి ఇంకా ఈ శక్తులు భావిలో బ్రహ్మచారి యొక్క భావి జీవిత వికాసానికి అతడి పూర్ణ జీవిత సిద్ధికీ సాదనము లౌతూ అవి అతడి శరీరానికి మంచి తేజ ఓజో బలవీర్య పుష్టి తుష్ట్యా రోగ్య సంపదను కూడా అవి అమర జేస్తున్నాయి వీటన్నింటికీ మూలం వీర్య పరిణతి అనే మాట మరవరానిది ఇది బ్రహ్మచారి యొక్క శరీర భాగాలన్నింటినీ వ్యాపించి ఉంటూ అతడి జీవిత దారణానికి సర్వవిద శక్తుల ప్రాదుర్భావ నైక ప్రదమ సాదనముగా ఉందని వాగ్భట పండితుడు వాగ్భటము అనే తన వైద్య శాస్త్ర గ్రంథంలో నిరూపించి నాడు (–మరణం బిందుపాతేన)

ఇట్లు సర్వవిదాలా మన జీవిత దారణకు మూలాదారమైన వీర్య సంరక్షణము నకు గను బ్రహ్మచారి చేసే బ్రహ్మచర్య వ్రత నియమ పాలనమే బ్రహ్మచర్యం అని ఎంచు కొంటుంది ఇది ఇంద్రియ నిగ్రహ విదానం కి మూల మంత్రం వంటి దని శాస్త్ర కర్త లందరును ఐక్య కర్యంగా దీనిని అంగీకరించడం చేతనే ఇది త్రికాలా బాద్యమైన సత్యమనీ సనాతన దర్మ రూపమనీ సిద్ధాంత మయింది ఇది మన జాతీయ జీవనవిదానంకి జీవనాడి

వీర్యదాతువు ఏర్పడేరీతి దానిస్థానం


శుశ్రుతుడు అనే మన ఆయుర్వేద వైద్య శాస్త్ర నిపుణుడు శుశ్రుతము అనే తన వైద్య శాస్త్ర గ్రంథంలో వీర్యోత్పత్తిని గూర్చి చెప్పిన వాక్యాల భావం ఇది

మనం ఆరగించిన అన్న రసాన్నుంచి రక్తం ఏర్పడు తుంది ఈ రక్తం నుంచి మాంసం ఈ మాంసం నుండి మేదస్సు దీని నుండి ఎముకలు వీని నుండి మజ్జ (గుజ్జు వంటి పదార్థం) దీని నుండి శుక్రం అనబడే వీర్యం ఎర్పడతాయి వీనినే సప్త దాతువులన్నారు ఈ వీర్యం క్రమ పరిణామం చెంది తేజో రూపంలో మన శరీరాన్నంతా ప్రకాశింప జేస్తుందని మహర్షుల నిర్ణయం

మనం ఈరోజున తిన్న ఆహార పదార్థాలు క్రమంగా మార్పులు చెంది ఒక నెలకు వీర్యం గా మారుతాయి అంటె మనం ఒక నెల కాలంలో తిన్న 40 శేర్ల బోజనం ఆయా మార్పులు చెంది సారరూపంలో 1 శేరు రక్తమౌ తుంది మొత్తం ఆ శేరు రక్తం క్రమ పరిణామాలతో తులన్నర వీర్య మౌ తుంది ఎక్కువ పాలలో – (సార రూపంగా) నెయ్యి దాగి ఉన్నట్లును చెరకు రసం అంతటలో బెల్లం వ్యాపించి కనిపించకుండా ఉన్నట్లు గాను మన శరీరం అంతటా వీర్యం వ్యాపించి ఉంది అని ఈ శుశ్రుత సూక్తి ఇలా సాక్ష్య మిస్తూంది

యదాపయసి సర్పిస్తు గుడశ్చేక్షురసేయదా'
ఎవంహి సకలేకాయే శుక్రం తిష్ఠతి దేహినాం''

(శుశ్రుతం) (ఇంకా ఉంది)



చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

కె సన్యాసిరాజు హింజిలికట్ ఒరిస్సా

ప్ర నా ముఖం మీద ఎక్కువ మొటిమలు నల్లగొల్ల మచ్చలు ఉన్నాయి అవి ఎలాగ బాగుఅవుతాయి

జ చింతలూరు ఆయుర్వేద పార్మసీ వారి స్వర్ణవంగం (హేమసుందర రసం) 5 గ్రా కాంతా ప్రకసందూరం 5 గ్రా 41 పొట్లాలు ఉదయం ఒక పొట్లం సాయంకాలం ఒక పొట్లం పంచదారతో తీసుకోండి

మహాస్సువారసాయనం పెద్ద ఉసిరి కాయంత శారి బార్యసవం 400 ఎం ఎల్ 3 మూతలు అరఖు మంచినీరు 5 మూతలు ఉదయం సాయంకాలం 4 5 నెలలు వాడవలెను

కె వి అరవింద్ ఘోష్ చెల్లెమ్మతోట టంగుటూరు

ప్ర ఒక పన్ను పుచ్చి దాని గుండా అప్పుడప్పుడు చీము కారుచున్నది దీని వలన పళ్ళ ఎళ్ల చిగుళ్ళు వాయుచున్నవి దీని నుంచి నివారణకు సరియైన మందు సూచించండి

జ చింతలూరు ఆయుర్వేద పార్మశీ వారి హేమసుందర రసం 10 గ్రా కాంతాప్రకసందూరం 10 గ్రా త్రిపలా చూర్ణం కలిపి 41 పొట్లాలు చేయాలి ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి పంచదారతో సేవించ వలెను

సుగందాది లేప్యం 400 గ్రా పెద్ద ఉసరి కాయంత ఉదయం సాయంకాలం సేవించాలి శారి బాద్యసవం 400 ఎం ఎల్ మూడు మూతలు అరఖు అయిదు మూతలు మంచినీరు నలభై రోజులు సేవించిన తరువాత చింతలూరు ఆయుర్వేద పార్మసీకి లెటరు రాయగలరు రెండు మూడు నెలలు వాడవలెను దంత చూర్ణంతో రోజు రెండు సార్లు పళ్ళు తోమవలెను

ఎమ్ ఎ ఆర్ షరీప్ విశాఖపట్నం

ప్ర గత పన్నెండేళ్ళుగా దాదాపు ఒకే ప్రదేశంలో ప్రతిరోజు రోజుకు 5 6 సార్లు ఇంజక్షన్లు తీసుకోవడం వల్ల గట్టి పడి పోయి సాగని కండరాయి మామూలు స్థితికి వస్తాయా?

జ మీరు రాసిన వ్యాదికి మందుల వల్ల ఉపయోగం లేదు మీరు ఏమి ఇంజక్షన్లు తీసుకుంటున్నారో ఏవ్యాదికి తీసుకుంటున్నారో వివరములు చింతలూరు ఆయుర్వేద పార్మసీకి రాయగలరు వ్యాదిని బట్టి చికిత్స నిర్ణయించ గలము

కె అప్పారావు తాడేపల్లిగూడెం

ప్ర సూరేడు కాయలు నివారణ?

జ చింతలూరు ఆయుర్వేద పార్మశీ వారి ప్రణాంతక లేపం వెన్నతో కలిపి పైకి రాయవలయును

ఎన్ హరనాద్ అమలపూడి శ్రీకాకుళం జిల్లా

ప్ర 5 సం బాబుకు జలుబు దగ్గు జ్వరం నివారణ?

జ చింతలూరు ఆయుర్వేద పార్మశీ వారి రస పర్పటి నవలోహ చింతామణి వాడవలయును □




మహిళా పాఠకుల శీర్షిక — ఈ కాలం పెళ్లిళ్లు

భావ విప్లవం రావాలి!

ప్రపంచములోని ఏ స్త్రీకి లేనటువంటి గౌరవము బారత దేశములోని స్త్రీకి వుంది అనాదిగా మన పురాణ గ్రంథాలు స్త్రీ పాత్రలను ఎంతో ఉన్నతంగా ఉదాత్తంగా చిత్రించాయి. కాని నేటి స్త్రీ తను ఏ స్థితిలో వుందో కూడ తెలుసుకోలేనటువంటి దుస్థితి ఉన్నది మానవుని జీవిత రథానికి స్త్రీ పురుషులు చక్రాల వంటి వారు జీవితం ఒడిదుడుకులు లేకుండ సాగి పోవాలంటే ఇద్దరి సహకారం సంసారానికి అవసరం

కాని ఈ నాడు సాంఘిక దురాచారంగా మారిన ఈ వరకట్నం అతి బయంకరమైన వ్యాధిగా సమాజంలో



పేరుకొని పోయింది నెడు ఆడపిల్ల పుడితే అమ్మో ఆడపిల్లే అని బాధపడే వారు కూడా కలరు మొన్న మొన్నటి వరంగా దురాచారంగా ఉన్న కన్యాశుల్కానికి ఎందరో అతివలు బలయి పోయినారు ఎందరో మహానుభావుల కృషి వలన స్త్రీ కళ్ళు తెరిచి తన విలువను తెలుసుకొన గలిగినది కాని వెంటనే ఈ వరకట్న పిశాచం స్త్రీకి తగుల్కొన్నది

లోగడ వంశం సంప్రదాయం పిల్లవి పిల్లవాడివి గుణగుణాలు రూపు రేఖలు చూచి తరువాత కట్నం విషయం మాట్లాడేవారు , కాని నేడు కట్న బేరాలు సాగిన తరువాతనే, ఎలాంటి పిల్లయితే నేమి తేరగా కట్నం వస్తుంది గదాని చేసుకొంటున్నారు ఆ తెచ్చిన కట్నం అయిపోగానే మరల అత్తగారింటి వాళ్ళను పీక్కు తినడం లేకుంటే ఆ వధువును అగ్నికి ఆహుతిగా చేస్తున్నాడు దీనివలన మన సమాజం ఎంత దిగ జారిపోయిందో నైతిక విలువలను ఎన్నింటిని కోల్పోయిందో గమనించాలి ఈ కట్నాల మార్కెట్‌లో ఆడపిల్లల తండ్రుల పాత్ర కూడా ఏమంత తక్కువ లేదు మా అమ్మాయికి లక్ష యిచ్చామండి రెండు లక్షలు ఇచ్చామండి అని గొప్పలు చెప్పు కుంటున్నారు ఎవరైనా ఆదర్శవాది కట్నం తీసుకోకుండా పెండ్లి చేసుకొంటే, ఇతనిలో ఏ లోపముందో అని శంకించే వరకూ దిగజారి పోయింది మన సమాజం

యీ వరకట్న పిశాచం వల్ల నష్టపోతున్న వారు ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబీకులు అటు ఆడపిల్లకు కట్న మిచ్చుకోలేక ఇటు చదువులు చెప్పించలేక త్రిశంకు స్వర్గంలో ఉన్నారు ఈనాడు స్త్రీ కూడ సంపాదనా పరురాలయి పురుషుడితో సమానంగా ధీటుగా నెగ్గు కొస్తున్నది వివాహం అనేది సామాజిక బంధం వివాహ బంధం పటిష్టంగుంటేనే సమాజం కూడా బాగుంటుంది ఆలుమగలు ఇద్దరూ ఒకర్నొకరు అర్థం చేసుకొని గౌరవించు కొంటూ సత్సంతానాన్నికని ఆదర్శ పౌరులుగా తీర్చి దిద్దితే వచ్చేతరం వారికైనా యీ "కట్న పిశాచి" బాద వుండదేమో అన్పిస్తుంది

కొస్త డబ్బున్నవారు కట్న ప్రసక్తి లేకుండా తనకు నచ్చిన అమ్మాయిని చేసుకొని సుఖ జీవితం సాగించ వచ్చు కాని డబ్బు వున్న వాళ్ళు దనవంతుని కోసము ఎగబడు తున్నారు లేనివాళ్ళు ఉన్న వారి కోసం ఎగబడు తున్నారు నేటి మానవుని చేతిలో నే తన సంసారాన్ని సుఖంగానో దుఃఖంగానో మార్చుకొనే శక్తి వుంది కాని ఆ శక్తిని నిరుపయోగం చేసుకొని తనకు సమాజానికి శాంతి లేకుండా చేసుకొంటున్నాడు అయాచితంగా వచ్చే డబ్బుని చూచి నేటి వరుళ్ళమనసులు ఉవ్విళ్ళూరు తున్నవి వరుని కంటే ముందు వధువు తల్లి దండ్రులే అంత కట్న మిస్తాము ఇంత కట్న మిస్తాము అని అంగట్లో వస్తువుని బేరమాడి నట్లుగా కొనుగోలు చేస్తున్నారు

నేడు ప్రపంచములో నాగరికత అంతరిక్షం వేపు దూసుకు పోతుంటే నేటి యువకులు సమాజాల్లో కొనే వస్తువులుగా మారి పోతున్నారు అమ్మకపు వస్తువుగామారటానికి ప్రతి యువకుడు ఎగ్గు పడాలి స్త్రీని 16 17 సం లకే పీటలమీద కెక్కించక బాగా చదివించి స్వశక్తితో నిలబడేట్టు చేయాలి అపుడే స్త్రీకి ఆత్మ విశ్వాసము ఆత్మ గౌరవము పెరుగుతాయి కాని యీ ఆత్మ గౌరవము అహంభావానికి దారి తీయకుండా చూచుకోవాలి యీ కట్నాలకు మూల కారణం సగం నిరుద్యోగమే ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా ప్రజల బావాల్లో మార్పు రానిదే ఏమీ చేయలేదు వరకట్న మంతరించాలంటే నిరుద్యోగం పోవాలి ప్రజల్లో బావ విప్లవం రావాలి ఈ రెండూ జరగనపుడు 'వరకట్న సమస్య కూడ అలాగే దర్జాగా ఉంటుంది

నేడు స్త్రీకి స్త్రీయే శత్రువుగా తయారయింది కట్నం తేలేదని అత్తగారింట్లో వేదించేది ముందుగా అత్తగారే కదా! మేము మా అబ్బాయికి చాలా కట్నం తెచ్చుకున్నమని పది మంది ముందు బడాయిలు పోకుండా మేము ఒక సంస్కారవతిని కోడలుగా తెచ్చుకున్నామని నేటి స్త్రీ అనాలి ఎందుకంటే నేటి స్త్రీ రేపటి అత్తగారు కదా! కాబట్టి ఈ వరకట్న సమస్య పోవాలంటే స్త్రీలల్లో ముఖ్యంగా మార్పు రావాలి లేకుంటే అంతవరకూ ఈ వరకట్నపు చావులు తప్పవు ముఖ్యంగా ప్రజ లందరూ విద్యావంతులై సంస్కారవంతు లైతే మన దేశానికి ఈ వరకట్న సమస్యే కాదు ఏ సమస్యా ఉండదు కాని అది జరగని పని కదా!

— ఎస్ వి రాజేశ్వరి నెల్లూరు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


ఈ కాలం పెళ్లిళ్లు

పంఎన వారి పేరు

పూర్తి చిరునామా

ఎన్ కోడ్

నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే

మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది-చూడండిలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు
తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే
సూక్ష్మజీవులు పెరుగుతాయి



కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ
లోపలికి దొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన
కలిగించే ఆహారపు తునకల్ని, దంతక్షయాన్ని
కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు
తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన,
తాజా శ్వాస, దాంతోపాటే దృఢమైన,
ఆరోగ్యమైన పళ్ళూను

భోజనం చేసిన తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా
కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి



B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

సీరియల్

రేపటి మహిళ

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

తనని తన్ను నిగ్రహించుకోటానికి విశ్వ ప్రయత్నం చేసాడు బాగవతార్ అయినా అతని మనసు సమాదానపడటంలేదు తీవ్రమైన రోగంతో బాద పడుతూ చస్తాడో బ్రతుకుతాడో తెలియకుండా ఆందోళనతో కొట్టుకుంటున్న రోగి మనసులా ఉందతని మనసు ఈ అశాంతికంటే ఎంతటి దుర్వార్తైనా మేలేననిపించింది ఈసారి నక్షత్రని తీసుకెళ్లలేదు అతని సూక్తులు బాగవతార్ మనసులో మంటలమీద అజ్యం పోస్తున్నాయి తనేదో చెయ్యరాని పని చేస్తూన్నట్లు నిలబెట్టి విచారిస్తూన్నట్లుగా చూసే నక్షత్ర చూపులు తట్టుకోలేకపోతున్నాడు అనంగ్ ఇంటి ముందు కారు పార్క్ చేసి కాలింగ్‌బెల్ ప్రెస్ చేసాడు తలుపులు తెరుచుకున్నాయి గబుక్కున ఒక అడుగు వెనక్కి వేసాడు బాగా నెరసిపోయి చింపిరిగా వ్రేళ్లాడుతూన్న జుట్టు గద్ద ముక్కులాగ బాగా ముందుకు పొడుచుకొచ్చిన ముక్కు కింది పెదవిని దాటి మరింత ముందుకు సాగిన పళ్లు ముఖంలో లోతుగా గుంటలుపడిన కళ్లూ దొప్పల్లా వేళ్లాడుతూన్న చెవులు ఆ ఆకారాన్ని చూసి నోట మాట రాలేదు బాగవతార్‌కి ఆ ఆకారం నవ్వి లోపలికి రండి' అన్నాక గుర్తించాడు అది ప్లాస్టిక్ మొఖం అని లోపలికెళ్లి సోఫాలో కూర్చుని అనంగ్‌గారిని ఎలవండి!'' అన్నాడు

ఎలవడానికి అయనగారింట్లో ఉంటేగా! వికారపు ముసలమ్మ ప్లాస్టిక్ ముఖం నిట్టూర్చింది

ఎక్కడి కెళ్లారు?

రాజభూషణంగారింటికి మృదుల మా యింటికొస్తోంది మీరూ రండి పెద్ద హీరోయిన్‌లాగ పోజులు కొడ్తూ కబుర్లు చెప్తోంది దాని బండారం బయట పెడ్తాం రండి అని ఫోన్ చేసాడు రాజభూషణం వెంటనే అనంగ్ పరిగెత్తుకుంటూ వెళ్లిపోయాడు కాళ్లతో కాదనుకోండి మోటర్ సైకిల్‌మీద అయినా మీ కిదేం బుద్ధండీ" మీ బార్యని రాజభూషణం దగ్గిరకి పంపించారా! మీరేమో ఇక్కడికి తయారయ్యారా? రాజభూషణం మీకు పార్టీ లిస్తాడు పాటకచ్చేరీ లేర్పాటు చేయిస్తాడు సన్మానాలు చేయిస్తాడు అదంతా నిజమేకాని వెదవ సన్మానాల కోసం మరీ ఇలాంటి స్థితికి దిగజార్తారా? బుద్ధుండక్కర్లే చీ ఛీ!

బిక్కచచ్చిపోయాడు బాగవతార్ గుటక మింగాడు ఏదేదో మాటుగా చెప్పాలనుంది మనసులో సుడులు పడ్తూన్న బావాలకి మాటలు దొరకడం లేదు

నీ పేరేమిటి? అన్నాడు సంజాయిషీ యిచ్చుకోవడానికి తయారౌతూ

మృదుల నేనే ఆర్యపుత్రా! ఇంకా నన్ను గుర్తించలేదా? విరగబడి నవ్వింది

* * * * * * * * *

రాజభూషణం జైల్లో పెట్టించిన గిరిజనులు లాయర్ యశోదరాదేవి జోక్యంతో విడుదలైనా శాంతించి ఊర్కోలేదు రాజభూషణం అసభ్య ప్రవర్తనపైనా విచారణ జరిపించాలని పట్టుబట్టారు ప్రతిపక్షాలు కూడా కొంత అలజడి చేసాయి అక్కడితో ఊర్కోకుండా తమ స్త్రీ జనం పట్ల రాజభూషణం చాలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని అందుకు క్షమాపణ చెప్పి నష్టపరిహారం చెల్లించుకోవాలని కోర్టులో కేసు పెట్టారు కొందరు గిరిజన యువకులు కోర్టు పేరు చెబితే బెంబేలెత్తిపోయే గిరిజనులు పోలీసులు ఆమడ దూరంలో ఉన్నారనగానే ఆరు మైళ్లు వెనక్కి పరుగెత్తికెళ్లే గిరిజనులు నాగరిక సమాజానికి కోర్టులకి ఆసుపత్రులకి దూరంగా తమ అడవిలో తాము బ్రతకాలనుకొన్న గిరిజనులు తామే ఎదురు తిరిగి కేసు పెట్టడం అందులోనూ రాజభూషణంపైన కేసు పెట్టడం నాగరిక సమాజానికి దిగ్భ్రమ కలిగించింది అజ్ఞానంలో మగ్గిపోతూ నూతుల్లో కప్పలా అమాయకంగా బతికేసే గిరిజనుల్లో ఇంతటి జాగృతి ఊహాతీతంగా తోచింది

అయితే రాజభూషణం అతి తెలివిగా ఈ వల్లోంచి బయటపడి అనంగ్‌ని అపరాదిగా చూపించగలిగాడు

రాజభూషణం పోన్ చెయ్యగానే పరమానందంగా అతడింటికి బయల్దేరాడు అనంగ్ మృదులని అవమానించి కసి తీర్చుకోవాలని పట్టుదలగా వుందతనికి నిజానికి మృదుల అతడికి చేసిన అపకారమేమీలేదు మృదుల తనతో పాటు గిరిజన గ్రామానికి రమ్మని ఆహ్వానించగానే అతడే ఏదేదో ఊహించుకున్నాడు ఆ ఊహలన్నీ చిందర వందరైపోయి అందమైన స్వప్నలోకానికి బదులుగా చావు దెబ్బలు ఎదురయ్యేసరికి బాదతో అవమానంతో రగిలిపోయాడు దీనికంతకీ బాద్యత మృదులదే అన్నట్లు అనిపించింది అతని మనసుకి రాజభూషణం మృదుల ఒస్తోంది అని

జరిగిన కథ– 13: దేవకి ఏదో వలలో ఇరుక్కొని ఉన్నదని మృదుల అనుమానిస్తుంది దేవకి గురించి పరిశోధిస్తున్న మహావీర్‌తో మృదులకు పరిచయ మవుతుంది ఫ్లెమింగ్ జీవిత కాలాన్ని పెంచే మందు కోసం ప్రమాద కరమైన ప్రయోగాలు చేస్తున్నాడని తెలుస్తుంది ఒక గర్భస్థ శిశువును పరీక్షించాలనే నెపంతో మృదుల తన స్నేహితురాలిని ఫ్లెమింగ్ ఆస్పత్రిలో చేరుస్తుంది మృదుల మీద మరింతగా అనుమానం పెంచుకున్న బాగవతార్ ఏండెటో ఇంట్లో వెతికి భంగపడతాడు.

చెప్పగానే అది సంభవమా అసంబవమా అని అలోచించకుండా వెంటనే బయల్దేరాడు

బ్రహ్మాండమ్మైన పార్టీ ఏర్పాటు చేసాడు రాజభూషణం అనంగ్ వస్తూనే

మృదుల వచ్చిందా? అని అడిగాడు

వస్తుందొస్తుంది రిలాక్స్! వస్తున్నానని ఫోన్ చేసింది ఈ నిముషమో మరో నిముషమో వచ్చేస్తుంది


గ్లాసులో విస్కీ పోసి అనంగ్‌కి అందిచ్చి తనూ మరో గ్లాసులో పోసుకుని అనంగ్ గ్లాస్‌కి అనించి చీర్స్ చెప్పాడు రాజభూషణం ఎ ఎ ఇద్దరూ చీర్స్ చెప్పుకుంటూండగా ఫోటో తీసాడు తనకింత ప్రత్యేక గౌరవం ఇచ్చినందు కానందించాడు అనంగ్

గిరిజన యువతి పళ్ళెంలో తినుబండారాలు వేసుకుని వాళ్ళ మధ్య కొచ్చింది ఫోటోలు తీస్తూనే ఉన్నాడు ఎ ఎ గిరిజన యువతిని చూసి ముఖం చిట్లించుకుని స్వర్గానికి పోతూ ఎల్లిని చంకన బెట్టు కెళ్ళినట్టు ఇక్కడికూ్కడా గిరిజన యువతి ఎందుకండి! అన్నాడు విసుగ్గా

అదేం మాట దొరా! నాకేం తక్కువైంది అమాంతం అతడి ఒళ్లో పడిపోయింది మెడ చుట్టూ చేతులు వేసి అతని మొహాన్ని తన మొహంమీదికొంచింది ఆ బంగిమల్లో రక రకాల ఫోటోలు తీసేసాడు ఎ ఎ గిరిజన యువతి తనమీద పడుతూండగా ఫోటోలు తీసేటప్పుడు రాజభూషణం పక్కకి తప్పుకున్నాడని గమనించలేదు అనంగ్ గిరిజన యువతి చేతుల్లోంచి తనను తన్ను తప్పించుకొనే ప్రయత్నంలో మునిగివున్నాడు ఈరకంగా గంటసేపు గడిచింది పార్టీ గిరిజన యువతితో ఉన్న అనంగ్ ఫోటోలు రక రకాల బంగిమల్లో పదికిపైగా సంపాదించగలిగాడు రాజభూషణం ఇంచుమించు అన్ని ఫోటోల్లోనూ గిరిజన యువతి అనంగ్ బారినుంచి తప్పించుకోడానికి ప్రయత్నిస్తూన్నట్టుగా వచ్చింది ఫోజు ఆమె ముఖంలో ఆ బాధ స్పష్టంగా కన్పిస్తోంది ఫోటోల్లో

అనంగ్ సహజంగా విలాస పురుషుడు అతడి కెందరో ఆడ స్నేహితులున్నారు అడవుల్లో గిరిజనులను కూడా చదువుకుని డిగ్రీలు తెచ్చుకుని ఉద్యోగాలు చేసుకుంటూన్న తనగాళ్ ఫ్రెండ్స్‌లాగే అనుకుని గదికొస్తావా? అని ధైర్యంగా అడిగేసాడు రచయితకదాని గౌరవించి పార్టీ యిచ్చిన నేరానికి నేను కూడా గిరిజనుల దెబ్బలు తినవలసి వచ్చింది అని స్టేట్‌మెంట్ యిచ్చాడు రాజభూషణం ఈలోగా శేషాచలపతి గిరిజనుల్లో గ్రామ పెద్దల్ని డబ్బుతోను కల్లుముంతలతోనూ కొనేసాడు వాళ్లల్లో ఎవరికీ అనంగ్‌మీద ప్రత్యేకమ్మైన గౌరవం సానుభూతి లేవు నిస్సంకోచంగా అనంగ్ తమ ఆడవాళ్లని అల్లరి పెట్టాడని స్టేట్‌మెంట్ ఇచ్చేసారు అనంగ్ చుట్టూ తిరిగే అతని గాళ్ ఫ్రెండ్స్‌లో ఏ ఒక్కరూ ముందుకొచ్చి అనంగ్ తప్పేమీ లేదని కోర్టులో సాక్ష్యం చెప్పలేదు

ఆ పరిస్థితుల్లో నిర్భయంగా బోనులో నిలబడి నిజం చెప్పింది మృదుల అనంగ్‌గారు మంచి టాలెంట్‌వున్న రచయిత ఆయన ఇంటీరియర్ ట్రైబల్ విలేజి నేపధ్యంగా తీసుకుని నవల రాస్తానంటే ఆయన్ని నా వెంట కనుకునూరు రమ్మని నేనే ఆహ్వానించాను ఆయన నాతోనే బస్సులో ప్రయాణం చేసి నీలంపల్లి వరకూ వచ్చారు మాలాగ గట్టాలమీద అడవి దారిలో రాలేక శోవమ్మ వెంట నడచివస్తూ కేవలం కాకతాళీయంగా జీపులో వెళ్తూన్న రాజభూషణంగారిని కలుసుకున్నారు అంతకుమించి జరిగిందాన్లో అనంగ్‌గారి ప్రమేయమేమీ లేదు నాకు బాగా తెలుసు



తన చెవులను తను నమ్మలేకపోయాడు అనంగ్ ఈ అమ్మాయిమీద దబ్బ తీయాలనే కసితో వచ్చి రాజభూషణం ట్రాప్‌లో ఇరుక్కుపోయాడు తను ఈ గుడ్డి సమాజం ఏమైనా అనుకుంటుందమోనని లెక్క పెట్టకుండా బోనులో నిలబడి తనని కాపాడడానికి సాక్ష్యం చెప్పిందీవిడ

రేపటి మహిళ

మృదుల స్వయంగా కోర్టు కొచ్చి సాక్ష్యం చెప్పగానే శోవమ్మ మరికొందరు మృదుల శిష్యులు కూడా జరిగిందేదో నిర్భయంగా నిజం చెప్పారు రాజభూషణం ఇరికించిన ఊబిలోంచి బయట పడగలిగాడు అనంగ్

చదువుకోని ఆడవాళ్ళు చదువుకున్న అమ్మలక్కలు ఒకే రకంగా విన్నావా! ఒక్కర్తే అనంగ్గాడ్ని వెంటేసుకుని అడవుల్లోకి కొండల్లోకి పడిపోయిందట సిగ్గు లేదు పైగా బోనులో నిలబడి డంకా బజాయించి మరీ చెప్పుకుంటోంది పెళ్ళి కూడా అయింది మరి అవ్వ! ఆడవల్లు కుండవలసిన లక్షణాలేనా యివి? ఎలా పాడైపోతున్నారు? వెనకటి రోజులు కావు అని ఇంకా వెనకటి రోజులే కొనసాగనందుకు బుగ్గలు నొక్కుకుని గుండెలు బాదుకున్నారు

మృదులని కలుసుకుని థేంక్స్ చెప్పాడు అనంగ్

మీరు అంత నిర్భయంగా బోనులో నిలబడి నా తరఫున సాక్ష్యం చెప్పబట్టే నేను బయట పడగలిగాను లేకపోతే నన్ను జైలుకు పంపేస రాజభూషణం తప్పుకునేవాడు మెనిమెనీ థేంక్స్ అన్నాడు

నాకు మీరు థాంక్స్ చెప్పక్కరలేదు ఈ సందర్భంలో మీరు తప్పు చెయ్యలేదని నాకు రూఢిగా తెల్సు అందుకే నిజం చెప్పాను ఒక్క విషయం అర్థం చేసుకోండి మనమంతా మధ్యతరగతి మేదావులం ఎంత కష్టపడి యేం సంపాదించినా రాజభూషణంల్లాగ శేషాచలపతిల్లాగ మారిపోలేము పై వర్గం వాళ్ళతో చేతులు కలపాలని అఱ్ఱులుచాచి బోర్లా పడ్డం కంటే కింది వర్గం వాళ్ళకి చెయ్యందించి మనలో కలుపుకోవడం మంచిది మీరూ ఆలోచించండి నవ్వుతూ చెప్పింది మృదుల

* * * * * * * * *

నేనిదెంతమాత్రం సహించను నాకు నీమీద ఉన్న అభిమానాన్ని గౌరవాన్ని నువ్వు దుర్వినియోగం చేసుకుంటున్నావు పిడికిళ్ళు బిగించి అటూ ఇటూ తిరుగుతూ నిప్పుమీద ఉప్పులా చిటపటలాడుతున్నాడు బాగవతార్

ఇప్పుడేం కొంప మునిగిందని ఇంత రెస్ట్‌లెస్‌గా అయిపోతున్నావు? శాంతంగా చిరునవ్వుతో అడిగింది మృదుల ఆ చిరునవ్వు బాగవతార్ ఇరిటేషన్‌ని మరింత ఎక్కువ చేసింది

ఇంతకంటె ఇంకా ఏం కొంప మునగాలో నా కర్థం కావడంలేదు రోడ్డుమీద బయల్దేరుతే చాలు కార్లో వెళ్తూన్నా అందరూ నన్ను చూసి నవ్వుకుంటున్నారు నన్ను వేలు పెట్టి చూపిస్తూ అదిగోరా! వాడి భార్యే ఒంటరిగా మరెవరితోనో అడవుల్లోబడి మారుమూల గ్రామాలకి ఎక్‌నిక్ కెళ్ళానని సగర్వంగా



చెప్పుకుంటోంది నిండు కోర్టులో బోనులో నిలబడి తన బోయ్ ఫ్రెండ్‌కి అనుకూలంగా సాక్ష్యం కూడా చెప్పింది అహ్హహ్హహ్హా అని నవ్వుతున్నారు నాకు తలతీసేసినట్టుగా ఉంది

మన చుట్టూ ఉన్న సమాజంలో సరికొత్త విలువల్ని రూపొందించు కొంటూ కొత్త బాటల్ని ఎర్పరుచుకుంటూ ముందుకుపోయే వాళ్ళూ ఉన్నారు తాతలనాటి బూజు పట్టిన సిద్ధాంతాలని పట్టుకు వేళ్ళాడుతూ సమాజాన్ని మరింత వెనక్కి గుంజేవాళ్ళూ ఉన్నారు మనం మూర్ఖుల మాట లక్ష్యపెట్టక్కరలేదు లక్షమంది మూర్ఖుల అరుపులకంటె పదిమంది విజ్ఞుల ఉపదేశాలు గొప్పవి మృదుల ఈ టోన్‌లో మాట్లాడినప్పుడల్లా విభ్రాంతిలో మునిగిపోతాడు బాగవతార్ తనకు అందని ఏ శిఖరాగ్రంమీదనో నిలిచి మాట్లాడుతున్నట్లు తోస్తుంది కొన్ని సార్లు గౌరవం కలుగుతుంది చాలాసార్లు బయం కలిగి అది ఇరిటేషన్‌గా మారుతుంది ఇపుడు రెండోదే జరిగింది

నీకు మీ కుటుంబం వాళ్ళకి సమాజం అంటే లక్ష్యం లేకపోవచ్చును కాని సమాజంతో సంబంధం ఉన్న కళాకారుణ్ణి నేను దాన్ని నిర్లక్ష్యం చేసి బ్రతకలేను అనంగ్‌తో కనుకనూర్ నువ్వెళ్ళినందుకే కుమిలి కుమిలి చస్తూన్నాను అది చాలదన్నట్టు కోర్టులో బోనులో నిలబడి చాటుకుంటావా నీ ఘనకార్యాలు?

ఇంతకీ నువ్వనేదేమిటి? నల్గురికీ తెలియకుండా బాహాటంగా చెప్పుకోకుండా ఏం చేసినా ఏం జరిగినా తప్పు లేదని అంతేనా! ఎప్పటిలా అల్లరిగా నవ్వింది ఎప్పట్లా ఆమె నవ్వుకి తనని తను మర్చిపోలేకపోయాడు బాగవతార్

జోక్స్ చేయకు నాకు జీవితంమీదే విరక్తి కలుగుతోంది నువ్వీ దోరణి మార్చుకోకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటాను నువ్వు మరింత స్వేచ్ఛగా స్వతంత్రంగా నీ యిష్టం వచ్చినట్టు ఊరేగొచ్చు

నవ్వు ఆపేసింది మృదుల కొన్ని నిముషాలు మౌనంగా ఉండిపోయింది అంతే మళ్ళీ ఎప్పటిలా కాంతివంతమైన నవ్వు పెదవులమీద కొచ్చేసింది బాగవతార్ మెడ చుట్టూ చేతులు వేసి గుండెమీద తల ఆనించి నువ్వు బాదపడకు నేనేమాత్రం సహించలేనిది అదే నువ్వేలా వుండమంటావో చెప్పు అలాగే ఉంటాను అంది

తన చెవులు తను నమ్మలేకపోయాడు భాగవతార్ ఎంత ఇరిటేషన్‌తో ఎంత తీవ్రంగా మాట్లాడాననుకున్నా మృదుల తన మాట వింటుందన్న నమ్మకం అతనికేకోశానా లేదు

మృదుల రెండు చేతులూ చెక్కిళ్ళ కానించుకుని నిజంగానా! అన్నాడు పట్టరాని ఆనందంతో తళుక్కున మెరుస్తున్నాయి అతని కళ్ళు అతని మొహంలో అంత వికాసం చూసి ఎన్నో రోజులైనట్లనిపించింది మృదులకి

నిజంగా నీ సంగీతంమీద ఒట్టు

ఇదేం ఒట్టు

ఎవరేనా తమ కెంతో ఇష్టమైన దానిమీద ఒట్టు పెట్టుకుంటారు అందుకని

మరో సారి తళుక్కున మెరిసాయి బాగవతార్ కళ్ళు

ఇహమీదట నువ్వు కరదీపిక సంఘసేవ అనుకుంటూ అక్కడికీ ఇక్కడికీ తిరగడం మానెయ్యాలి

మానేస్తాను

ఇంట్లో ఒక్కదానికి బోర్ కొడుతుంది నేను పాట కచ్చేరీలకి వెళ్ళినప్పుడు నువ్వు కూడా నాతో రావాలి

తప్పకుండావస్తాను

కొంచెంసేపు సందేహించి నువ్వు జీన్స్ పాంట్స్ పంజాబీడ్రెస్సులు మానేసి చీరలు కట్టుకోవాలి

అలాగే

మతిపోతోంది బాగవతార్‌కి తనేం చెప్పినా మృదుల వెంటనే ఇలా ఒప్పేసుకోవడం అతనికి సంతోషంగానూ బయంగానూ ఉంది నిజంగానేనా? అనుమానంగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు

నిజంగా నిజంగా నిజంగా

మృదులని చేతుల్లోకి ఎత్తుకుని గాలిలో గిఱ్ఱున తిప్పాడు బాగవతార్ అతని ఉత్సాహానికి పట పగాలు లేవు సినిమాకి వెళ్దామా? అడిగింది మృదుల డబ్బుకి లోటు లేకపోయినా దంపతు లిద్దరికీ ఒకేరోజు తీరిక ఉండకపోవడంవల్ల కలిసి సినిమాకి వెళ్ళే అవకాశాలు చాలా తక్కువగా వస్తాయి వాళ్ళకి

వెళ్దాం అట్నుంచి అటు ఏదేనా హోటల్‌కెళ్ళి భోంచేసివద్దాం వంట మనిషికీపూట సెలవు చాలా రోజుల తరువాత దంపతు లిద్దరూ సినిమా కెళ్ళేరు సినిమా యేమిటనే ధ్యాస ఇద్దర్లో ఎవరికీ లేదు చిరు చీకట్లో మెత్తని సోఫాల్లో ఎ సి హాల్లో ఒకరి చెయ్యి ఒకరు పట్టుకుని దగ్గిర దగ్గిరగా కూర్చోవడంలోనే థ్రిల్ ఇద్దరికీ తెరమీద సినిమా జరుగుతూన్నంతసేపూ ఏదేదో వ్యాఖ్యానాలు చేస్తూ తను నవ్వుతూ బాగవతార్‌ని నవ్విస్తూనే వుంది మృదుల స్వర్గపు అంచుల్లో తేలిపోతున్నాడతడు పెద్ద జరీ బోర్డరున్న వెంకటగిరి చీర కట్టుకుని చిన్న జడ వేసుకుని బొట్టూ కాటుకా పెట్టుకున్న మృదులని ఎంత చూసినా తనివితీరటం లేదతనికి సినిమా అయిపోయాక ఇద్దరూ హోటల్ సిద్ధార్థలో డిన్నర్ తీసుకున్నారు

ఐస్‌క్రీమ్ తింటే నాకు గొంతు పోతుంది అంటూ స్పూన్‌తో బాగవతార్‌కి తన ప్లేట్‌లో ఐస్‌క్రీమ్ కూడా తినిపించసాగింది నవ్వేడు బాగవతార్ ఎందుకంటే ఎవరు ఎప్పుడు ఐస్‌క్రీమ్ సర్వ్ చేసినా నా గొంతు పోతుంది అనడం మానడు బాగవతార్ తను గొప్ప సంగీత విద్వాంసుణ్ణి అనే విషయం ఎప్పటికప్పుడు తన చుట్టుపక్కల వాళ్ళకి గుర్తు చేయకపోతే తోచదు ఆరోజు మాత్రం మృదుల తినిపిస్తూన్న ఐస్‌క్రీమ్ ఒద్దనకుండా తినేసాడు ఆనందతరంగాల్లో తేలిపోతూ ఇంటికొచ్చారు దంపతులు

ఈ వెంకటగిరి జరీ చీర ఇలాగే ఉంచుకోనా? నీకు చాలా ఇష్టంకదా? నేను చీరలో ఉంటే కొంటెగా అడిగింది మృదుల బెడ్‌రూమ్‌లో

అమ్మా! ఆశ దీనిపసైపోయింది ఇప్పుడిహ చీరా వొద్దు నీ నైటీ వొద్దు

మృదుల ఒంటిమీద చీర లాగేసాడు చిలిపిగా ఎయ్ ఎయ్ అని అడ్డు పడుతూన్నట్టు నటిస్తూనే అతనికి సహకరించింది ఒంటిమీది బట్టలు ఒక్కొక్కటీ తొలిగిపోతూంటే అబ్బా! నాకు సిగ్గేస్తోంది అంటూ అతణ్ణి హత్తుకుపోయింది ఆ బరువుకి ఆమెతో సహా డబుల్‌కాట్‌మీదకి ఒరిగిపోయాడు

* * * * * * * * * * *

తెల్లవారురూమున లేచి సంగీతసాధన చేసుకోవడం బాగవతార్‌కి అలవాటు ఎప్పుడో తప్ప ప్రొద్దెక్కి లేవడు ఆరోజు అతను కళ్ళు తెరిచేసరికి ఉదయం తొమ్మిది దాటింది లేవగానే గడియారం వైపు చూడలేదు బాగవతార్ ట్విన్ బెడ్ వైపు చూసేడు మృదుల లేదక్కడ బెడ్‌రూమ్ అద్దాల కిటికీల తలుపులకి మందమైన తెరలున్నా పైనున్న వెంటిలేటర్స్‌లోంచి సూర్య కిరణాలు లోపల్నించి చొచ్చుకు రావడానికి ప్రయత్నిస్తున్నాయి

అప్పుడు గడియారం చూసి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని మంచం మించి లేచాడు కాలం అంత తొందరగా పరిగెత్తడం అతనికి నచ్చలేదు పేస్టు బ్రష్ మీద వేసుకుని రతిసుఖసారే – గతమఎసారే మదన మనోహర వేషం అని లో గొంతుతో హమ్ చేసుకుంటూ ఎటాచ్డ్‌బాత్రూమ్‌లో కాలకృత్యాలు తీర్చుకుని మృదులా! కాఫీ అన్నాడు హుషారుగా ఈ రోజు నుంచీ సరికొత్త జీవితం ప్రారంభం కాబోతోంది తనకు

వంటమనిషి కాఫీ కప్పుతో ప్రత్యక్షమైంది అతని ఎదుట బాగవతార్ ఉత్సాహ పొంగుల మీద చన్నీళ్ళు జల్లినట్టైంది అప్పుడే మృదులమీద చిరాకు పడ్డానికి మనసు రాక కాపీ కప్పందుకొని అమ్మగారేం చేస్తున్నారు? అన్నాడు

ఇంట్లో లేరు తాపీగా చెప్పింది


భరించలేక పోయాడు బాగవతార్ నిన్న సాయంత్రమే అన్ని వాగ్దానాలు చేసి అన్ని ఒట్లు పెట్టి నిద్రలేవకుండానే బయలు దేరుతుందా! చేతిలో కాఫీకప్పు విసురుగా గోడకేసి కొట్టాడు

ఈమృదులని మళ్ళీ ఇంట్లో అడుగు పెట్టనివ్వను పుట్టింటికి పంపేస్తాను విడాకులిచ్చేస్తాను

ఈదేశంలో సగటు మగవాడికి పరంపరంగా అలవాటైన బెదిరింపులన్నీ వల్లించేసాడు

అతడు బెదిరింపులన్నీ సొంతంగా విన్నాక అతడి చేతికి కవరందించింది వంట మనిషి కవరు మీద రాసి ఉన్న తన పేరు చూస్తూనే అది మృదుల చేతిరాతని గుర్తు పట్టాడు అతని ఎడమకన్నదిరింది గుండె ప్రళయం రాబోయే ముందు ఉఱుముల్లా కొట్టుకోసాగింది కవరు పట్టుకున్న చెయ్యి వొణికింది

మృదులతో ఇన్నాళ్ళ సాహచర్యం ఆఉత్తరంలో ఏమిరాసుందో మనసు



చెప్తోంది ఉత్తరం చింపడానికి బయంగా ఉంది ఏముందో తెలుసుకుని వెంటనే ఏదో ఒకటి చెయ్యమని మనసు తొందరపెడ్తోంది కవరు చింపాడు

నా బుద్ధావతారం

నీకు ఎన్నో ఎన్నెన్నో వెరీవెరీ కిసెస్ – గుండె గతి తప్పింది బాగవతార్‌కి కొన్ని నిముషాలు ఉత్తరం వైపు చూపులు తిప్పలేక పోయాడు చదవకతప్పదుకదా!

ఎంత మంచి వాడివి నీవు నా కోసం – నా మీది ప్రేమతో –నన్ను ఒదులుకోలేక – నీకేమాత్రం ఇష్టం లేనివి ఎన్నెన్నో భరించావు నేనేం చేసినా సహించావు ఇదంతా నేనర్థం చేసుకోలేదని అనుకోకు నిజంగానేను చెప్తున్నాను నిన్ను నేను నిజంగానే ప్రేమించాను ఇంకా ప్రేమిస్తూనే ఉన్నాను నిన్ను ఒదిలి వెళ్ళడం నాకిష్టం లేదు అది నీకూ ఇష్టం ఉండదని నాకు తెలుసు కాని నువ్వన్నట్టు ఎలాస్టిక్ లిమిట్ దాటి పోయింది కన్నీళ్ళు నాకలవాటు లేదు కాని లేకపోతే కన్నీళ్ళతో విడిపోతున్నాను అని రాసేదాన్ని బావురుమని ఏడ్చేసి కళ్ళు తుడిచేసుకొని గుండె బరువు దింపేసుకో గలిగిన వాళ్ళు ఎంత అదృష్టవంతులు? కన్నీళ్ళకి ఏమాత్రం లొంగని మొండి మనసు అనుభవించే రంపపు కోత ఎవరూహించగలరు?

రేపటి మహిళ

నాకెంత కష్టంగా ఉన్నా – నీ కెంత ఇష్టం లేకపోయినా ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదు నాకు చిన్న చిన్న కష్టాలు– మనసా పాలు – లక్ష్య పెట్టే తత్వం కాదు నాది అయినా నాకారణంగా మరొకరు బాద పడుతూంటే చూస సహించలేను నువ్వు మనసులో దారుణంగా నలిగిపోతూ నామీద ప్రేమతో అంతా సహిస్తున్నావు అంతేకాని భార్యా భర్తల్లో ఎవరి వ్యక్తిత్వం వాళ్లది వాళ్ళు లైప్ పార్ట్నర్స్ పరస్పరం గౌరవించుకుంటూ చేతనైతే సహకరించుకుంటూ సహజీవనం సాగించాలే కాని ఒకరిని మరొకరు డామినేట్ చెయ్య కూడదు ఆ అవసరం లేదు అని గ్రహించలేక పోయావు ఈరకమైన ఆలోచనాదోరణిలోకి నీ మనసు రావడం లేదు నువ్వేకాదు ఈదేశంలోని ఎ సగటు మగవాడు అలా ఆలోచించడు మగవాళ్ళేకాదు ఆడవాళ్ళూ అలా ఆలోచించరు భర్త కాకి తెల్లగా వుందీ అంటె మనసు తప్పని తెలిసినా ఎ మాత్రం ఖండించకుండా ఔనండీ! వలే తెల్లగా వుంది అని ఒప్పేసుకుని భర్త మాట జవదాటని ఉత్తమ ఇల్లాలని పేరు తెచ్చేసుకుంటరు ఒకవేళ నా బోటి వాళ్ళెవరైనా స్వతంత్రంగా ఆలోచించబోతే తరతరాలుగా భార్యలని డామినేట్ చెయ్యడానికి అలవాటుపడ్డ మగవాళ్ళు సహించలేరు మగవాళ్ళే కాదు ఈ పురుషనిర్మిత సమాజంలో ఉన్న – భూమ్మీద పడ్డ మరుక్షణం నుంచీ బ్రెయిన్ వాష్ చెయ్యబడ్డ ఆడవాళ్ళు సహాతం సహించలేరు చూశావా! ఎంతగయ్యాళిదో? మొగుడి మాట ఖాతరు చెయ్యదు అని వాళ్ళే బుగ్గలు నొక్కుకుంటారు

నాకు తెలుసు తప్పకుండా స్త్రీ తన స్వతంత్ర వ్యక్తిత్వంతో నిలిచే రోజు వస్తుంది అప్పటి వంకూ మాలాగ ముందునడిచే వాళ్ళకి ఎదురు దెబ్బలు తప్పవు ఈ నాడు స్త్రీ విద్య అత్యంత సహజమై పోయింది సమాజంలో బాల్య వివాహాలు అనాగరికమని అందరూ ఒప్పుకుంటున్నారు వితంతు వివాహాలని – కులాంతర వివాహాలని అభినందిస్తున్నారు ఈ మార్పులన్నీ ఒక్క రోజులో రాలేదు ఈ మార్పులకు కారణ మైన ఎందరో ఎన్నెన్నో ఆటు పోటులు ఎదుర్కొన్నాక – ఎన్నెన్నో సంఘర్షణలు చెలరేగేక– ఇన్నేళ్ళకి ఇవి అత్యంత సహజమైన ఆచారాలుగా సమాజంలో స్థిరపడి పోయాయి ఇప్పటి వరకూ వచ్చిన మార్పులు భౌతికమైనవి మేం తేవాలనుకుంటున్న మార్పు మానసికమైనది ఇది రావడానికి ఎంతకాలం పట్టినా పరవాలేదు నేను నా వారసులూ దీనికోసం ప్రయత్నిస్తూనే వుంటాం

చెప్పానుకదూ! నాకారణంగా మరొకరు బాదపడితే నేను సహించలేను నువ్వెంత క్షోభిస్తున్నావో అర్థం చేసుకున్నాను పాపం నీ అంతట నువ్వు నన్ను వెళ్ళి పొమ్మనలేవు అందుకే నీకోసం నేనే వెళ్ళిపోతున్నాను ఇప్పుడిహ ఎవ్వరూ నీవేపు వేలు చూపించి నవ్వరు నువ్వు సిగ్గుతో తలదించుకోక్కరలేదు అపరాధం చేసిన భార్యని (అపరాదమా?) శిక్షించి ఇంట్లోంచి తరిమేసిన భర్తగా సగర్వంగా రొమ్ము విరుచుకుని తిరగొచ్చు అప్‌కోర్స్ అప్పుడు నీ గౌరవం ఎంత పెరుగుతుందో నేనూహించలేను ఇలాంటి విలువలు నాకర్థం కావు

నిన్న నీకు బోల్డు అబద్ధాలు చెప్పాను ఐయామ్ సారీ! వెళ్తూ వెళ్తూ ఒకతియ్యని అనుభూతి వీడ్కోలు కానుకగా తీసుకు పోదామనుకున్నాను

కోపం తెచ్చుకోవు కదూ!

నువ్వు నాకు ప్రెజెంట్ చేసిన ఎంగేజ్‌మెంట్ రింగ్ నీడ్రాయర్‌లో పెట్టాను మరో బుద్ధి మంతురాలైన ఎల్లని పెళ్ళి చేసుకుంటూన్నప్పుడు ఆమెకి నా బహుమానంగా ఇయ్యి నీ క్కోపం వచ్చినా ఇక్కడ చలం రాసిన మాటలు చెప్పాలని ఉంది భర్త హోదాలో ఉన్న మగవాడు భార్య ఎదురు తిరిగి సమాదానం చెప్తే సహించ లేక తన శక్తి యుక్తులన్నీ ప్రయోగించి ఆమెని తన నీడగా మార్చేసుకుంటాడు చివరికి ఆ నీడతో జీవించలేక స్వతంత్ర వ్యక్తిత్వం గల మరో ఆడదానికోసం వెంపర్లాడతాడు ఎంతనిజం? ఈ మాటలు

నేను మరో వ్యక్తి దగ్గిర కెళ్ళబోతున్నానని చెప్పాను గుర్తుందా? ఆవిడ లాయర్ యశోదరాదేవి ఇహముందు ఆవిడతోనే వుంటాను బొంబాయిలో జన్మజన్మలకి నీ కోసమే ఎదురు చూస్తుంటానని అనలేను కనీసం ఈ జన్మంతా అయినా నిన్నే తలుచుకుంటూంటానని చెప్పలేను జీవితంలో నాది రొమాంటిక్ అవుట్‌లుక్ కాదు


చివరగా ఒకకోరిక ముందు ముందు మనమెప్పుడైనా కలుసుకుంటే మామూలుగా స్నేహితుల్లా మాట్లాడుకుందాం శత్రువుల్లా మొహాలు తిప్పుకుని వెళ్ళి పోవద్దు ఈ మాట మర్చిపోవుగా? ఎమాత్రం సొంత ఆలోచన అన్నది లేకుండా నువ్వేం చెప్తే అది వినేసే ఆడపిల్ల నీకు భార్యగా దొరికి నీ జీవితం ఆనందమయం (?) కావాలని కోరుకుంటూ

నీ

మృదుల

(ఇంకా ఉంది)

గడుసులోకం —బాబు



[illegible] కారంగా ఉంటుంది



ఉండకూడదుమరి. కాని ఒకే ఒక జార్‌గల మిక్సర్‌లో చేస్తే అలాగే ఉంటుంది.

ఈ సంగతి తెలిసి ఉండే, గోపి కంపెనీలోని మేము లిక్విడైజింగ్, వెట్ గ్రైండింగ్ డ్రై గ్రైండింగ్ వంటి వేరు వేరు పనులకుగాను మూడు విడి విడి జార్‌లు సమకూర్చాము దీనివల్ల వివిధ ఆహారపదార్థాల రుచులు కలిసిపోకుండా ఉంటుంది. అంతేకాకుండా, ఒకే జార్‌లోని బ్లేడ్‌లతో అన్ని పనులు సరిపెట్టుకునే బదులు, విడి విడి జార్‌లను ఉపయోగిస్తే మరింత సులువుగా ఉంటుంది.


100% సురక్షితమైనది, షాక్‌ప్రూఫ్


మీరు తడిచేతులతో పనిచేసినా కూడా గోపి, పూర్తిగా సురక్షితమైనది, షాక్‌ప్రూఫ్ ఎంతో సులువుగా, అనువుగా పనిచేయించవచ్చును ఒక్క మాటలో చెప్పాలంటే, గోపి కిచెన్ మెషీన్‌ని గృహిణుల భద్రతని, సులువుని ముఖ్యంగా దృష్టిలో పెట్టుకుని రూపకల్పనచేసి, తయారుచేశారు.

సాఫీగా పనిచేసేందుకు అత్యంత దృఢమైన మోటారు

ప్రాథమిక మెషీన్‌ని వీలైనంత ఎక్కువ దృఢంగా ఉండే మోటారుతోను, కూలింగ్ వ్యవస్థతోను డిజైన్ చేశారు. దీనివల్ల అది, అనేక అటాచ్‌మెంట్‌ల లోడ్‌ని, యితర ఒత్తిడులను బాగా తట్టుకుని, పనిచేస్తుంది.

మరింత అధునాతన జీవన శైలిగల గృహిణులకుగాను, కావాలనుకుంటేనే తనుకునేందుకు, మేము అనేక రకాల అటాచ్‌మెంట్‌లను సమకూరుస్తున్నాం. ఉదాహరణకు: సెంట్రిఫ్యూగల్ జ్యూసర్, సిట్రస్ జ్యూసర్, మీట్ మిక్సర్, గోధుమ పిండి కలిపే "అటా నెడర్", గ్రైండింగ్ మిల్ కూడా ఆ విధంగా ఒకే మెషీన్, అనేక మెషీన్‌ల పనులు నిర్వహిస్తుంది.





మీరు ఒకసారి మా మెషీన్‌ని కొన్నారంటే, గోపి కంపెనీకి చెందిన మేము, అది నిత్యం చక్కగా పనిచేస్తు ఉండేలా చూడటం మా విధిగా భావిస్తాం. అందుచేతనే మేము జీవితకాల సర్వీస్‌ని సమకూరుస్తున్నాము.

GOPI
Kitchen Machine

యే దునియా హై జీ

పాలడుగు వెంకటేశ్వరరావు

అర్ధరాత్రి దాటి చాలా సేపయింది

ఆకాశం నిండా నల్లటి బండ కొండల్లాగా కారు మేఘాలు క్రమ్ముకుని వచ్చాయ్ ఈదురు గాలి వీచ సాగింది హోరున మోత పెడ్తూ వకటే చలి!

గౌలిగూడ ఎలయిటింగ్ స్టేజి లోకి డిస్ట్రిక్టు బస్సులు వకటొకటే రాసాగేయ్ వాటిల్లో నుండి స్త్రీలు ఎల్లలు వృద్ధులు యువకులు యువతులు – సూట్కేసులు బ్రీఫ్ కేసులు ట్రంకు పెట్టిలు హోల్డాల్లు చక్కపెట్టిలు గోతాలు చేతి సంచులు పట్టుకుని దిగుతున్నారు కంగారుగా ఎక్కేటప్పుడూ కంగారే దిగేటప్పుడు కూడా అదే వరస!

ఈ క్షణాన్నో మరుక్షణంలోనో ఆకాశం బ్రద్దలయి కుండపోతగా వర్షం గట్టిగా కురిసేటట్టు వుంది బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కేంద్రస్థానం మచిలీపట్నం దగ్గర్లో నిలిచి వుందని అంత క్రితం రోజు సాయంత్రం రేడియో మరీ మరీ చెప్పింది ఎట్నుంచి ఎన్ని హెచ్చరికలు వచ్చినా మన దారి మనదే!

రిక్షా!

ఆటో

టాక్సి

వస్తావా?

కహాఁ జానా సాబ్?

మెహదీపట్నం

నహీ ఆతే సాబ్

క్యా వానా బోలో దేదేంగే హమ్ జరూర్ ఔర్ జల్దీ జానాహయ్

క్యా తీస్ రుపయే దేతే?

నయ్ నయ్ – వంటి పలకరింపులతో బేరసారాలతో ఆ ప్రదేశం నిండిపోతూ వుంది తెలుగూ వుర్దూలు బలవంతపు కాపురం చేస్తున్న వైనం అది!

అవసరం వున్న వాళ్ళు అడిగినంతా ఇచ్చి ఎక్కుతున్నారు వెళ్ళి పోతున్నారు వక పోలీస్ జీప్ జర్రున వచ్చి ఆగింది! ఇన్స్పెక్టర్ నలుగురు కాన్స్టేబుల్స్ దిగారు గబగబా ఎలయిటింగ్ ప్లాట్ ఫాం వద్దకు వచ్చి ఎవరి కోసమో చూడ సాగారు

చీరాల బస్ వచ్చిందా? ఇన్స్పెక్టర్ అడుగుతున్నాడు మేస్త్రీల్ని

నయ్ సాబ్ వకతను చెప్పాడు వచ్చేటయిమయింది సాబ్

అప్పుడే బాపట్ల నుంచి బస్సు వచ్చి ఆగింది అందులో నుండి వక బ్రీఫ్ కేసు పట్టుకుని బాబ్డ్ హెయిర్ గాగుల్సు తో వున్న వక ఇరవయి సంవత్సరాల నవ యువతి దిగింది స్లీవ్ లెస్ జాకెట్! భుజానికి వ్రేలాడుతున్న హేండ్‌బాగ్ ఇన్స్పెక్టర్నీ కాన్స్టేబుల్సునీ వోరకంట గమనిస్తూ అదేం పట్టనట్టుగా ఆమె గేటు దగ్గరకు సాగి పోయింది చలాకీగా పమిట స్థానభ్రంశం చెందినా గమనింపు లేదు

ఆటో! మృదు మధుర స్వరంతో ఎల్చింది ఆ యువతి

ఆటో వాళ్ళు ఆమె చుట్టూ గుమికూడారు

ఎక్కడికి వెళ్ళాలి మేమ్ సాబ్?

జూబ్లీ హాల్స్! చలేంగే క్యా?

నయ్ ఆతే

నీకు ఎం కావాలో అడుగ అర్జంట్‌గా వెళ్ళాలి ప్లీజ్

పచాస్ రుపయా దేతే – గుబురు మీసాల ఎర్ర మిడిగుడ్ల జేబు జట్టుతను అడిగాడు

చలో అంది ఆమె కదలికలలో విలాస విన్యాసం వుంది పరువం వుంది హొయలొలకబోస్తూ ఆమె ఎక్కి కూర్చుంది బ్రీఫ్ కేసుని జాగ్రత్తగా తన ప్రక్కన పెట్టుకుంది

హేండ్ బాగ్ను ఎడం చేత్తో తడుముకుని తృప్తిగా నిట్టూర్చింది దూరాన్నుంచే అంత వరకూ గమనిస్తూ నిల్చున్న ఇన్స్పెక్టర్కి ఎదో అన్పించగా అటు వయిపు గబగబా నాలుగడుగులు వేసాడు

ఎప్పీ రూపేస్! ఎప్పీ దేతే మేం సాబ్? అనుమానంగా అడిగాడు జేబు జట్టు బయ్

దే తే చలో ఆమె తొందర పెట్టింది కయ్‌కూ దేర్?

నయ్ మేం సాబ్ ఉతరో హం నయ్ ఆతే అన్నాడు ఆటో వాలా

క్యోం?! ఎప్పీకి అయితే వస్తానని నువ్వే అంటివి గదా?

అంటిగానీ ఏక్ సౌరుపయే దేనా పడ్తా! అటు బోయే సడక్ ఖరాబుగుందంటున్నర్

క్యా?!

ఔ మల్ల! ఏక్ సౌరుపయే ఇస్తే పస్త లేకుంటే రాను దిగి పొండ్రి ములాజ్ లేదు

సర్లే ఇస్తా పద

అచ్ఛీ బాత్ హై మేంసాబ్ – వుషారుగా అని ఆక్సిలరేటర్ తొక్కాడు


ఆటో డుర్ మని శబ్దం చేస్తూ స్టార్టయింది ఇన్స్పెక్టర్ సమీపించేలోగానే ఆటో పది అడుగులు సాగిపోయింది ఆటో నంబర్ని నోటు చేసుకుంటూ వుండగా – సార్ చీరాల బస్సు కోదాడ్ దగ్గర చెడిపోతే పాసింజర్లని వేరే బస్సులలో ఎక్కించి పంపించిండంట – కానిస్టేబుల్ వచ్చి అన్నాడు

పెద్దగా వురిమి ప్రళయార్భటులలో దగ్గరలో ఎడుగు పడింది కరంటు పోయి గాడాంధకార మయమయింది కుండ పోతగా వర్షం కురవ సాగింది అభిమన్యుడి బాణం లాగ ఆటో దూసుకు పోతూ వుంది

మేం సాబ్! ఎడ నుండి వస్తున్రు? ఆటో డ్రయివర్ పలకరించాడు వుబుసుపోకకి అతన్ని వూరికే మవునంగా వుండే రకంగ అన్పించటం లేదు

నీకెందుకు? సూటిగానె ప్రశ్నించింది ఆమె కత్తితో కోసినట్టు

వూరికె అడిగిన అందమయిన ఆడ ఎల్లలు! వయసులో వున్రు! తోడు లేదు! వంటరిగా రాత్రి పూట బస్సు దిగి అర్జంటుగా పరుగెత్తిస్తున్రు! అందుకని తోచక ఎదో వూరికె అడిగిన ఎమనుకోకుండ్రి ఎం లేదు నిద్ర వస్తుంది నిద్ర నాపుకోవటానికి ఎవో మాటలు అంతే మేం సాబ్ అన్నాడు సముదాయింపుగా



అట్లా అయితే నీ గురించి చెప్పు వింటాను అంది గడుసుగా'అతను చెప్పాడు

ఆమె వింటున్నట్లు నటించింది కాని ఆలోచనలు అక్కడ లేవు మనస్సు ఎక్కడెక్కడో తిరుగుతూ వుంది

ఆటో డ్రయివర్ గాధ ఈ ప్రకారం వుంది

అతని పేరు కిషన్‌రావు. తెలిసిన వాళ్ళు కిషన్ అంటారు. తలిదండ్రాదులయితే కిష్టయ్యా అంటారు. రవుడీ షీట్లో కిషన్‌రావ్ వురాఫ్ క్రిష్ణయ్యా అని రాస్కున్నారు.

'ఎవరెట్ల పిల్చినా పలుకుత. పేరులో ఏముంది? అసలు మనిషిని నేనే గద మల్ల!"

'అవును.' నవ్వింది ఆమె.

అతని తండ్రిది పెద్ద సంసారం. పేదరికంలో పెరిగాడు. చదువు వంట బట్టలేదు. తిరిగి తిరిగి కొన్నాళ్ళు వర్కుషాపులో పని నేర్చుకున్నాడు చివరికి ఆటో డ్రయివరయ్యాడు. వయస్సు రాగానే పెళ్ళి చేసారు. ఆరేళ్ళుగ కాపురం చేసాడు. ఆరుగురు పిల్లలు పుట్కుకు వచ్చారు.

'ఛా నీ యవ్వ! దునియాలో కల్లా హిందూస్తాన్‌లోనే ఈపుటకలు ఎక్వ! పుట్టుకుని రాంగానే – అమ్మా బువ్వ! అయ్యా బువ్వ! సత్యెం

వస్తున్ మేంసాబ్. అయిదు వేళ్ళూ అందర్కీ రోజూ నోట్లోకి పోయేతలికి నా తల ప్రాణం తోకలోకి వస్తుందనుకోండి'

'అవును మరి! రోజులు మండి పోతున్నాయి గద!

'గంతేనా మరి?! అయిద్వలికి బట్టలు, చదువులు రోగాలు, రొష్టులూ నా మొకానాయే. వసరం లెక్కన గిట్ల నేను గావట్టి, నూర్ల సంసారాన్ని ఈడ్చు కొస్తున్నగాని, వక్క ముక్క సదూనేసి అయితెప్పుడో దేశాల్పట్టి పొయ్యేవాడు. నిజం నమ్మండి మేంసాబ్!'

ఆమె ఫక్కీ ఫక్కీ నవ్వింది.


'కిష్టయ్యా. నీ మాటలు చిత్రంగా వున్నయ్ అంది సానుభూతిని వ్యక్తం చేస్తూ.

'చిత్రమే మరి చిత్రం గాదా మేంసాబ్! గీ దునియా మొత్తం గొప్ప ఇచిత్రం మరి!' వున్నట్లుండి కరంటు వచ్చింది. దీపాలు వెలిగాయ్. నగరానికి కళ వచ్చింది.

ఇదేమిటి? డ్రయివర్ జూబ్లీ హిల్స్ అంటే మెహిదీపట్నం తీసుకొచ్చావ్? అంది ఆమె పరిసరాన్ని గమనించి

ఆ రోడ్ రిపేర్లల్ల వుంది ఇటుగా పోదాం ఎట్లయితేనే మయింది? నువ్వు నా కిచ్చేది నూర్రూపాలే గద మల్ల! ఎక్కువివ్వవుగ!


బొమ్మ సజీవంగా మాట్లాడుతున్నప్పుడు
అది ఆప్టానికా అయితీరాలి
OPTONICA
COLOUR TELEVISION
Tru-Life Vision



– ఒక్క ఆప్టానికాతోనే

ఆప్టానికా యొక్క నవతరానికి చెందిన జపాన్ సాంకేతిక విజ్ఞానం
మీకోసం అందిస్తుంది ట్రూ లైఫ్ విజన్—సజీవ సాక్షాత్కారం దీనిలో
ట్యూనింగ్‌లో అధునాతనమైన తీరుకోసం సూపర్ మైక్రోచిప్,
కలర్ మరియు కాంట్రాస్టులకోసం సూపర్ సెన్సిటివ్ ఆటో ట్రాకింగ్
వున్నాయి వీటితోపాటు మీ అధీనంలో ఇంకా మరెన్నో విశిష్టతలు

Manufactured by KALYANI SHARP INDIA LTD

'అవుననుకో' అంటూ ఆమె హాండ్ బాగ్ తెరిచి. అందులోంచి వక నల్లని వస్తువు తీసి చేతిలో పట్టుకుంది హాండ్ బాగ్ జిప్ మూసేసి బుజాన్కి తగిలించుకుంది

కరంట్ మళ్ళీ పోయింది దీపాలూ పోయేయ్ గాఢాంధకారం

ఆటో రోడ్డు ప్రక్కకి వెళ్ళి ఆగిపోయింది సర్రున

మేం సాబ్! జర దిగు తారా? సీట్లో కూర్చునే డిమాండ్ చేసాడు కిష్టయ్యా

ఎమయిందీ? కిష్టయ్యా ఆటో ఎందు కాపావ్?

జర మీరు ఈడ దిగి పోయి ఆ సూట్కేసిచ్చి పొండ్రి పిల్లలు గలవాడ్ని గద కాదంటే జాగ్రత్త మల్ల! రేపూ మర్డరూ కావాల్నంటే ఎదురు తిరగండ్రి నేను మంచోన్ని గనక అంతలో వదిలి పెట్టున్న! నేనసలే పచ్చి నెత్తురు తాగే రౌడీని గుండాని ఇగో ఈ పేష్కత్తితో ఇప్పటికి పది కూనీలు చేసి తప్పించుక తిర్గుతున్న! తొందరగా పని కానీండ్రి మరి

జూ బ్లీ హిల్స్కి

ఇక్కడికి దగ్గరే దిగుండ్రి మల్ల జల్దీ! ఆ బ్రీఫ్ కేసు ఆడీ వదిలెయ్యండ్రి తొందర పెట్టాడు ఆమె నవ్వింది

అట్లనా? కిష్టయ్యా జరా ఇటు చూడు నా చేతిలో ప్రేలటాన్కి సిద్ధంగా వున్న ఈ వస్తువు ప్రాణాల్దీసే ఆటో మాటిక్ ఎస్టల్! నీ దుర్మార్గానికి ఈ పాటికే ఒక గుండు నీ గుండెల్లోకి దూసుకుని పోయి వుండాల్సింది ఎల్లలు గలవాడవని వదిలేస్తున్నాను అంటూ ట్రిగ్గర్ నొక్కింది ఎస్టల్ నిప్పులు గ్రక్కింది ఆటో గజగజ వూగింది వూగి పోయింది. 'ఫాట్' మన్న ప్రేలుడుకు 'మీటర్' బ్రద్దలయి తునాతునకలయ్యింది కిష్టయ్య చెవులు అదిరి కిష్టయ్య గజగజ లాడాడు అతని వీపుకి ఆనించిన ఎస్టల్ కఠినంగా వుంది

మన్నించండి మేం సాబ్ బుద్ధి గడ్డి దిని గట్ల వొర్లిన ఇంకా ఆపండ్రి పోతున్న అని ఆటో స్టార్టు చేసాడు ముందుకు దూకించాడు ఆమె డైరక్షన్లు ఇచ్చింది

జూ బ్లీ వాల్స్ చివ్వర్న పాడుబడిన బంగళా ముందు ఆగింది ఆటో

ఆమె ఆటో దిగి పెన్ టార్చ్ వేసింది పర్సులోంచి రెండు పచ్చ నోట్లు తీసి అతని చేత బెట్టింది

మిస్టర్! నూరడిగావ్! రెండు నూర్లిస్తున్నా ఎల్లలు గలవాడివని దుర్మార్గానికి పోక మంచిగా బ్రతుకు అంది ఈ సంగతి ఎవరికీ చెప్పక నీకేఎగ్గు చేటు అంది అతను తలూపాడు

సలాం మేం సాబ్ వినయంగా సెల్యూట్ కొట్టాడు

ఆమె బ్రీఫ్ కేసు చేత బట్టుకొని బంగళా వయిపు నడిచి పోయింది చకచకా

ఆటో వెనుదిరిగి రివ్వున వూళ్ళోకి దూసుకు పోయింది జరిగిందంతా వక అజీబ్ కల లాగా అన్పించింది కిష్టయ్య వురఫ్ కిషన్‌రావ్‌కి వళ్ళంతా చమటలు సర్రున వచ్చి బార్ ప్రక్కన ఆటో ఆగింది కరంటు వచ్చింది బార్ బయట దీపాలు అందంగా వుజ్వలంగా ప్రకాశిస్తున్నయ్ అటు ఇటు చూడకుండా కిష్టయ్య బార్‌లోకి దూరాడు నాల్గు పెగ్గులు విస్కీ పరోటా చికెన్ మసాలా పట్టించాడు నూర్రూపాయలు వుద్ధరగా చేతికి వచ్చిన ఆనందం! జేబులో వున్న నోట్లు మారేవరకూ మనసు నిలువదు గద!

అటుగా వెళ్తున్న పోలీస్ జీప్ ఆగింది ఇన్స్‌పెక్టర్ జీపు దిగి – ఆగి వున్న ఆ ఆటో నంబర్‌తో తను కాగితం మీద రాసుకున్న నంబర్‌ని పోల్చి చూసుకున్నాడు


గబగబా బార్‌లో పల్కి నడిచాడు అతన్ని చూడగానే కౌంటర్ దగ్గిర మనిషి మొహం విప్పారింది నమస్కారం! రండి సార్ మీ గురించే పోన్ చేద్దామనుకుంటున్నాను! అన్నాడు బార్ యజమాని ఆనందంగా ఎమిటి ఎమయింది? అని అడిగాడు ఇన్స్పెక్టర్ చిరునవ్వు నవ్వుతూ

వంద రూపాయల కౌంటర్ పీట్ నోట్ సార్ వకడు మార్చబోయాడు ఇప్పుడే

ఎక్కడ వాడు? ఇన్స్‌పెక్టర్ కళ్ళు మెరిసాయ్

ఇడుగో సార్ ఇతనే ఇచ్చాడు అని కిష్టయ్యాని చూపించాడు బార్ బాస్ మరుక్షణం కిష్టయ్య వీపు మీద లాఠీ నాట్యం చేసింది నాకు తెలీద్సార్ ఎల్లలు గలవాడ్ని 'పేర్ క్రింద ఇంత క్రితమే మేంసాబ్ ఇచ్చింది లబలబలాడాడు. కిష్టయ్యా కిష్టయ్యాని తీసుకుని వెళ్ళి వూరి బయట జూ బ్లీ హిల్స్ అవతల వున్న ఆ పాడుబడిన బంగళాని చుట్టుముట్టారు సాయుధ పోలీసులు రాత్రికి రాత్రే తుపాను వర్షంలో నే

మేంసాబ్‌తో పాటు గ్యాంగంతా చిక్కింది కొన్ని పెట్టెల నిండా దొంగ నోట్లూ వాట్ని అచ్చు వేసే యంత్రాలూ అచ్చు నిపుణులూ – ఆ తర్వాత రోజునే చీరాలలో పట్టుబడ్డారు ☐





నూతన యవ్వనం పొందండి! సంతాన సంతులు కండి చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు

"క్యాంపులు": ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం నుండి సాయంత్రం 6-30 గం వరకు, ప్రతి నెల 1 మరియు 16 తేదిలలో 'రాజమండ్రి' హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం నుండి రాత్రి 9 గం వరకు.

డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,

పార్కురోడ్, గుడివాడ - 521301

ఫోన్స్ 522 & 540

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీదే పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి


★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నిగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి కాపీ కార్టూన్‌లు పంపరాదు



సినిమా విశేషాలు

—జి. వి. జి.



"దొంగపెళ్ళి"లో విజయశాంతి

డైరెక్టర్ కోదండరామిరెడ్డి చిత్రాలు

పోలీస్ ఇన్స్పెక్టర్‌గా బాలకృష్ణ నటించే తేజశ్వీ ప్రొడక్షన్స్ చిత్రం షూటింగ్ అక్టోబర్ 21 నుంచి జరుగుతోంది. ఇంకా కె. దేవీవరప్రసాద్ ఆధ్వర్యంలో తారకరామా వారి చిత్రం, కె. పి. రెడ్డి చిత్రం, మరో సంస్థ నిర్మించే చిత్రంలో కూడా బాలకృష్ణ హీరో.

చిరంజీవితో అయిదు చిత్రాలు... టి. త్రివిక్రమ రావు నిర్మించే "కొండవీటి దొంగ" డిసెంబర్‌లో సెట్స్‌కు వెళ్ళుంది. కె. ఎస్. రామారావు రూపొందించే "మరణ మృదంగం", అల్లు అరవింద్ చిత్రం "జేమ్స్‌బాండ్ నెంబర్ 1", టి. సుబ్బరామిరెడ్డి చిత్రం, సంయుక్తా మూవీస్ డాక్టర్ తిరుపతి రెడ్డి చిత్రం....

రెండు చిత్రాలలో నాగార్జున.... అన్నపూర్ణా స్టూడియోస్ చిత్రం. శివప్రసాద్ రెడ్డి చిత్రం వచ్చే ఏడాది మొదలవుతాయి.

"కలియుగ కర్ణుడు" నవంబర్ నెలలో

కృష్ణ ప్రధాన పాత్ర నిర్వహిస్తూ, స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వ బాధ్యతలు వహించిన శ్రీ వెంకట పద్మావతి పిక్చర్స్ వారిపై భారీ చిత్రంలో రమేష్‌బాబు, జయప్రద, మీనా, మోహన్‌బాబు, సత్యనారాయణ, గొల్లపూడి, కోట శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, రాజసులోచన, పద్మనాభం, ఒక ప్రత్యేక పాత్రలో మురళీమోహన్ నటించారు. వియత్నాం వీడు సుందరం కథకు పరుచూరి సోదరులు సంభాషణలు రాశారు. చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, బి. చలం శిల్పం, సలీమ్ - రఘు నృత్యాలు, సాహుల్ సాహసాలు, డి. అశోక్ నిర్వహణతో వి. జగదీశ్ - ధవళ చిన్నారావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్. డి. సత్యనారాయణరావు సమర్పణలో డి. కాశీవిశ్వనాధరావు నిర్మాత.

(60 వ పేజీ చూడండి)



నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు, సుమారు 4 నెల్లవాడయ్యేసరికి, కావాలి పాలతోపాటు ఘనఆహారం. పాపాయికి తేలిగ్గా జీర్ణమయేట్టు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన నెస్టమ్ బేబి సిరియల్ ని పెట్టడం ప్రారంభించండి. ముందుగా మరిగించి పెట్టిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, చలాకీగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్ తో వివిధవంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-పిండి నెస్టమ్ తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో వారు తినే ఆహారాన్ని తీసుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు. అందుకని-మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం. 6016,
న్యూ ఢిల్లీ-110008.
Nestlé
Nestum®
baby cereal
Rice
mix with milk
Nestlé
Nestum®
baby cereal
Rice
mix with milk
Nestlé

సీరియల్

డి.ఎస్.పి. విజయ్

ఆమూరి సావిత్రి



(గత సంచిక తరువాయి)

ఇద్దరూ కలిసి నరసింహస్వామి కొండ దగ్గరకు చేరి మెట్లెక్కటం ప్రారంభించారు వెడల్పయిన మెట్లతో ఎత్తుగా ఉంది కొండ

కొంత దూరం ఎక్కాక అలసి పోయినట్లుగా నిలబడి పోయింది సౌందర్య

అతను చెయ్యందించాడు అప్పటికే మురళీధర్ ఒక నిర్ణయాని కొచ్చేశాడు

సౌందర్యని తిరస్కరించటానికతనికే కారణాలూ కనపడ లేదు

తన పరంగా ఎటువంటి అభ్యంతరం లేదు

ఆమె విషయం తేలాలి

అప్పుడు విజయ్‌ని పెద్దరికం వహించమనొచ్చు

చాపిన అతని చేతి వేపు సంకోచంగా చూసిందామె

జాగ్రత్త! చెయ్యి అందుకునే ముందు సరిగ్గా ఆలోచించుకోండి సౌందర్యా ఒక పెళ్ళికాని అబ్బాయి చేతిని ఒక పెళ్ళికాని అమ్మాయి పట్టుకుని ఏడడుగులు నడిస్తే మన సాంప్రదాయం ప్రకారం వాళ్ళిద్దరికీ పెళ్ళయి పోయినట్లే జీవితాంతం వరకూ ఆ చేతులు విడివడకుండా చూసుకోవాల్సిన గురుతరమైన బాధ్యత వాళ్ళమీద ఉంటుంది తమాషాగా అన్నాడు మురళి

ఆమె గుండె లయ తప్పింది

ఇక్కడ కూర్చుని కాస్త అలసట తగ్గాక ఎక్కుదాం అంటూ ఓ బండ రాతిమీద కూర్చుంది సౌందర్య

నా చెయ్యి పట్టుకోటానికి మీకు గల అభ్యంతరాన్ని ఇంత సున్నితంగా చెప్పినందుకు థాంక్స్ అన్నాడు మురళీ ఆమె కెదురుగా కూర్చుంటూ

శనివారం తప్ప మిగతా రోజుల్లో ఆ కొండమీద అట్టే జన సంచార ముండదు

పైన గుడిలో పూజారి దూరంగా పశువులు మేపుతున్న కుర్రాళ్ళు చుట్టు పట్ల పొలాల్లోంచి కనిపిస్తున్న రైతులు

తాము నిస్సంకోచంగా మాట్లాడుకోటానికీ స్థలం చాలా అనువుగా ఉంది అనుకున్నాడతను

సౌందర్య పెదవులు మెల్లిగా కదిలాయి

"మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు నేను అందరు ఆడ ఎల్లల్లాంటి దాన్ని కాను

ఆ చెయ్యి అందుకునే అర్హత నాకుందో లేదో తెలుసుకోకుండా అందింది గదా అని ఆ చేతిని చటుక్కున పట్టుకునేంత స్వార్థం నాకు లేదు

మీరు కూడా ఎదటి వ్యక్తి అర్హతానర్హతలు తెలుసుకోకుండా త్వరపడి చెయ్యి అందించ గూడదు

మీరే అన్నారు గదా చేతులు కలిశాక ఇహ విడదీసుకో గూడదని?

అలా జరగాలంటే ఒకరి గురించి ఒకరు ముందుగా తెలుసు కోవాలి

అందుకే అన్నాను ఇక్కడ కూర్చుందామని

ఒక అవగాహనకు రాగలిగితే చేతులు కలుపుకునే కొండెక్కుదాం

లేకుంటే ఇంతవరకూ ఎలా వచ్చామో మిగతా దూరం కూడా అలాగే వెడదాం

ఫ్రెండ్లీగా కలిశాం ఫ్రెండ్లీగానే విడిపోదాం

నాకు విజయ్ మీద ఎంతటి ఆత్మీయతా బావముందో మీ మీదా అంతే ఉంది

మన ఈ చర్చల ప్రబావం ఆ బావాన్ని దెబ్బకొట్ట గూడదు అన్నది సౌందర్య

సరే! ముందుగా నా గురించి చెప్పనా? నా పేరు మురళీధరరావు దగ్గర వాళ్ళు మురళీ అంటారు

నిన్నటి నుంచీ చూస్తున్నారు గనక అన్నం అంతా పట్టి చూడక్కర్లేదు అనే సామెత ప్రకారం నా గురించి మీరు అంచనా వేసుకునే ఉంటారు

నేను ఎస్ ఐ గా పని చేస్తున్నాను నాకు నా వృత్తి పట్ల చాలా గౌరవం నా బార్య నాకు సహకరించాలని నా కోరిక

ధైర్యం సాహసం ఉత్సాహం నా ఊపిరి నా వృత్తిలో దేనికీ వెరవకుండా ముందుకు దూసుకు పోవాలని నా కోరిక ఇందుకు తగిన స్ఫూర్తిని నా బార్య నాకు ఇవ్వగలగాలి ఆమె వ్యక్తిత్వాన్ని అబిప్రాయాలని నేను గౌరవిస్తాను

నా డిపార్ట్‌మెంట్ విషయాల్లో కల్పించుకో నంతవరకూ ఆమె మాటకు విలువ నిస్తాను

వచ్చినప్పట్నుంచీ మిమ్మల్ని చూస్తున్నాను విజయ్ ద్వారా కొంత విని ఉన్నాను.

నాకు మిమ్మల్ని చేసుకోవాలనే కోరిక క్షణ క్షణానికీ పెరుగుతోంది

ఇంట్లో మా అమ్మ నాన్నగారు నేను ఉంటాం వాళ్ళకు నేనొక్కడినే కొడుకుని. వాళ్ళు నాతో నే ఉంటారు

నా పెళ్ళి విషయంలో వాళ్ళు నాకు పూర్తి స్వేచ్ఛ నిచ్చారు

ఇంక మీ సంగతి చెప్పండి మీ అబిప్రాయం స్పష్టంగా తెలియ జెయ్యండి అన్నాడు మురళి

"మా అమ్మా నాన్నగార్లకి నేను మా అక్క అన్నయ్య ముగ్గురం వాళ్ళిద్దరికీ

జరిగిన కథ– 15: జగదీష్ తమ్ముడు మురళి ఇంద్రాపూర్‌కు ఎస్. ఐ.గా వస్తాడు. విజయ్‌ను దెబ్బ తీసేందుకు రంగారావు మంతనాలు సాగిస్తుంటాడు. విజయ్ పని పడతానని ధర్మారావు ముందు విద్యార్థులతో గొడవలు రేపి విజయ్ పని పడతానని ధర్మారావు ముందు కొస్తాడు. పెద్ద ఘర్షణ జరిగి మురళి గాయపడతాడు. పరిస్థితి కాల్పుల దాకా దారి తీసినా అదుపులో కొస్తుంది. మాటల సందర్భంలో విజయ్ మురళి దగ్గర సౌందర్య ప్రస్తావన తెస్తాడు. మురళి సౌందర్యను పరిచయం చేసుకుని ఆకర్షింప బడతాడు.

పెళ్ళయింది అన్నయ్యా ఒదిన వాడి పిల్లలు మేము కలిసే ఉంటాం

నా సంపాదన కూడా ఇంటి అవసరాలకే ఉపయోగిస్తూ వచ్చాను అందుచేత నేనేం నిలవ వేసుకోలేదు

మీ డబ్బు నిల్వ నా కవసరం లేదు ఆమెకు మద్యలో నే అడ్డొస్తూ అన్నా డతను

థాంక్స్!

మా సంసారం గురించిన వివరాలు క్లుప్తంగా ఇంతే ఇహవాతే అతి ముఖ్యమైన విషయం నేను నేను

హఠాత్తుగా ఒక రకమైన లజ్జ వెరుపు బెదురు ఆమె మొహంలో కమ్ముకున్నాయి

ఎలా చెప్పాలో తెలియనట్లు చెప్పక తప్పదన్నట్లు ద్వైదీబావం మనసులో పెనుగు లాడుతోంది

అదంతా గుర్తు రాగానే ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి

చ! ఎలాంటి పరిస్థితి తనది! ఇంత దారుణమైన స్థితి ఏ ఆడపిల్లకూ ఒద్దు

మురళీలాంటి పురుషుడికి స్వచ్ఛంగా తనను తాను అర్పించుకోటానిక అడ్డుపడే ఆ పాతుకమైన అనుబవం గుర్తు రాగానే ఒణికి పోతోందామె

అతని కేమని చెప్పాలి?

తనే స్వయంగా ఇది చెప్పాల్సి రావటం ఎంత దురదృష్టం!

ఇది చెప్పగానే ఇతన్ని పోగొట్టుకుంటానేమో అనే వయం కాదిది

ఎదో న్యూనతాబావం మనసును పరపరా కోసేస్తోంది



డి. ఎస్. పి. విజయ్

అతను చెప్పింది వినగానే మనోహరమైన సిగ్గు దొంతరల మాటున మొహం దాచుకోగల అదృష్టం కాదు తనది

ఎలా చెప్పాలి?

గుర్తు రాగానే జుగుప్సతో ముడుచుకు పోయేలా చేసే ఆ దారుణమైన అనుబవాన్ని తనకెలా చెప్పాలి?

చెప్పి అతని మొహమెలా చూడాలి?


ఎంత ప్రయత్నించినా ఆగకుండా రెండు పెద్ద పెద్ద అశృకణా లామె కళ్ళ నుంచి వేరయి కిందికి జారాయి

పక్కకు చూసే నెపంతో మొహం చాటు చేసుకోబోతోందామె

ఆమె బావాలన్నీ చదవ గలిగిన మురళీధర్ మనసు జాలితో నిండి పోయింది

చూపుడు వేలుతో ఆమె మొహాన్ని తన వేపు తిప్పుకుంటూ సౌందర్యా! ఆ బ్లాక్‌మెయిలిం వ్యవహారం గురించి బాదపడు తున్నారా? విజయ్ నా కంతా చెప్పారు మీరేం చెప్పక్కర్లేదు మీ నిర్దోషిత్వం నాకు తెలుసు

నా కిదంతా చెప్పాలనే మీ నిజాయితీకి అబినందనలు మనం నిద్దర్లో ఎన్నో



పీడ కలలు కంటూ ఉంటాం మెలకువ వచ్చాక ఆ పీడను మర్చి పోవటానికే ప్రయత్నిస్తాం

ఇదీ అంతే దాని గురించి ఇంక ముందు కూడా ఎప్పుడూ తలుచుకోకండి అన్నాడు మురళి

విజయ్ లాంటి మరో మగవాడు!

మగజాతికి మణిపూస లాంటివాడు!

ఆస లిప్పటికైనా ఫలిస్తుందా అనుకున్న తన నిరీక్షణ ఇంత త్వరగా ఫలించిందా!

ఇది సాధ్యమా!?

విపరీతమైన ఉద్వేగానికి లోనయి చిగురాకులా కంపిస్తోంది సౌందర్య

కృతజ్ఞత దుఃఖం సంతోషం ముప్పిరిగొనగా వివసు రాలౌతోంది

పెనుగాలి తాకిడికి ఊగిపోయే నునులేత రెమ్మలా ఒణికి పోతోంది

చాపిన అతని చేతుల్లోకి ఒక్క ఊపున ఒదిగిపోతూ అతని మెడ చుట్టూ చేతులేసి గుండెల్లో మొహం దాచుకున్న సౌందర్య వెక్కి వెక్కి ఏడవ సాగింది

అంతగా ఎందు కేడుస్తోందో ఏ భావం అమె నలా కుదిపేస్తోందో మురళీధర్ మంచితనం ఏ బాగాన్ని తాకి కళ్ళకూ మనసుకూ ఇలా గండి కొడుతోందో ఆమెకే అర్ధం కావటం లేదు

ఆగకుండా ఏడవాలనిపిస్తోంది

అదొక్కటే ఆమెకు తెలుస్తోంది

సౌందర్యా! ఏమిటిది?! మీదింత బేల మనసని నాకు తెలీదు సుమా? అంత గంబీరంగా నిగ్రహంగా ఉండే సౌందర్యలో ఇంతటి బేలతన మెక్కడిది?

ఊరుకోండి సౌందర్యా! ఇప్పు డేమయిందని? పసి పాపలా ఏమిటీ ఏడుపు?

ప్లీజ్ సౌందర్యా! కంట్రోల్ యువర్‌సెల్ఫ్

అతని చేతులామె వెన్నును పెదవు లామె తడి కళ్ళను లాలసగా తాకుతున్నాయి

అతనెంతో అనునయించిన మీదట కాస్త తేరుకుందామె అపురూపంగా అతని మొహంలోకి చూస్తూ అలాగే ఉండిపోయింది

మొహాన్ని చేత్తో తడుముకుని ఇబ్బందిగా కదుల్తూ సౌందర్యా! నా మొహాని కేమయినా అంటిందా? ఎందుకలా చూస్తున్నారు! అన్నాడతను అమాయకంగా

ఆ అబినయానికామె చిరునవ్వు నవ్వింది

గూడ్! మీ రిలా నవ్వితేనే బావుంది మీ నవ్వు నోసారి తాకనా? అంటూ పెదాల నామె కళ్ళ దగ్గరగా చేర్చాడు మురళీదర్

హఠాత్తుగా చెయ్యి చాచి అతని పాదాన్ని తాకి కళ్ళ కద్దు కుందామె

మైగాడ్! సౌందర్యా పిచ్చి పట్టిందా మీకు? ఇలా అయితే మీతో వేగటం నా వల్ల కాదు బాబోయ్! అంటూ కాళ్ళు వెనక్కి లాక్కున్నా డతను

ఎంత కృతజ్ఞతగా ఉందో తెలుసా? అన్న దామె నవ్వుతూ

తెలుసుకుని ఏం చెయ్యనూ? నా కెందుకది?

మరేం కావాలి?

మీ ప్రేమ స్పందన లాలన స్ఫూర్తి ఇంకా ఇంకా చాలా ఉన్నాయి కావాల్సినవి కృతజ్ఞత మాత్రం ఒద్దు నేను బరించ లేను ఈ పురాణం ఇంకెప్పుడూ విప్పొద్దు

అప్పుడప్పుడైనా విప్పుతాను

నా ఇంట్లో నుంచి బయటకు గెంటుతాను

అమ్మో! ఆ శిక్ష మాత్రం ఒద్దు

అతను లేచి చెయ్యందించాడు

నిస్సంకోచంగా ఆ చేతి నందుకున్న సౌందర్య మనసు ఉత్సాహంతో ఉరకలు వేస్తోంది

రాకపోయినా పాడి డాన్స్ చెయ్యాలని ఎస్తోంది

మురళీధర్‌ని ఊపిరాడ నివ్వకుండా కౌగలించు కోవాలనిపిస్తోంది

చెట్టు చెట్టుకూ పుట్ట పుట్టకూ ఈ సంగతి చెప్పాలనిపిస్తోంది

మెరుస్తున్న కళ్ళతో మాటి మాటికీ తన వేపు చూస్తున్న సౌందర్యను చూస నవ్వుకుంటున్నాడు మురళీధర్

ఆకాశంలో విహారాని కొచ్చిన తారల్లారా ఇది తెలుసా మీకు?

మురళీ నన్ను పెళ్ళి చేసుకుంటున్నాడు!

పువ్వు పువ్వునూ అల్లరిగా తాకే ఓ చిరుగాలీ ఇది తెలుసా నీకు?

మురళీ నన్ను

అలా కళ్ళు మూసుకుని కలలు కంటూ ఎక్కితే కాలు జారి పడతారు మురళీ హెచ్చరింపుతో కళ్ళు తెరిచి విచ్చిన జాజులు రాలి పడ్డట్టు నవ్వింది సౌందర్య

పూజారికి దక్షిణగా చిల్లర కాకుండా నోటు వేసిం దామె

వికసించిన పూజారి మొహంలోకి సంతోషంగా చూసింది

కాసేపు కొండ అంచున కూర్చున్నారు

ఎన్నెన్నో మాట్లాడు కున్నారు

నాకు నచ్చిన సన్నివేశం



దసరా పండుగ రోజు భార్యా బిడ్డలతో భోజనానికి కూర్చోబోతున్న ఎస్. ఐ. రిక్షా కార్మికులు హఠాత్తుగా దౌర్జన్యానికి దిగటంతో వెంటనే ఆ 'స్పాట్' కి వెళ్ళాల్సి వస్తుంది. రగిలిపోయిన ఎస్. ఐ. ఈ వ్యవస్థను తిడుతూ "ఒక జేబుదొంగను అరెస్ట్ చేసి లాకప్‌లో పారేస్తే ఇరవైనాలుగ్గంటల్లో కోర్టు ముందు ఎందుకు హాజరు పరచలేదని సతాయిస్తారు. తీరా అలాగే కోర్టులో హాజరు పరిస్తే ఏ నాయకుడో జామీనుండి, వాడిని బయటకు లాక్కొస్తాడు. ఆ తరువాత కోర్టు ఫైను వేస్తుంది. అది కట్టడానికి ఆ జేబుదొంగ మళ్ళీ ఇంకోడి జేబు కొట్టడం... మళ్ళీ కార్యక్రమం మొదలు అంటాడు. ఈ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను పై సన్నివేశంలో సావిత్రిగారు చక్కగా బహిర్గతం చేశారు.

–తల్లం లక్ష్మీదేవి,
చిక్‌మంగుళూరు, కర్నాటక


★ ★ ★

రాత్రి పొద్దు పోయిన తరువాత డి. ఎస్. పి. విజయ్ ఒక పార్టీకి హాజరై తిరిగి వస్తుంటాడు అప్పుడు అతనిమీద హత్యా ప్రయత్నం జరుగుతుంది విజయ్ ఏ మాత్రం తొణకకుండా వాళ్ళను మట్టి కరిపిస్తాడు. సమయానికి వచ్చిన 'వింధ్య' వెంట్రుక వాసిలో అతన్ని ప్రమాదం నుంచి కాపాడుతుంది.

ఈ సన్నివేశం నాకు ఎంతగానో నచ్చింది.

–టి. కాశీరావు, మహాదేవపురం,
కర్నూలు





"నాగు"ను వెంటాడుతూ 'డి. ఎస్. పి. విజయ్' ప్రమాదకరమైన అడవిదారి గుండా వెడుతుంటాడు. ఆ సాహసాన్ని చూసి భయపడుతున్న హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి" ఈ దొరగారి కంటే పెళ్ళి కాలేదు కనక ఇలా దూసుకు పోతున్నాడు. తనకు మాత్రం పెళ్ళి కెదిగిన ఆడపిల్లలున్నారు. మగపిల్లలు చిన్నవాళ్ళు. తను ఛస్తే వాళ్ళు రోడ్డున పడతారు. "విధినిర్వహణలో ప్రాణాలర్పించిన హెడ్ కానిస్టేబుల్ అంటు పొగిడి అంత్యక్రియలు జరిపిస్తారు. తమ కుటుంబానికి శాశ్వత రక్షణ నివ్వదు ప్రభుత్వం. తాను పోయినా, ప్రభుత్వం తన కుటుంబానికి భద్రత కల్పిస్తుందనే పూచీ ఉంటే ఏ పోలీసాఫీసరయినా, కానిస్టేబులైనా నేరస్థులను పట్టుకోడానికి ఇలాగే ప్రాణాలకు తెగించి పోరాడతాడు." అంటాడు.

ఈ సన్నివేశంలో రచయిత్రి రంగస్వామితో అనిపించిన మాటలు నాకు చాలా నచ్చాయి.

–కోసూరి ప్రమీల,
మార్కాపురం (ప్రకాశం) □

ఆ మాట్లాడుకున్న దాంట్లో ఒక్కటీ పనికొచ్చేది లేదని నవ్వేసుకున్నారు....

టైం ఇంత తొందరగా జరిగి పోతోందేమని అబ్బుర పడ్డారు

ఇద్దరూ కలిస సౌందర్య ఇంటికొచ్చారు

ఆ రోజు ఆ ఇంట్లో సంతోషం వెల్లి విరిసింది సౌందర్య తల్లిదండ్రుల బలవంతంమీద ఆ రాత్రి వాళ్ళింట్లోనే భోజనం చేశాడు మురళీధర్రావు

అసలిదంతా జరుగుతోందా? ఇది సాధ్యమేనా? సౌందర్య జీవితం తిరిగి చిగురిస్తుందా? అని క్షణ క్షణానికీ ఆశ్చర్య పోతున్నారు సౌందర్య తల్లిదండ్రులు

మురళీని దేముడిలా చూస్తున్నారు

నేనీ రోజింక వెళ్ళి పోతాను అన్నాడు మురళీ

ఇంకొక్క రోజుండ కూడదూ" అన్నది సౌందర్య

వీలుపడదు సౌందర్యా ఎన్ని రోజులున్నా ఇలాగే అనిపిస్తుంది

ఈ విషయం విజయ్‌కి చెపుతాను

త్వరలో నువ్వే శాశ్వతంగా నా దగ్గర కొచ్చేస్తున్నావుగా" ఇప్పుడు మాత్రం నన్ను వెళ్ళ నివ్వు

అతను ఒద్దన్నా వినకుండా ఆమె స్టేషన్ కెళ్ళింది

ఉత్తరాలు రాస్తుండండి నేనూ విజయ్ కలిసి మళ్ళీ ఓ సారి వస్తాం అన్నాడతను

అలాగే! తప్పకుండా రండి ఎంత బిజీగా ఉన్నా మీరు కూడా లెటర్స్ రాస్తుండండి

ట్రైన్ మెల్లగా మూవ్ అవుతోంది విండో మీద చెయ్యేసి దాంతో పాటు నడుస్తోంది సౌందర్య

"ఇంక మీరుండండి సౌందర్యా." వారింపుగా అన్నాడతను.

అతను కనుమరుగయే వరకూ నిలబడి చూసి వెను తిరిగిందామె

జరిగిందంతా మనసులో సినిమా రీలులా తిరుగుతోందామెకు ప్రతి చిన్న విషయాన్నీ అనేక సార్లు గుర్తు తెచ్చుకుంటోంది

నిజంగా ఇదంతా జరిగిందా అని ఆశ్చర్య పోతోంది

కల కాదు గదా అని భయపడి పోతోంది

శాశ్వతంగా అతని సమక్షంలో కెప్పుడెళ్ళి పోతానా అని తహ తహ లాడుతోంది

విజయ్‌కి పదే పదే కృతజ్ఞతలు తెలుపు కుంటోంది

రకరకాల భావ సంఘర్షణలో మునిగి ఉన్న ఆమె దరికి రావటానికి నిద్ర కూడా భయపడి పారి పోయింది

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

మురళీధర్ చెప్పిందంతా విని కంగ్రాచ్యులేషన్స్ రియల్లీ యూ ఆర్ గ్రేట్! అయాం ప్రౌడాఫ్ యూ! అతని చేతిని పట్టుకుని ఊపేస్తూ సంభ్రమంగా అన్నాడు విజయ్

థాంక్స్ సార్! ఇందులో నా గొప్పతనమేం లేదు చాలా వరకు మీరే నాకు ఇన్‌స్పిరేషన్ అన్నాడు మురళీ నవ్వుతూ

త్వరలో నే ముహూర్తాలు చూద్దాం జగదీష్‌కి రాస్తాను

ఇప్పుడు కాదు రంగారావు కేసు డీల్ చేశాక

దానికీ దీనికీ ముడి పెట్టట మెందుకు? మనకీ కేసులు అనునిత్యం ఉండేవే గదా

అయినా సరే వైజయంతి గారు దొరికాకే మన పెళ్ళి అన్నది సౌందర్య నేనూ

డి. ఎస్. పి. విజయ్

అలాగే అనుకుంటున్నాను

డాంక్యూ వెరిమచ్

రాము టీ తీసుకొచ్చి ఇచ్చాడు

నానీ ఏడీ? కనపడ్డం లేదేం? అన్నాడు మురళి

నానీకి జ్వరం పైకి అలా నవ్వుతూ చలాకీగా కనిఎస్తాడు గానీ వాడి మనసు నిండా తల్లిని గురించిన ఆలోచనలే ఆ పస మనసు తల్లి కోసం తల్లడిల్లి పోతోంది

అసలు వైజయంతి ఇక్కడున్నదా వాడు ఎ విదేశాల కన్నా పంపేశాడా

ఆమెను చూస కూడా రక్షించుకోలేక పోయాను భారంగా ఉంది విజయ్ స్వరం

ఏమని చెపుతాడు మురళి? అమె ఇక్కడే ఉందని చెప్పటానికి ఏ అధారాలున్నాయని?

అమె ఇక్కడే ఉండి ఉంటారు సర్ ఫారెస్ట్‌లో వాళ్ళ స్థావరం కోసం పెద్ద ఎత్తున గాలింపు జరుపుదాం స్పెషల్ పోలీస్ బలగాన్ని తెప్పిద్దాం అన్నాడు మురళి

అది మామూలు దొంగలు కార్య కలాపాలు జరిపే స్థావరంకాదు మన మంతా హంగామా చేస గాలిస్తే తెలివి తక్కువగా చిక్కి పోవటానికి

ఏమాత్రం అనుమానం తగిలినా ఆ స్థావరంలో మనకు పని కొచ్చేది తనను పట్టిచ్చేది ఒక్కటంటే ఒక్క ఆదారం కూడా దొరక నివ్వడు రంగారావు వైజయంతి కూడా దొరకదు మనం ఏది చేసినా రహస్యంగా వాడిని గుక్క తిప్పుకో నివ్వకుండా చెయ్యాలి అందుకే ఈ ఆలస్యం అన్నాడు విజయ్

కొంచం సేపుండి మురళీదర్ వెళ్ళి పోయాడు

అంకుల్ నా దగ్గరుండరూ!? నీరసంగా అన్నాడు నానీ

నీ దగ్గరే ఉన్నానమ్మా! ఏం కావాలో చెప్పు వాడి తల నిమురుతూ లాలనగా అన్నాడు విజయ్

ఎర్రటి కళ్ళతో నీరసంగా ఒడిలినట్టున్న నానీని చూస్తుంటే మనసును ముల్లుతో గుచ్చుతున్నట్టుంది విజయ్‌కి

ఉండీ ఉండీ నానీ కళ్ళనిండా నీళ్ళు తిరుగు తున్నాయి

అందుకు కారణ మేమిటో విజయ్‌కి తెలుసు

తల్లి కావాలి వాడికి ఒక్కసారి ఆమెను చూస్తేనే గానీ ఆ చెదిరిన మనసు కూడ గట్టుకోదు

దాహంగా ఉందామ్మా నానీ? గ్లూకోజ్ నీళ్ళివ్వనా? తన మెడ చుట్టూ ఉన్న నానీ చేతిని స్పృశస్తూ అన్నాడు విజయ్

ఊఁ!

నీళ్ళలో నాలుగు చెంచాల గ్లూకోజ్ వేసి కలిప నానీ తలను పైకెత్తి తన గుండెల కానించుకుని జాగ్రత్తగా నీళ్ళు పట్టి పడుకో బెట్టి బ్లాంకెట్ కప్పాడు విజయ్

జ్వర తీవ్రతతో కందినట్టుంది నానీ మొహం

అంకుల్ అన్నాడు మళ్ళీ

ఎం కావాలమ్మా?!

చెప్పు నానీ

నవ్వకూడదు

చ! నువ్వేదయినా చెపితే నే నెప్పుడయినా నవ్వానా?

చెప్పమ్మా! ఏం కావాలి?

నేనంటే మీ కిష్టమే గదూ?

చా లా! చెప్పలేనంతిష్టం

ఎందుకూ?

ఎందుకేమిటి నానీ? నువ్వంటే ఎవరికిష్టముండదు? అందంగా చురుగ్గ అమాయకంగా ఉండే నిన్నిష్టపడటానికి వేరే కారణాలు కావాలా? నానీని దగ్గరకు తీసుకుంటూ ప్రేమగా అన్నాడు విజయ్

మమ్మీ కూడా అచ్చం ఇలాగే అంటుంది

!


అంకుల్?


ఊఁ!

రంగారావుకు నేనంటే ఎందుకు కస?

వాడు దుర్మార్గుడు అందుకని వాడికి మంచి వాళ్ళంటే గిట్టదు

మమ్మీని వాడెక్కడో దాచాడు గదూ? నన్ను కొట్టినట్లే తననూ కొడతాడేమో! నాకు ఎర్లేదంకుల్ కానీ మమ్మీని కొడితే ఓర్చుకోగలదా? ఆరిందాలా అంటున్న నానీ కళ్ళలో నీళ్ళు





నానీ!

మమ్మీ అంటే నాకు ఇష్టం అంకుల్ నాకు మమ్మీ కావాలి ఇహ నిగ్రహించుకోలేనట్లు విజయ్ గుండెల్లో తల దూర్చుకుని ఏడుస్తున్నాడు నానీ

విజయ్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి

నానీ వీపు మీద ఆప్యాయంగా చెయ్యి వేశాడు. ఆ స్పర్శలో ఎన్నో మూగ బాషలు అణిచి పెట్టుకుంటున్న ఆవేదన ఛాయలు.. వాడి ఒళ్ళు నిప్పులా కాలుతోంది

ఆ వేడి విజయ్ ఒంటినీ వైజయంతి జ్ఞాపకాలతని మనసునీ కాల్చేస్తున్నాయి

కిటికీ వేపు ఎందుకో చూసిన విజయ్ అదిరి పడ్డాడు. అమాంతం నానీతో సహా అవతలికి దొర్లి ఆ పక్క నున్న ద్వారం గుండా దూరంగా పరుగెత్తాడు....

చెవులు చిల్లులు పడేలా ఆ గదిలో ప్రతిధ్వనించిన శబ్దంతో పాటు బీభత్స క్రౌర్యంతో కూడిన అరుపులు వెనువెంటనే బాధతో కూడిన ఆర్త నాదం.... మూలుగు వినిపించాయి విజయ్ ఇదేం పట్టించుకోలేదు.

నానీని తీసుకుని గేటు వరకూ మెరుపులా పరుగెత్తాడు... చుట్టు పట్ల.... క్వార్టర్స్‌లో ఉన్న వాళ్ళంతా పరుగెత్తుకొచ్చారు ఆందోళనగా...

డి ఎస్ ఎ ఇంట్లోకే బాంబు విసరారు. ఎంత ధైర్యం? ఇహ మిగిలిన వాళ్ళకి మాత్రం ఏం రక్షణ ఉంటుంది? అని బెంబేలు పడుతున్నారు....

ఏం జరిగింది సర్? అని అడుగుతున్నారు భయంగా. నానీ స్పృహ తప్పాడు

అప్పుడు తనా ప్రదేశంలో లేనట్లయితే... నానీ.." తలుచుకుంటేనే ఒళ్ళు జలదరించినట్లయింది విజయ్‌కి డాక్టర్ వచ్చి, భయం వల్ల ఫెయింటయి పోయాడని చెపుతూ నానీకి ఇంజక్షనిచ్చాడు...

ఇంతలో బిర్జు ఒక మనిషిని లాక్కొచ్చింది అతను రాజేందర్?

వెనో చేతులు మోకాళ్ళ దగ్గర కండలు ఊడి బయట కొచ్చాయి రాజేందర్‌కి అదంతా బిర్జు ప్రతాపం కొన ప్రాణాలతో లాక్కొచ్చింది వాడిని పస్టెయిడ్ చేయించాక కాస్త ఊపరొచ్చింది వాడికి

మోటార్ సైకిల్ స్టాండు వేసి అదుర్దాగా వచ్చాడు మురళీధర్

"ఎవరు పంపారు నిన్ను? గర్జించినట్లుగా అన్నాడు విజయ్ ఎన్నివిధాల హింసించినా పెదవి విప్పటం లేదు వాడు

"లాభం లేదు, ఆఖరు అస్త్రం ప్రయోగించే వరకూ వీడు లొంగడు అనుకుంటూ పక్కకు తిరిగాడు విజయ్

ఆ అదును కోసమే ఎదురు చూస్తున్నట్లు తల వెంట్రుకల సందు నుంచి చిన్న పొట్లం తీసి నోట్లో వేసుకున్నాడు వాడు విజయ్ కళ్ళు చురుగ్గా అయ్యాయి. ఒక్క దూకున వాడి మీద పడి రెండు చేతులతో నోటిని విడదీశాడు అప్పటికే ఆలస్యమయింది. రాజేందర్ చనిపోయాడు

"గాడ్! సైనైడ్" అన్నాడు మురళి

"పరుగెత్తే స్థితిలో లేడు గదా అని సంకెళ్ళు వెయ్యకుండా చేతుల్నలా వదిలేసి పొరపాటు చేశాం." నిస్పృహగా అన్నాడు విజయ్

"మీరూ నానీ ఇహ నుంచీ చాలా జాగ్రత్తగా ఉండాలి సార్ అన్నాడు మురళి.


"నా సంగతికేముంది గానీ ఈ చెలగాటం మన కలవాటే! నానీ విషయంలో ఇంకా కట్టుదిట్టంగా ఉండాలి ఉంటాను కూడా వీడి నష్టం పెట్టుకుని వైజయంతిని సాధించే అవకాశం వాళ్ళకి చచ్చినా ఇవ్వను దృఢంగా అన్నాడు విజయ్.

(ఇంకా ఉంది)

కోఫ్తా, ముర్గ్‌మసాలా, రోగన్, జోష్ ఫిర్ని వర్గాత్తులు....
మా వంటలు వార్పుల తరగతులు వీటిని, మరెన్నింటినో నేర్పుతాయి వీటికోసం మాకు దృఢమైన, నిరంతరం పని చేయగలిగినట్టి మిక్సర్ గ్రైండర్ అవసరం. జాన్సన్ వేరిమిక్స్ అచ్చం అలాంటిదే సమర్థవంతమైనది, నమ్మకమైనది.



శ్రీమతి యశోధర దేశప్ప
స్పెషలైజ్ కుకింగ్ కోర్సెస్
వై ఎం సి ఏ, హైదరాబాద్



జాన్సన్ వేరిమిక్స్/ వేరిమిక్స్ మార్క్ III ఉపయోగంలో
ఉన్నంతకాలం ఉన్నత స్థాయిలో పనిచేయడానికి
అనువైన, శక్తివంతమైన మోటారు
దృఢమైన నిర్మాణం కలిగినవి



JOHNSON
వేరిమిక్స్

JOHNSON
వేరిమిక్స్ మార్క్ III

జాన్సన్ వేరిమిక్స్ / వేరిమిక్స్ మార్క్ III శక్తివంతమైన 450 వాట్ల 1800 ఆర్ పి ఎం మోటారు 60 నిమిషాలపాటు ఏకదాటిగా పనిచేయనిస్తుంది దృఢమైన గట్టియైన నిర్మాణం కంపనాలను చాలావరకు తగ్గిస్తుంది ఎప్పుడు మిక్సీపై దృష్టిని కేంద్రీకరించే అవసరం ఉండదు ఆటోమేటిక్ కటౌట్ రిలే మోటారు కాలిపోకుండా, అమితంగా వేడికాకుండా నివారిస్తుంది

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదార్లు :

BLUMAC Blumac Electricals India

Mahavir Combines 5 9 1115 కాంచనజంగా కాంప్లెక్స్ కింగ్‌కోఠిరోడ్, హైదరాబాద్ 500 001

పాఠకుల శీర్షిక


చిన్నారి బాలల దీన గాథలు


బాల నేరస్తులను సంస్కరిస్తున్నామా?

దైవ స్వరూపులనబడే చిన్నారులు, చిరంజీవులు, అటు కన్నవారు వదిలేయగ, సమాజం వెలివేయగ బ్రతికే దారి లేక ఆకలిబాధ తట్టుకోలేక నేరాలకు పాల్పడతారు. వీరే బాల నేరస్థులు. బాలనేరస్థులుగా పట్టుబడ్డ వారు బాల నేరస్థుల సంస్కరణ పాఠశాలలకు పంపబడతారు. ఆ పాఠశాలల్లో బాలురను తీర్చి దిద్ది చక్కని, ఉత్తమ పౌరులుగా చేస్తారు ఆ పాఠశాల ఉపాధ్యాయులు. కాని జూలై 11వ తేది ఆంధ్ర ప్రభ దినపత్రికన "రాక్షసులను మరపించిన టీచర్లు" వార్త చదివితే బాల నేరస్థుల పట్ల వారి టీచర్లు ప్రవర్తించే తీరు చాలా దారుణంగా, అమానుషంగా, రాక్షసంగా వుంటోంది. తెలిసో తెలియకో మాయ మాటలునమ్మో, కడుపు కోసమో నేరాలు చేస్తూ పట్టుబడి సంస్కరణ పాఠశాలలకు వస్తే అక్కడి ఉపాధ్యాయులు యమ కింకరుల్లా ప్రవర్తించి ఆ పసి హృదయాల్ని, శరీరాల్ని గాయం చేసి వారిలో తీరని నిరాశను, ఆత్మహత్య చేసుకొనైనా ఆ బాధనుండి విముక్తి పొందాలనే ఆతృత, విశ్వప్రయత్నం నిజంగా శోచనీయం. సంస్కరణ జరగాల్సిన పవిత్ర పాఠశాల ఆవరణలో దహన సంస్కారాలకు నాంది కావటం దయనీయం, గమనార్హం, గర్హనీయం. టీచర్లు పెట్టే బాధలు భరించలేక వేరొకరితో చెప్పుకోలేక ఆలేత హృదయాలెంత మానసిక క్షోభకు గురయితే ఎలా గయినా సరే ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నిస్తారు! పాఠకులు ఆలోచించాలి. కేవలం చిన్న చిన్న తప్పులకు కూడా తమను చచ్చేట్టు కొడతారని చిత్ర హింసలు పెడతారని వాపోవటం, మౌనంగా రోదించటం ఆ చిన్నారులకు భగవంతుడిచ్చిన శాపమా? పత్రికా విలేఖరులు ఆపిల్లల్ని ప్రశ్నిస్తున్న సమయంలో ఆర్. చిత్రకణి అనే పదమూడేళ్ళ అబ్బాయిని పట్టుకొంటే అతని చేతిలో గాజు పెంకులు, మేకులు ఉన్నాయట. వాట్ని మింగి ఆత్మహత్య చేసుకోవాలన్నది ఆబాలుని ప్రయత్నం.

బాలుర సంస్కరణ పాఠశాలల్లో బాలురు తప్పు చేయటమే తరువాయి వారి బట్టలు ఊడదీసి బెత్తాలతో చావబాదిన వైనం చూచిన విలేఖరులు అధికారులు ఎంతగా స్పందించారో చెప్పనలవికాదు రాత్రి కాగానే తమని ఒక గదిలో పెట్టి తాళం వేస్తారని ఏ పిల్లవాడైనా టాయిలెట్‌కు వెళ్ళాలన్నా గార్డు అనుమతించే వాడు కాడని తప్పని సరై వెళితే అక్కడే వెళ్ళి మరునాడు తానే దాన్నంతా శుభ్రం చేసి దానికి శిక్షగా చావు దెబ్బలు తినాలట యిదేనా బాల నేరస్థుల్ని సంస్కరించే రీతి సన్మార్గాన మళ్ళించే దారి దారుణం దారుణం చదువుతున్న వారికే భరించలేని వ్యధగా వుంటే ప్రత్యక్ష నరకం అనుభవించిన ఆ బాలుర దీనావస్థను దయనీయ స్థితిని వర్ణించటం ఎవరితరం రాస్తూ పోతే ఆ బాల సంస్కరణ పాఠశాలలో అకృత్యాలు అంతంలేనివి. ఇది వరకే కొందరు బాలురు ఆత్మహత్య చేసుకొన్నారని అందున ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీనివాసన్ అనే బాలుడు కూడా వున్నాడని వ్రాసారు. నిజంగా ఆ చిన్నారులు ఎంత ఆత్మక్షోభకు చిత్రవధకు గురయ్యారో మరి. గురువులనబడే వారు రాక్షసులై పైశాచిక ప్రవృత్తితో కరాళ నృత్యం చేస్తుంటే లేలేత మొగ్గల్లాంటి బాలురు మొగ్గలుగానే రాలిపోవాలి మరి యిలాంటి ప్రత్యక్ష నరకం జరుగుతున్న నేరస్థుల పాఠశాల మదురై సమీపంలోని మల్లివుత్తూర్‌లోనిది ఈ వార్త దీన పత్రికన చదివిన తర్వాత ఈ వ్యాసం వ్రాస్తున్నాను అన్నెం పున్నెం ఎరుగని బాల నేరస్థులను సంస్కరించి వారిని బావి భారత పౌరులుగా తీర్చి దిద్దవలసిన పాఠశాల బలిపీఠమై యమకూపమై చిన్నారుల్ని ఆహుతి తీసుకోవటం అధికారులు గమనించాల్సిన విషయం ప్రభుత్వ అధికారులు తక్షణం బాధితులైన బాలుర్ని చేరదీసి ఓదార్చి వారికి ఆత్మస్థైర్యాన్ని ధైర్యాన్ని రక్షణను కలిగించాలని రాక్షసులుగా ఆ చిన్నారుల జీవితాలను ఛిద్రం చేసిన చేస్తున్న టీచర్లను కఠినంగా శిక్షించాలని బాలుర ప్రత్యక్ష నరకం, ఆత్మక్షోభ పునరావృతం కారాదని వారి భవితవ్యం బంగారు ప్రగతికి, దేశపురోగతికి సుప్రభాతం, కావాలని, వారి బ్రతుకుల్లో శుభోదయం రావాలని ఆశిస్తున్నాను.

వై. చంద్రశేఖరరెడ్డి, చిత్తూరు □





కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు


రచన పంపిన వారి పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

....

పిన్ కోడ్:




ఇతర్లు గుర్తించేలాంటి మెరుగైన వంటి ఛాయను షీలాకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్లీ... అదెలాగో చదవండి.

పెళ్లి కూతురయ్యేది ఒక్క రోజే, కాని భార్యగా వుండేది జీవితాంతం! ఇది అర్థం చేసుకునే, షీలా, పెళ్లయ్యాక కూడా ఫెయిర్ అండ్ లవ్లీ ప్రతి ఉదయం, రాత్రీ ఉపయోగిస్తూనే వుంది. ఎందుకంటే, వికసించిన వంటి ఛాయ అనే ఓ అమూల్య కానుకని షీలాకి ఇచ్చింది ఫెయిర్ అండ్ లవ్లీ—దాన్ని జీవితాంతం నేస్తంగా ఉంచుకోవాలని ఆమె కోరిక. పెళ్లయి ఎన్నో పౌర్ణమి రోజులు గడిచినా మీ ఆయన ఇప్పటికీ హనీమూన్ మోహంలోనే మునిగి వుంటే మీరు మాత్రం ఆ సౌందర్య నిధిని వదులుకుంటారా?


షీలా లాగే మీరు కూడా తెల్లని వంటి ఛాయ అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్లీతో

ఓ ముఖ్యమైన వైజ్ఞానిక విజయం

ఫెయిర్ అండ్ లవ్లీ మీ వంటికి సహజమైన రీతిలో మెరుగైన ఛాయ నివ్వడానికి దీనిలో వుంది ఓ సాటిలేని ఫార్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల పనిచేస్తుంది. ఒకటి ఇది చర్మం అడుగున పనిచేసి శరీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని




ఫెయిర్ అండ్ లవ్లీ వాడక ముందు



ఫెయిర్ అండ్ లవ్లీ వాడిన తర్వాత

అరికడుతుంది— ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో.



రెండు, దీని డబల్ సన్‌స్క్రీన్ చర్య, లోనికి చొచ్చుకుపోయి నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్తచర్మ పొరలు మరింత మెరుగైన ఛాయ కలిగి వుంటాయి. మీరు ఫెయిర్ అండ్ లవ్లీని నియమానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే మీ వంటి ఛాయ ఎంతో అందంగా మృదువుగా తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం

ఉపయోగించే పద్ధతి

ముఖం మెడ చేతులు కడుక్కున్నాక వాటి మీద ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి. ఇప్పుడు వేళ్లను ఎగువకు రుద్దుతూ నెమ్మదిగా మాలిష్ చేయండి. ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేయడం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు. భయపడకండి. అది తొందరగా తగ్గిపోతుంది


సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా నేవళంగా ఉంటుంది. అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని, మరింత సులభంగా లోనికి ఇంకుతుంది. త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు...కంటితో చూస్తారు కూడా!

మీరు ఫెయిర్ అండ్ లవ్లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి: శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్లీ అడ్వయిజర్, పి ఓ బాక్స్ 758 బొంబాయి-400021

కొత్తది! మరింత మృదువైనది

ఫెయిర్ అండ్ లవ్లీ
వంటి ఛాయ మెరుగుపరిచే క్రీమ్



వంటి ఛాయను మెరుగుపరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS FAL 50 2720 TL

ఏది కర్మ-ఏది ప్రయోజకత్వం

'హరికిషన్'

ఉదయం ఏడున్నరయింది సూర్యబగవానుడు తన డ్యూటీ చేస్తున్నాడు రాత్రంతా బ్యూటిఫుల్‌గా తన డ్యూటీ చేసిన అమల దస్సిపోయినట్లు కొంచి విసుగుతో నలిగిన మల్లె చెండును మెల్లగా మూలకు విసిరేసి జడను సరిచేసుకుని బెడ్‌రూం తలుపు తీసి ఇవతలి కొచ్చి నిశ్చేష్టురాలై డ్రాయింగ్ రూం గుమ్మం ముందు నిల్చున్నది అలాంటి దృశ్యాన్ని తనులోగడ చాలా సార్లు చూసినా ఈరోజున ఏదో ప్రత్యేకత కనిపించింది టేబుల్ మీద కాగితాలూ మూసిన పత్రికలూ రెఫరెన్స్ పుస్తకాలూ ఇండియను పీనల్ కోడ్ ఎవిడెన్స్ యాక్ట్ అన్నీ యధాస్థానంలోనే ఉన్నాయి ఏదో విషయం ఏదో ఆలోచన

కాని ఈరోజున భర్త చేతిలో ఆ కనకాంబరం రంగు

తను మూడ్‌లో ఉన్నప్పుడు జాలిగా చూసి వెళ్ళి పొమ్మని మొదటి రాత్రే చాలా ఖచ్చితంగా చెప్పేడు శ్రీకాంత్ ఎవరయినా తన మూడ్‌ని స్పాయిల్ చేస్తే సహించలేడు కారణం కాన్సెన్ట్రేషన్ పట్టాలు తప్పుతుంది

అప్రూవ్డ్ ప్రొబేషనర్ అయి ఇంక్రిమెంట్ కోసం ఎదురు చూస్తున్న అమలకు ఆ వాతావరణం కొంచం అలవాటు కావటంచేత ఆదృశ్యాన్ని చూసి ఇవతలకు వచ్చేసింది

అమలా కాఫీ ఇవ్వనా అన్న అత్తగారి పిలుపుతో ఐదునిమిషాల్లో ముఖం కడుక్కొని వచ్చేసింది అమల తలవంచుకుని కాఫీ గ్లాసు తీసుకుని తలెత్తి అత్తగారి ముఖంలోకి చూశ్ఫైక తల వంచుకొనే కాఫీ తాగుతూ గోడవారన కూర్చున్నది కోడలు ముఖ కవళికల్లో మార్పుని కొన్ని సందర్భాల్లో చూసిన అత్తగారికి ఈ నాటి ఈ మార్పులోని ఆంతర్యం అర్ధం కాలేదు

లాయర్ విశ్వనాథ్ పేరెన్నికగన్న లాయర్ మూడు ల్యాండ్ సీలింగ్ కేసులూ ఆరు మర్డర్ కేసులూ అన్నట్లు ఆయన పుష్కలంగా సంపాదించాడు ఇంకా సంపాదిస్తున్నాడు ఇంకా ఇంకా సంపాదించ బోతాడు–

కాని ..... కాని......

ఆయన ఫోన్ చేస్తే కాలేజీలో హైస్కూల్లో ఆయన పిల్లలకు సీట్లిచ్చారు గుమాస్తాతో కబురు చేస్తే ట్యూషన్లు చెప్పే లెక్చరర్లు ఆయన పిల్లల్ని ట్యూషన్లకు పంపించ మన్నారు కారణం కొన్ని విద్యా సంస్థలకూ ఎలక్ట్రిసిటీ బోర్డుకూ కొన్ని ధార్మిక సంస్థలకూ ఆయన లీగల్ ఎడ్వైజర్

ఆయనకు ముగ్గురు కొడుకులూ ఓ కూతురూ

ఈ రోజుల్లో ఓ సూక్తి ఉన్నది

నువ్వు డాక్టర్నో ఇంజనీర్‌నో కంపెనీ ఎగ్జిక్యుటివ్‌నో చార్టర్డ్ ఎకౌంటెంట్‌నో అల్లుడుగా తెచ్చుకోగలవు కాని నీ కొడుకుని డిగ్రీకూడా పాస్ చేయించలేవు

పెద్దకొడుకు అమలభర్త శ్రీకాంత్ ఓ ఫెయిల్డ్ బీ కాం

రెండో కొడుకు భారత్ ఐ టి ఐలో సివిల్ ఇంజనీరింగ్ చదివి అన్ని సబ్జక్ట్సులోనూ కలిపి అరవై ఎనిమిది మార్కులు తెచ్చుకున్నాడు ఒక్కొక్క పేపర్‌లో విడిగా చూస్తే 8 నుంచి 12 మార్కులు మాత్రం వచ్చాయి

మూడోవాడు జయగోపీ టెన్త్ తప్పి మళ్ళీ అక్టోబర్ పరీక్షలకు వెళ్ళబోతున్నాడు

కూతురూ అల్లుడూ ఢిల్లీలో అల్లుడు సెంట్రల్ సర్వీసెస్‌లో గ్రేడ్ టూ ఆఫీసర్

★ ★ ★ ★ ★

ఫోన్ మోగింది లాయర్ విశ్వనాథ్ ఫోన్ తీసుకున్నాడు

హల్లో నేను నందకిషోర్ని

నమస్కారం ఎడిటర్ బయ్యా ఎనీ న్యూస్

మన డాక్టర్ బాబు అమెరికానుంచి ఎల్లుండి ఢిల్లీ వస్తున్నాడు

నువ్వేదో కిళ్ళీ నవుల్తూ మాట్లాడుతున్నావ్

ఫోన్లో జరదా వాసనొచ్చిందా ఎంతయినా క్రిమినల్ లాయర్ కదా రాగానే సన్మాన సత్కారాలు ఎట్లాగూ ఉంటయ్యి పార్టీ మీ ఇంట్లో ఏర్పాటు చేద్దామని

పార్టీ మాఇంట్లోనా భార్యనయినా బజార్లో ముద్దు పెట్టుకోవటం నేరం మందయినా విందయినా ఓ మంచి హోటల్లో ఎరేంజ్ చేద్దాం న్యాయవాది సలహాలు శీర్షికలో నావ్యాసం

మరో మూడు వారాల్లో ప్రారంభం సరే మళ్ళీ ఫోన్ చేస్తాను చిత్రా హోటల్లో పార్టీ ఎరేంజ్ చేద్దాం

ఓ కే

స్కాచ్ హోచ్

ఓ కే

ఇద్దరూ ఫోన్‌పెట్టేశారు

లాయర్ విశ్వనాథ్ డైనింగ్ టేబుల్ ముందు కుర్చీలో చేర్లబడి కూర్చుని రెండు ముద్దలు తిని గోడ వారన తలొంచుకుని నిల్చున్న కోడలు అమలతో అన్నాడు వంట్లో నలతగా ఉన్నదా

ఆ అడగవలసిన నాలుగు ముక్కలూ కోడలి చేతనే అడిగిద్దా మనుకున్నది ఆయన భార్య భారతీదేవి

కోడలు నలతగా ఉంటే తను తాత కాబోతున్నా ననే కోరిక ద్విగుణీకృతం కావటం అనేది ప్రతి తాత గారి బర్త్ రైట్ మావగారూ కాని కొంతమంది తాతలకు స్వార్ధం జీర్ణించి పోతే ఆ పుట్టే మనవడు తాతగారి జుట్టు పీకుతాడు గాని తండ్రి వొళ్ళో కూర్చోలేడు అన్నది అమల

ఇదేదో పెద్ద కాంప్లెక్స్ ట్రబుల్ అనుకున్నాడాయన ఇంత పెద్ద కాంప్లెక్స్ సెంటెన్స్‌నీ బిట్ క్వశ్చన్సుగా మార్చి జవాబులు రాబడదామనుకున్నాడాయన ఆ రోజు శనివారం కోర్టుకి శలవయినా పార్టీలు పుట్టి మునిగినట్లు వచ్చి కూర్చున్నారు కాని ఇవాళ ఈ పీజ్‌లెస్ కేసుకే ప్రాదాన్యత ఇచ్చాడాయన

ఇంతకీ నేను తాత నవుతానా లేదా?

నిన్నటి వరకూ నేనూ ఆ కోరికతోనే ఉన్నాను ఈ ఉదయం ఐదున్నర నుంచీ ఆ కోరికను పోస్ట్‌పోన్ చేసుకున్నాను


కారణం

మావగారి స్వార్ధ పరాయణత్వం

కంచంలో చెయ్యి కడుక్కొని భార్య చెంపలు

వాయిద్దామనుకున్నాడాయన కాని తమాయించు కున్నాడు భార్య భారతి వైపు కోపంగా చూసేడు

మీరు కోడలు మాటలు విని నా మీద మండి



పడుతున్నారుగాని కోడలు మనస్సుని అర్థం చేసుకోడం లేదు లోపలికి డిగ్రీ ఉన్నది

భార్య మాటల్లోనూ ఏంత దోంటి కనిపించింది ఇద్దరి దండయాత్రనూ తను భరించక తప్పదు ఈ దండయాత్రకు ప్రాదాన్యత ఉన్నట్టే అనిపించింది

మనోవ్యదకు కారణం? ముద్దు నవ్వులూ కోడలు వైపు చూసి అన్నాడాయన

మీరు పేరెన్నికగన్న లాయరు మీ తెలివి తేటలకీ సహృదయతకీ సంపాదనకీ లీగల్ బ్రెయినికీ అందరూ హారతి పడతారు కాని మీలో ఒక్క పెద్ద దుర్గుణం ఉన్నది మావగారూ అని తనగదిలోకి వెళ్ళింది కళ్ళు తుడ్చుకుంటూ అమల

ఇంతటి అభాండానికి కారణం అంతటి లాయర్‌కీ అర్థం కాలేదు బోజనం ముగించాడాయన

భారతీ! కోడలు మనో వ్యదకు కారణం

శ్రీకాంత్‌ని అడగండి

కొడుకు శ్రీకాంత్‌ని అడిగాడాయన అమల మనోవ్యదకు కారణం ఎమిటని

అమల మనోవ్యదకు కారణం నాకూ తెలీదు నాన్నగారూ అమ్మ చెప్పలేదా ఎంతయినా ఆడవాళ్ళ గొడవలు మగవాళ్ళకు అర్థంకావు [illegible]

ఆఫీస్ ... ల్వింగ్ చైర్లో కూర్చుని సిగిరెట్ పొగవదులూ తాపీగా ఆలోచిస్తున్నాడాయన ఈ గాలి వానకు కూ దొరకనే లేదు

శ్రీకాంత్ డ్రెస్ చేసుకొని ఎక్కడికో వెళ్ళబోతున్నాడు రెండో వాడు భారత్ తన రూంలో పోర్టబుల్ టీ వీ లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడు

ఆగదిలో వున్న మూడు కుర్చీల్లో నలుగురు స్నేహితులు బెడ్ మీద మరో నలుగురు కూర్చున్నారు అందరికీ క్రికెట్ ఇష్టం లేదు ఇద్దరు రికార్డ్ ప్లేయర్ వేసుకుని ఆగదిలోనే డాన్స్ చేస్తున్నారు లోపల తలుపు బోల్ట్ వేసుకున్నారు

ఇంగ్లీషు మ్యూజిక్ ఇంపయిన పాట

తలుపు తట్టింది అమల దబ్ దబ్ దబ్ పదిసార్లు తలుపు తీశాడు భరత్

వాట్ వదినా

ఇది ఇల్లా క్లబ్బా

ఇంట్లో ఉన్న క్లబ్బు మా అబ్బసొమ్ము

ముఖం చిట్లించి కోపంగా చూసేడు

'మీ అబ్బ సొమ్మయినా ఇంట్లో ఇట్లా బిహేవ్ చెయ్యటం పరువు తక్కువ స్టాప్ దట్ మ్యూజిక్ వాళ్ళని పంపించెయ్

ది సీట్ ఫైరూమ్ అండ్ దే ఆర్ మై బూజమ్ ఫ్రెండ్స్ తలుపు నెమ్మదిగా వేశాడు అమలకు కోపం రాలేదు నిశ్చేష్టురాలూ కాలేదు ఈ సంఘటన చాలా రోజుల్నుంచీ చూస్తున్నదే

మూడోవాడు జయగోప తనగదిలో తలుపు వేసుకొని సెక్స్ పత్రిక చదువుతూ చెయ్యిచాచి గోడనున్న బజర్ నొక్కాడు

పనిమనిషి రత్తమ్మ వచ్చింది

ఏం బాబూ అన్నది

చూడూ వదిన్నిగాని అమ్మనుగాని స్ట్రాంగ్ టీ తెమ్మను నువ్వు తెస్తే రెవిష్ చెయ్యను"

రత్తమ్మ వెళ్ళి చెప్పింది అమల టీ కప్పు తీసుకుని నెమ్మదిగా గదిలోకి వెళ్ళింది.

గోపీ లేచి కూర్చుని పత్రిక మూసి బెడ్ కింద పెట్టేడు

అక్టోబర్ పరీక్షల్లో సెక్స్ ప్రశ్నలు వస్తయ్యా గోపీ టీ కప్పు చేతికి ఇచ్చి ఎదురుగా కుర్చీలో కూర్చున్నది అమల

ఇది జూలై నెల అక్టోబర్ ఇంకా మూణ్నెల్లు ఉన్నది వదినా కొంచం టెంపరరీ రిలాక్సేషన్. ప్రతి పత్రిక లోనూ అశ్లీలం ఎక్కడో ఉంటూనే ఉంటుంది అశ్లీలం కూడా జీవితంలో ఒక భాగం."

అతని రెండు దవడలూ వాయించింది అమల. ఖిన్నుడై తల్లితో కంప్లైంట్ చెయ్యటానికి వెళ్ళేడు జయగోపీ ఆవిడ మాట్లాడలేదు

ఆరాత్రి బెడ్‌రూం నంబర్ వన్‌లో "కోడలు మనస్తాపానికి కారణం అంతటి అడ్వొకేట్ గారూ మళ్ళీ అదే ప్రశ్న వేసేడు

ఈరోజున మనం ఇట్లా ఉన్నామంటే మీ మేధస్సు తెలివి తేటలూ వృత్తి పరంగా పేరు ప్రతిష్టలూ గౌరవ మర్యాదలూ అని అందరికీ తెలుసు ఆ పేరు ప్రతిష్టలూ గౌరవ మర్యాదల వల్ల మీ వ్యక్తిత్వం స్టేటస్ ద్విగుణీకృతం అయిందేకాని వెనక్కు తిరిగి చూస్తే వెన్ను లో నుంచీ వణుకూ చలీ అన్నది భారతి

నావల్ల మీరు పడుతున్న ఇబ్బందులు ఏమిటో అదో రకంగా చూస్తూ అన్నాడాయన

శ్రీకాంత్‌కి మీరు ఉద్యోగం ఎందుకని ఇప్పించ లేదు

ఇదా కోడలి కోపానికి కారణం అని నవ్వేశా రాయన

"అంతే కాదు. వాడికొక గరల్ ఫ్రెండ్ కూడా"

ఇప్పుడు నిశ్చేష్టుడై చూసాడాయన.

"ఎవరా అమ్మాయి?"

"అమ్మాయి ఎవరయినా, మీ నిర్లిప్తతే పెద్దవాడి భవిష్యత్తుని పాడు చేసింది."


"నా నిర్లిప్తత....?!" అడ్వొకేట్‌గా కొన్ని వందల కేసులు ఆయన టేక్ చేసినా, ఇలాంటి కేసు ఆయనకు సందర్భపడలేదు. నేను ఏ విషయంలో నిర్లిప్తతగా ఉన్నాను అని తనను తనే ప్రశ్నించుకున్నాడు. పది నిమిషాలు గడిచినా ఆయనకు సమాధానం దొరకలేదు. తన పిల్లల విషయంలో తను చేసిన తప్పేమిటి?

"శ్రీకాంత్‌కు ఉద్యోగం మీరు ఇప్పించలేరా" మళ్ళీ అదే ప్రశ్న వేసిందావిడ. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పటానికి ఆయనకి తన స్టేటస్ అడ్డొచ్చింది. అయినా తన ఉద్దేశ్యం చెప్పక తప్పదు.

"నా గౌరవ ప్రతిష్ఠలూ, పరువుమర్యాదలూ, అంతస్థు హుందాతనం, అందరికీ తెలుసు. బి. కాం. తప్పిన నా కొడుక్కి ఏదయినా ఉద్యోగం ఇమ్మని ఎవరినయినా అడగడం. నాకు సిగ్గుచేటని నీకు తెలియదా భారతీ."

భర్త ఆ విధంగా మాట్లాడుతుంటే ఆయన స్టేటస్ చుట్టూ డెకరేషన్ చేసి, భావాలంకరణతో ఆ అందాన్ని ఇంకా అందంగా తీర్చి దిద్ది తాను మురిసి పోయిన రోజులు ఆవిడ మర్చిపోలేదు సాటివారిలో సంఘంలో తమ కుటుంబ గౌరవ ప్రతిష్ఠలు ఆయన ప్లీడరీ వృత్తితో అమోఘంగా ఇనుమడిస్తుంటే ఆ సంతోష తరంగాలలో అభినందన పన్నీటి జల్లుతో పొగడ్తల సుగంధ పరిమళ సువాసనలలో సేదతీర్చుకుని ఆ సౌభాగ్యానికి పొంగిపోయేది ఆ రోజుల్లో

ఇప్పుడు ముగ్గురు కొడుకులూ అదే వాతావర



ణంలో పెరిగి అప్రయోజకత్వంలో పోటీ పడుతున్నారు

"మన పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్ది వాళ్ళకు రెక్కలొచ్చేదాకా చూడటం మీ బాధ్యత వో లాయరుగా కోర్టు కేసుల కోసం ఎవర్నైనా మీరు యాచించటం మీకు అగౌరవం కావచ్చు అట్లాగే వాళ్ళ భవిష్యత్తుకోసం ఉద్యోగం కోసం మీకు కావలసిన వాళ్ళను యాచించడంలో తప్పు అధర్మం లేనేలేదు ఈ విషయంలో మీరు మీ బాధ్యతను విస్మరించారు ఇంకా ఇంకా విస్మరిస్తున్నారు అదే నా బాధ కోడలి ఆవేదన

అసలు విషయం ఆయనకు అర్థం అయింది కాని స్టేటస్ బాగా అడ్డు వచ్చింది

"భారతీ నేను నా కొడుకుల కోసం సంఘంలో సాటివారిలో నా ఆత్మగౌరవాన్ని చంపుకొని ఆత్మ న్యూనతాభావాన్ని ఆహ్వానించి అయినవాళ్ళూ కానివాళ్ళ ముందూ తలవంచి మా అబ్బాయికి ఉద్యోగం ఇవ్వండి అని నేను ఎవర్నీ యాచించను నా బాధ్యతను విస్మరిస్తున్నానని నువ్వే అంటున్నావు

నేను చేసిన చేస్తున్న ప్రతి విషయంలోనూ బాధ్యతాయుతంగానే ప్రవర్తిస్తున్నాను డొనేషన్లుకట్టి ట్యూషన్లుపెట్టి ఫీజులుకట్టి శ్రీకాంత్‌ని కాలేజీలో చేర్పిస్తే వాడు కొన్ని పేపర్లకు పరీక్షకు వెళ్ళకుండా వెళ్ళానని నిర్భయంగా చెప్పటం నా తప్పా? కొశ్చన్ పేపర్ చూపించమని అడిగితే ఒక ట్యుటోరియల్ కాలేజ్ లెక్చరర్ తీసుకున్నాడని వాడు ఏ అనుమానం కలుగకుండా చెప్పటం నాతప్పా? వాడి ప్యాకెట్ మనీ నెలకు రెండు వందలు ఇస్తుంటే చాలదని వాడు గొడవ చేస్తుంటే మరో యాభై ఇవ్వండని నువ్వు చెప్పినప్పుడు నీ మాటను మన్నించి మరో యాభై ఇవ్వటం నా తప్పేనా భారతీ అన్నాడాయన

అయన మాటా సబబేనని అనిపించింది అయినా చేతులు కాలాయి ఆ కాలిన బొబ్బలు ఆవిడని బాధపెడుతున్నాయి పలకరించనా వద్దా అని చూస్తున్నది కన్నీరు

ఇటువంటి బి కాం తప్పిన శ్రీకాంత్‌కి ఉద్యోగం ఇవ్వమని ఎట్లా అడగను భారతీ

ఆవిడ కన్నీటిధారలే ఆవిడకు తాత్కాలిక మనశ్శాంతిని ప్రసాదించాయి

బెడ్‌రూం నంబర్ టూలో -

ఇవాళ నీ ముఖం ఎందుకో కందగడ్డలా ఉన్నది అన్నాడు అమలతో శ్రీకాంత్

మీరు తెచ్చిన కనకాంబరం రంగు చీరలో

అతను అర్థం చేసుకున్నాడు

ఈ నిత్య దరిద్రపు ముఖాన్ని చూశాక ఓ గరల్ ఫ్రెండ్‌తో కులాసాగా బట్ ఐయామ్ నాట

బాటిల్‌బాయ్ లైక్‌మై ఫాదర్

పరుపు మీద నుంచి లేచి వెళ్ళి సోఫాలో కూర్చున్నది అమల

డియర్ సర్ ఆ డైలాగ్‌ని వాడవలసింది నేను కాని భర్త మీద ఉన్న గౌరవం ప్రేమానురాగాలవల్ల అంత గొప్పమాటను అని ఆ మాటకున్న విలువకు ఆ గౌరవాన్ని ఆపాదించలేక పోయాను గరల్ ఫ్రెండ్ కనకాంబరం రంగు చీరె అడిగిందా

ఎస్ అమలా! యదార్థవాదీ తండ్రి విరోధీ అన్నారు సవ్యంగా ఆలోచిస్తే ఎప్పుడూ అపసవ్యమైన జవాబులే వస్తాయ్యి మా నాన్నగారు తన పార్టీలూ కేసులూ ప్లీడరు సవాళ్ళు వాదప్రతివాదనలూ ఫీజులూ క్లబ్బులూ స్టేటస్ కోసం మందు పార్టీలూ దండలూ పొగడ్తలూ ఇట్లా తమ గౌరవ ప్రతిష్ఠల కోసమే పాకులాడారు కాని నేను చదువుతున్నానో లేదోనని ఒక్కసారి కాలేజీ స్టాఫ్‌నో ట్యూషన్ లెక్చరర్‌నో అడిగారా

తండ్రిమీద బాణాలు సంధించారని గ్రహించింది అమల ఇప్పుడే ఈయనకు జ్ఞానోదయం కలిగించాలి నెపాన్ని నెపంతోనే ఎదుర్కోవాలి

ఫీజులు కట్టి ట్యూషన్లు ఏర్పాటు చేసి పాకెట్‌మనీ ఇచ్చి చదువుకోండి బాబూ అంటే మీరు బాధ్యతా రహితంగా ప్రవర్తించి పరీక్షలు ఎగ్గొట్టటం ఆయన తప్పుకాదు మీ అజ్ఞానం బవిష్యత్తు ఏమిటో తెలీని తెలుసుకోవాలనే ఆరాటంలేని జులాయి మనస్తత్వం ఇది మావగారి తప్పుకాదు మీ తప్పు

శ్రీకాంత్ భార్యను దగ్గరకు తీసుకోబోయాడు

ప్లీజ్ ఈ సంసార సుఖం ప్రతిరోజూ ఉండేదే కాని జీవిత సంఘటనలు పునశ్చరణ చేసుకునే సమయం సందర్భం ప్రతిరోజూ రాదు నా ప్రశ్నలకు మీరు సరయిన సమాధానాలు చెప్పి మీ తప్పులు ఒప్పుకొని మిమ్మల్ని మీరు తీర్చి దిద్దుకుంటానంటే మీరు చెప్పినట్లు దాంపత్య సుఖాన్ని

వెలుగు చీకట్లతో అరగంట గడిచింది

భార్య మాదిరి కాకుండా జడ్జీలా ప్రశ్నలు వెయ్యి వాది ప్రతివాదిలా నేనే సమాధానాలు చెప్తాను నా తప్పు నాకు తెలుసు కాని ఒక్కమాట


భార్యకు నెలతప్పించాను నేను తండ్రిని కాబోతున్నాను అని తన మగతనానికి పొంగిపోయినందువల్ల లాభంలేదు ఆ గర్భవతి అయిన భార్యకు కావలసిన మందులు ఇప్పిస్తేనే ఆ బాధ్యతను బాధ్యతాయుతంగా నెరవేర్చినట్లు అవుతుంది ప్లీజ్ పుట్ యువర్ క్వశ్చన్స్

ఇద్దరూ ఎదురెదురుగా చెరో కుర్చీలో కూర్చున్నారు

మీరు బి కాం తొప్పొరు డిగ్రీ ఉన్న నన్ను పెళ్ళి చేసుకోవటంలో అంతరార్థం ఇదివరకు ఇంత విమర్శగా ఈ విషయాలు మనం మాట్లాడుకోలేదు కోపంవద్దు ఆన్సర్ టుది పాయింట్

అరి చేతిలో రేఖల్ని అరనిమిషం చూసుకుని గొడ్డొచ్చిన వేళ అనే పాత కాలపు సామెత అప్లై చేసింది మా అమ్మ మీ పుట్టింటివారూ ఆర్థిక స్తోమత లేనివారు కావటంచేత ఒప్పుకున్నారు మా ఆస్తి అంతస్థు చూసి నువ్వూ సరేనన్నావు నాన్నగారి పరిస్థితి చూస్తూ సుపీరియారిటీ కాంప్లెక్స్‌తో నాకేంలే అనే ధీమాతో డబ్బు ఖర్చుపెడుతూ నేను బాధ్యతా రహితంగా తిరిగినప్పుడు నన్ను నాన్నగారు సకాలంలో మందలించలేదు నా సుపుత్రులు నా స్టేటస్‌కు తగినట్లు ఉన్నారని ఆయన అపోహతో సంతృప్తి పడ్డారు గాని మమ్మల్ని ఆయన కన్నెత్తి చూసి పట్టించుకోలేదు ఆ నేరం మాదికాదు నాన్నగారిది

ఈ అబిప్రాయం అమలకు రుచించలేదు తండ్రి



గొప్పతనాన్ని చూసి కొడుకులు చదువుకోకుండా ఫాల్స్ ప్రెస్టేజ్‌తో నిరక్ష కుక్షిగా తయారవటం ఆ కన్నవారి తప్పేగాని ఆ సుపుత్రుల తప్పు కాదంటారు అట్లాఅని సంతృప్తి చెందటం ఆత్మవంచన కాదంటారా

చిరునవ్వుతో కుర్చీలో నుంచి లేచి సిగరెట్ వెలిగించాడు శ్రీకాంత్

మైడియర్ బెటర్‌హాఫ్ ఆత్మవంచన చేసుకున్నది తండ్రిగాని తనయుడుకాదు నా పదిహేనవ సంవత్సరంలో నైన్త్‌క్లాస్ చదువుతున్న రోజుల్లో ఓ జేబులో ట్రిబుల్‌ఫైవ్ సిగరెట్ పెట్టె మరో జేబులో రెడ్‌విల్స్ సిగరెట్ పెట్టె దాచుకుని ట్రిమ్‌గా తయారయి, ట్రంక్‌రోడ్ సెంటర్లో జపాన్ సిజర్ లైటర్‌తో సిగరెట్ వెలిగించుకుని దర్జాగా కాలుస్తూ సెక్స్ పత్రిక చదువుతూ నిల్చున్నప్పుడు ఈ నంబర్‌వన్ అడ్వొకేట్‌గారు చూసి ఇంటికొచ్చాక కూడా నన్ను మందలించక పోతే ఆత్మవంచన ఎవరిది అర్థాంగీ? నా జేబులో సిగరెట్‌పెట్టె చూసి అమ్మనన్ను చీవాట్లువేసి నాన్నగారికి చెపితే ఆయన కళ్ళజోడు సవరించుకుని హిందూ లా చదువుతూ నువ్వు మందలించు అని అమ్మను పురమాయించి నన్నసలు కేకలెయ్యక పోవటం ఎవరి ఆత్మవంచన పూర్ణాంగీ అన్నాడు

నిరుత్తరు రాలైంది అమల

బెడ్‌రూం నంబర్ త్రీలో-

లాయర్ విశ్వనాథ్‌గారి రెండో కొడుకు బరత్ రాత్రి పదిన్నర వరకూ ఆలోచిస్తూ పడుకున్నాడు ఆటోగ్రాఫ్‌ల పుస్తకాలు అరడజను ఉన్నాయ్యి

వాల్యూం వన్– తెలుగు హీరోలు

వాల్యూం టూ– తెలుగు హీరోయిన్‌లు

వాల్యూం త్రీ– తెలుగు సపోర్టింగ్ హీరో హీరోఇన్‌లు

వాల్యూం ఫోర్– తెలుగు సినీ ఆర్టిస్టులు

వాల్యూం ఫైవ్– తెలుగు డైరెక్టర్లు మ్యూజిక్ డైరెక్టర్లు

వాల్యూం సిక్స్– ఇతర బాషల నటీనటులు

ఆ టౌన్‌లో ఓ అబిమాన సంఘం జాయింట్ సెక్రటరీ రేపు ఉదయం ఎనిమిదీ నలభైఆరు నిమిషాలకు ఓ కొత్త తెలుగు చిత్రం రిలీజ్

• స్వాగత వాల్‌పోస్టర్లు అభినందన కరపత్రాలూ నిలువెత్తు దండలూ (కటౌట్స్‌కి) తోరణాలు కట్టడం అంతా పూర్తయింది

పక్కనే సోఫాలో వర్కింగ్ కమిటీ మెంబర్ అజిత్‌ప్రసాద్ అతను తొమ్మిదిన్నరకల్లా వచ్చేశాడు ఈ రాత్రి అతను ఈ గదిలోనే నైట్‌హాల్ట్ అజిత్ ఈ పరీక్షాధికార్లకు సరయిన అవగాహన దూరాలోచన లేదు కొత్త తెలుగు చిత్రం విడుదల రోజున పరీక్ష పెట్టడం ఓ హైలైట్ అని వాళ్ల ఉద్దేశం నాలాంటి వాళ్ళు పరీక్షలు ఉండటంతో ఎంత మెంటల్ టార్చర్

ఏది కర్మ – ఏది ప్రయోజకత్వం

అనుభవిస్తున్నారో చూడు సూపర్ డాషింగ్, డేరింగ్ స్టార్ ఆఫ్ హీరోస్ కొత్త ఎక్సర్ పస్ట్‌షో పస్టడే చూట్టానికి వీల్లేక పోయింది కదా ఈ అర్థంలేని పరీకతో టౌన్ జాయింట్ సెక్రటరీనై ఉండి నేను ఎక్సర్ మానటం ఎండ్‌లెస్ షేమ్

పోనీ పరీక్ష అయ్యాక మ్యాటినీకి వెళ్లు మేమూ మళ్ళీ వస్తాం నీ తరపున పూలు నేను చల్లుతాను

డామ్‌షేమ్ ఓ చిన్న ఐడియా స్క్రీన్‌మీద ఎక్సర్ టైటిల్స్ ఎనిమిది నలభై ఆరుకి పడతయ్యి ప్రీవ్యూ ఇన్‌పర్‌మేషన్ ప్రకారం ఆన్‌ది స్క్రీన్ మన హీరో ఎపియరెన్స్ ముప్పైఆరు నిమిషాల తరువాత అంటే తొమ్మిదీ ఇరవైరెండు నిమిషాలకి అంతేనా

అవును గురూ

సో పరీక్ష పదింటికి స్కూటర్ మీద అరగంటలో చేరొచ్చు కాలేజీకి కాకపోతే ఒక్కటే డిసప్పాయింట్‌మెంట్

ఏమిటది

హీరోయిన్‌తో పస్ట్ డ్యూయట్ సాంగ్‌కి నేను ఎగ్జామినేషన్ హాల్లో ఉంటాను నా తరపున పేరు చెప్పి రెండు ఈలలువేసి మూడు గులాబీలు స్క్రీన్‌మీదికి విసిరెయ్యి మొదటి అపియరెన్స్ సీన్ వరకే నాకు ప్రాప్తం

నిట్టూర్చాడు బరత్ ఆ డ్యూయెట్ సీక్వెన్స్‌లో అబిమాన హీరో స్టెప్స్‌ని ఊహించుకుని మనసులో ఆనందించాడు

బరత్ కళ్ళల్లో ఆనందబాష్పాలు

బెడ్‌రూం నంబర్ ఫోర్‌లో

లాయర్ విశ్వనాథ్‌గారి మూడో కొడుకు జయగోపీ

అక్టోబర్‌లో టెన్త్ పరీక్షలకు వెళ్లాలి చదువుయందు శ్రద్ధ నార్మల్ మినిమమ్ కర్టెసీ అన్నట్టు మినిమమ్ మార్కులు వచ్చి ఆర్డినరీగా పాసయితే చాలనే మనస్తత్వం కాని ఆ మినిమమ్ మార్కులు వచ్చే సూచన కనిపించటంలేదు.

కంబైన్డ్ స్టడీస్ కోసం రెండేసి రోజులకు ఒక్కొక్క క్లాస్ మేట్ వస్తాడు లేదా తనే వాళ్ళింటికి వెడతాను అట్లా వెళ్లానని ఇంట్లో చెప్పి సినిమాకు వెళ్లటం అద్దె పుస్తకాల షాపులో సెక్స్ పుస్తకాలు చదవటం అతని హాబీ

ఈ కళ్ళు ఎవరివి?

ఈ ముక్కు ఎవరిది?

ఈ నుదురు ఏ తారది?

ఈ పెదవులు ఏ తారవి?

ఇలాంటి పోటీల్లో విదిగా పాల్గొంటాడు ఇప్పుడు పరీక్ష హాల్లో కాపీలు ఎట్లాకొట్టాలి అనే సబ్జెక్ట్ మీద తన క్లాస్‌మేట్ రామనాదంతో ఆ రాత్రి చర్చ ప్రారంబించాడు

రామూ ఈ రోజుల్లో న్యాయానికి కూడులేదని అందరూ అనుకుంటున్నారు కోటి విద్యలూ కూటికొరకేకదా న్యాయమైన కూడు దొరకనప్పుడు అసలు విద్య ఎందుకూ?

బ్రదర్ న్యాయానికి కూడు లేదంటే అన్యాయానికి ఉన్నట్లేగా అంటే కావాల్సింది కూడే కనుక న్యాయాన్యాయాల విచక్షణ అక్కర్లేదు అసలు కూడు అనేది దారిద్ర్య రేఖకు అడుగున ఉన్నవారి బాష బోజనం అనేది మిడిల్ క్లాస్ వారి బాష మీ బాబుగారి లాంటి గౌరవ ప్రదమైన దనవంతులు వాడవలసిన బాష విందు బోజనం లంచ్ డిన్నర్ ఇత్యాది అంచేత అన్యాయం చెయ్యనిది ఇవన్నీ లబించవు

కిటికీలో నుంచీ వీదిలోకి సిగరెట్ విసరేశాడు రామనాదం

సో న్యాయాన్యాయాలకు కావలసింది విద్య ఇటీజ్ మస్ట్ వప్పుకున్నాను స్వాతంత్ర్యం అందరి హక్కు ప్రేమ యువతీ యువకుల వయస్సు హక్కు, అట్లాగే కాపీ కొట్టటం విద్యార్థుల పరీక్ష హక్కు అవునా? అన్నాడు జయగోపి

కరెక్ట్ చదివి బట్టీ పట్టటం మనవల్ల కానిపని ఈ సారి మనం పాసవాలి అంటే కాపీకొట్టాల్సిందే ఆ లిటరేచర్ కోసం సెకండ్ హ్యాండ్ బుక్ షాప్స్‌లో ఎంక్వయిరీ చేద్దాం అన్నాడు రామనాదం

★ ★ ★ ★ ★ ★

మరో వారం గడిచింది డాక్టర్ విజయ్ ప్రసాద్‌కి ఓ పెద్ద హోటల్లో పార్టీ ఏర్పాటు చేసేరు లాయర్ విశ్వనాథ్ మాసపత్రిక ఎడిటర్ నందకిశోర్ ఈ ముగ్గురూ పాతిక సంవత్సరాల నుంచీ స్నేహితులు నాలుగో వ్యక్తి పరశురాం ఓ ఇండస్ట్రియలిస్ట్ ఈ ముగ్గురికీ కావల్సిన వాడు

ఎ స సూట్ మొదటి రౌండ్ పూర్తయింది నలుగురూ మాటల్లో---

మనం ఇక్కడ ఇట్లా పార్టీ చేసుకుంటున్న సంగతి మన ఎల్లలకు తెలుసని నా ఉద్దేశం అన్నాడు విశ్వనాథ్

ఎం తెలిస్తే దిసీజ్ నాటె క్రైం ప్రబుత్వ ఖజానాకు పరోక్షంగా సహాయం చేస్తున్నాం ఎక్సైజ్ రెవెన్యూ నాలుగు వందల యాభై కోట్లు దాటింది ఎగ్రేట్ ఎచీవ్‌మెంట్ డాక్టర్ కామెంట్

మీ ఎల్లలు మందు కొట్టకండి మానాన్నగారూ అని ప్రబోదాత్మక గీతం పాడారా అంత దుర్మార్గులా మీ ఎల్లలు నో ది సీజే సోషల్ స్టేటస్ అన్నాడు నంద కిషోర్ సెకండ్ రౌండ్‌కి సీసా మూత తియ్యబోతున్నాడు చెయ్యి పుచ్చుకున్నాడు విశ్వనాథ్

ఎల్లలేం చేస్తున్నారు అడిగాడు విశ్వనాథ్

పెద్దవాడు హోల్‌సేల్ లిక్కర్ కంపెనీలో క్లర్క్ రెండోవాడు పెయింట్స్ షాప్‌లో సేల్స్‌బోయ్ మూడోవాడు ఓ చిన్న ఫ్యాన్సీ షాప్‌లో బాగస్తుడు అమ్మాయి ఇంటర్ తప్పి టైప్ నేర్చుకుంటూ ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు కూర్చోబోతున్నది చిరునవ్వుతో చెప్పి స్పూన్‌తో చికెన్ తీసుకున్నాడు

ఆర్యూ నాట్ ఎషేమ్డ్

ఎందుకు

ఎల్లల్ని వృద్ధిలోకి తీసుకురాలేనందుకు


మీ ఎల్లలు? తెలిసే ఈ ప్రశ్న వేశాడు నందకిషోర్

ఇంకా అదమ స్థితిలో అన్ని విషయాలూ చెప్పేడు

డాక్టరు ఇండస్ట్రియలిస్ట్ పరశురాం శ్రోతలే అయినారు

డాక్టర్ బాబూ మీ ఎల్లలు అన్నాడు పరశురాం

తన ముందున్న గాజు గ్లాసును తీసి పగుల గొట్టేడు డాక్టర్ ఆయన కోపం తారాజువ్వలా తారస్థాయికి వెళ్ళి మళ్ళీ దిగి వచ్చింది



ఫ్రెండ్స్ నేనసలు పేషంట్స్‌తో సతమతమౌతూ నా భార్యా ఎల్లల్ని గురించి ఆలోచించడం లేదు. భార్యా భర్తల బెడ్‌రూం ఒకటే గనక, పరస్పర అవసరాలు ఇద్దరికీ ఉండంచేత భార్యను మాత్రమే చూస్తున్నాను గాని పిల్లల విషయం పట్టించుకోవడం లేదు. అయినా నా ముగ్గురు పిల్లలూ పన్నెండేళ్ల లోపు వాళ్ళు. నా భార్య వారికి తల్లే కాదు, తండ్రికూడా. ఆవిడే గార్డియన్. వాళ్ళని తీర్చిదిద్దవలసిన బాధ్యత ఏనాడో ఆవిడకే వప్పగించాను. నేను ఆర్థిక తండ్రినే కాని, సంరక్షక తండ్రిని కాను. అందులో ఈ కాలపు పిల్లల్ని దార్లో పెట్టే తెలివి తేటలూ, మేధస్సు, ఓపికా, టెక్నిక్ నాకు లేదు అన్నాడు డాక్టరు

మేదస్సు టెక్నిక్ అంటే ప్రశ్నించాడు విశ్వనాథ్

ఎల్లల్ని ఏదో బ్రహ్మాండమైన చదువు చదివించి గొప్ప ఉద్యోగస్థుల్ని చేద్దామనే సామాజిక బావంతో అధికారాన్నంతా తమ గుప్పెట్లోనే పెట్టుకుని ఏమీ చెయ్యలేక వాళ్ళ పతనానికి కారణ భూతులవుతారు కొందరు తండ్రులు నాబోటివారు సర్వాధికారాలనూ బార్యకే వప్పగిస్తారు కాకపోతే ఆ బార్య సమర్థురాలై ఉండాలి అన్నాడు డాక్టర్

పరశురాం బావాల్లో కదలిక కలిగింది

నేను బార్యదే బాద్యత అంతా అనే సిద్ధాంతాన్ని వప్పుకోను ఎల్లల విషయంలో బార్యాబర్తల బాద్యత చెరిసగం మా పెద్దవాడు డాక్టర్ ఎం డి విశాఖపట్నంలో ఉన్నాడు రెండో వాడు ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్ మూడో వాడు ఎ ఏ చేస్తున్నాడు నాలుగో వాడు బి ఇ మెకానికల్ రెండో సంవత్సరం చదువుతున్నాడు ఐదో వాడు ఇంటర్ చదువుతున్నాడు వీళ్ల కోసం నేను ఎన్నిపాట్లు పడ్డానో ఇంకా పడుతున్నానో ఆ పరమాత్ముడికి ఎరుక నావ్యక్తిత్వం నా సహనం నాస్టేటస్ అంతా మరిచి పోయి వాళ్ళ పురోబివృద్ధికోసం చెయ్యవలసిందంతా చేశాను ఇంకా చెయ్యవలసింది ఎంతో ఉన్నది కర్త కర్మ క్రియల యందు నమ్మకం కూడా ఉండాలి అన్నాడు పరశురాం

మరో రెండు రోజులు గడిచాయి ఆ రోజు సాయంత్రం లాయర్ విశ్వనాథం ఇంటికొచ్చే సరికి శ్రీకాంత్ ఫోన్లో ఎవరితో నో పర్షణ పడుతున్నాడు అయన నల్లకోటు విప్పి డ్రెస్ మార్చుకుని టిఫన్ చేసి ఆఫీస్ రూం లోకి వచ్చేసరికి అరగంట దాటింది

ఆఫీస్ రూంలో పార్టీలు ఇవతల రూంలో కొన్ని లా పుస్తకాలు ఐ పి సి ఎవిడెన్స్ యాక్ట్ చదువుతూ శ్రీకాంత్ ఎదురుగా ఓ కొత్త వ్యక్తి

తండ్రి రాగానే తను కుర్చీలో నుంచీ లేచి ఇవతల కుర్చీలో కూర్చున్నాడు శ్రీకాంత్ ఆ కొత్త వ్యక్తి ఆయనకు నమస్కరించాడు

వీరు జానకి రామయ్యగారు ఇందాక ఫోన్లో



గణిత శాస్త్రఖని అద్భుత మేధావి రామానుజన్

గణిత శాస్త్రంలో అద్భుతమైన ప్రతిబను ప్రదర్శించి అతి చిన్న వయస్సులోనే కన్ను మూసిన బారతీయ మహా మేదావి శ్రీ శ్రీనివాస్ రామానుజన్ శతజయంతి డిసెంబరులో మద్రాసులో జరుగుతుంది ఈ సందర్భంగా మద్రాసులో అంతర్జాతీయ సదస్సులు కూడా నిర్వహిస్తారు

రామానుజన్ దక్షిణ బారత దేశంలో - తమిళనాడులో 1887 డిసెంబరులో జన్మించారు అయన తను కనిపెట్టిన అద్భుతమైన 4 000 గణిత శాస్త్ర సూత్రాలను మూడు మామూలు నోట్ పుస్తకాల మీద చిత్తుకాగితాల మీద మాత్రం రాసి పెట్టి తన 32వ ఎటనే కన్నుమూశారు

ఒక మామూలు గుమాస్తా కుమారుడైన రామానుజన్ తన స్వస్థలమైన కుంబకోణంలోని పాఠశాలలో విద్యాబ్యాసం చేసి ఆ తర్వాత అక్కడి నుండి గణత శాస్త్రానికి సంబంధించిన సృజనాత్మక అన్వేషణకు ఎయల్దేరారు తన సొంత మేదాశక్తితో గణిత శాస్త్ర సూత్రాలపై పరిశోదన జరిపారు

రామానుజన్ తాను కనిపెట్టిన వాటిలో 100కి పైగా ఆదునిక గణిత సిద్ధాంతాలను ఎట్టి రుజావులు లేకుండా పాశ్చాత్య ప్రపంచంలోని ప్రముఖ సాంకేతిక విషయాల పత్రికలకు పంపించారు అతడి మేదాశక్తిని స్వయం ప్రతిబని ప్రసిద్ధ బ్రిటిష్ గణిత శాస్త్రవేత్త జి హెచ్ హార్డీ గుర్తించి 1913లో రామానుజన్‌ను కేంబ్రిడ్జి యూనివర్సిటీకి తీసుకెళ్ళారు

రామానుజన్ సుమారు ఆరేళ్ళ పాటు ఇంగ్లండులో ఉన్నారు అయనకి రాయల్ సొసైటీలో పెలోషిప్ లబించింది స్వల్ప అస్వస్థత అనంతరం 1919 లో ఆయన స్వదేశానికి తిరిగి వచ్చారు అయితే ఆ మరుసటి సంవత్సరమే ఆయన క్షయ వ్యాదితో కన్నుమూసారు

88 ఎళ్ల వృద్ధురాలైన రామానుజన్ సతీమణి శ్రీమతి జానకీ అమ్మాళ్‌కి ఇటీవల హిందూజా పౌండేషన్ వారు 20 వేల రూపాయల నగదు బహూకరించారు ఆమెకు నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్ చెల్లించే ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆ సంస్థ ప్రకటించింది రామానుజన్ శతజయంతి సందర్భంగా హిందూజా పౌండేషన్ రెండు రకాల స్కాలర్ షిప్‌లను కూడా ప్రవేశపెట్టింది

జార్జి ఆండ్రూస్ అనే పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ గణిత శాస్త్ర వేత్త రామానుజన్ నోట్ పుస్తకంపైన -130 పేజీల చిత్తు కాగితాల మీద రాసిన అంశాలను ఒక క్రమంలో కూర్పు చేయడానికి ఏళ్ల తరబడి శ్రమించాయి డాక్టర్ ఆండ్రూస్‌కి ఈ నోట్స్ 1976లో కేంబ్రిడ్జ్ లోని ట్రినిటీ కళాశాల గ్రంథాలయంలో దొరికింది

గణిత శాస్త్ర వేత్తలు ఒక అర్ధ శతాబ్దం పాటు సాధించ లేక పోయిన విషయాలను రామానుజన్ సాధించినట్లు డాక్టర్ ఆండ్రూస్ తెలుసుకున్నారు

ఆల్జీబ్రాయిక్ అంశాలను విశ్లేషించ గల ప్రత్యేక ప్రోగ్రాం లను కలిగి ఉన్న కంప్యూటర్లు రామానుజన్ సిద్ధాంతాల వెనుకగల ఆలోచనలను సాదారణ గణిత శాస్త్రజ్ఞులు కూడా తెలుసుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి ఆదునిక బౌతిక శాస్త్రం కూడా కాస్మాలజీ కి చెందిన సూపర్‌స్టింగ్ థీరీ నుంచి మాలిక్యూలర్ వ్యవస్థల 'స్టాటిస్టికల్ మెకానిక్స్ వరకు నంబర్ థీరీ కాంప్లెక్స్ అనాలిసిస్ ల అన్వేషణపై ఎక్కువ ఆధార పడుతోంది ఇవి రెండూ కూడా రామానుజన్ తన సొంత ప్రపంచంలో ఊహించినవే

రామానుజన్ తన చరమ దశలో కేవలం ఒక్క ఏడాదిలో జరిపిన కృషి ఒక మహా గణిత శాస్త్రజ్ఞుని జీవిత కాలపు కృషికి సమాన మని విస్కాన్సిన్ యూనివర్సిటీ పరిశోదకుడు రిచర్డ్ యాస్కే పేర్కొన్నారు

గణిత శాస్త్రవేత్తగానే గాక మానవ మస్తిష్కం ఎట్టి అద్భుతాలను చేయగలదో రుజువు చేయడంలో కూడా రామానుజన్ ప్రాముఖ్యం వహించారని డాక్టర్ యాస్కే అన్నారు ఇలాంటి సామర్థ్యం గల వారు ఎంతో అరుదుగా ఉంటారు వారు ఎంతో విలువైన వారు అని ఆయన అన్నారు (యు ఎన్ ఐ ఎస్)

ఏది కర్మ – ఏది ప్రయోజకత్వం

మాట్లాడుతున్నది వీరితోనే మన భరత్ వాడి అభిమాన హీరో కొత్త సినిమా టికెట్లు రెండు ఇవాళ ఫస్ట్ షోకి ఎవరి చేతనో వాళ్ళమ్మాయికి పంపాట్ట మీతో కంప్లైంట్ చేద్దామని వచ్చారు అని రెండు టికెట్లు ఆయనకు ఇచ్చాడు శ్రీకాంత్

మీ అమ్మాయి మా భరత్ పరిచయస్తులా క్లాస్‌మేట్సా టికెట్లు ఎవరిచేత ఎప్పుడు ఎట్లా పంపించాడు వేరే ఉత్తరం కూడా ఉన్నాయా ఒక్క సారే అపరిచయస్తురాలికి సినిమా టికెట్లు ఎందుకు పంపిస్తాడు మీ అమ్మాయిని కూడా తీసుకు వస్తే బావుండేదేమో అన్నాడాయన

ఆ పిల్ల తండ్రి కోపాన్ని దిగమింగుకున్నాడు సరే అన్ని విషయాలూ పోలీస్ డిపార్ట్ మెంట్ వారే చూసుకోండి అంతదాకా ఎందుకని కన్నతండ్రిగా కొడుక్కి బుద్ధి చెప్తారని వచ్చాను మీలో లీగల్ మనస్తత్వాన్నే చూశానుగానీ కన్నతండ్రి బాధ్యత కనిపించలేదు మీ అడ్వొకేట్ ఇన్‌డివిడ్యుయాలిటీ మీ కడుపున పుట్టిన బిడ్డల్ని తీర్చిదిద్దలేక పోయింది క్షమించండి వెళ్ళొస్తాను అని వెళ్ళిపోయాడాయన

సెర్విణ్ణుండి తేరుకుని భరత్ వచ్చాక ఆ ఇరవై రెండేళ్ళ వాడినీ బెల్టు తీసుకొని వాతలు తేలేట్లు బాదాడు పది నిమిషాలు ఓర్చుకుని శరీరాన్ని వప్పగించాడు భరత్ ఇక ఓర్చుకోలేక ఎదురు తిరిగి ఆ బెల్టుని లాక్కుని కిర్సనాయిలు పోసి తగలబెట్టి ఆ మసి చూడిదను వళ్ళంతా రాచుకున్నాడు భోజనం చేసి తన గదిలో పడుకున్నాడు ఒక రాత్రి వేళ తల్లి వెళ్ళి చూస్తే భరత్ గదిలో లేడు అప్పుడు అర్ధరాత్రి రెండున్నరయింది

* * * * *

భరత్ కనిపించటం లేదని నందకిషోర్‌కు ఫోన్ చేసేడాయన మరో అరగంటలో వచ్చాడు నందకిషోర్ విషయాలు చెప్పేడు విశ్వనాథ్


ఇంత వరకూ నేనూ నా పత్రిక నా జర్నలిజం నా స్టేటస్ నా సన్మానాలూ ప్రశంసా పత్రాలు అభినందన సభలు ఎందరెందరో ఏర్పాటు చేసిన ఇంకా ఏర్పాటు చెయ్యబోతున్న పార్టీలే నా సర్వస్వం ఆనందమయ జీవితం అనుకున్నాను నేనూ నా పిల్లల విషయంలో బాధ్యతగా ప్రవర్తించనేలేదు వాళ్ళూ ఎడిటర్‌గారి పిల్లలనే అహంభావపు షోదాని కప్పుకుని తిరిగారే కాని తమ భవిష్యత్తును గురించి ఆలోచించనే లేదు తండ్రి స్టేటస్‌ని కప్పుకుని అదే రెడ్ కార్పెట్‌గా భావించి దానిమీద రాయల్ ఉయ్‌గా తిరిగే పిల్లల గతి ఇంతే తండ్రి టెలిఫోన్ కొడుకులకు కామధేనువు ఒక్క ట్రంక్‌కాల్ బిల్లుని తనుగా సంపాదించి కట్టలేని ప్రతి వొళ్ళు బలిసిన కొడుకూ తండ్రి స్టేటస్ మీద జీవితాన్ని పైలా పచ్చీస్‌గా గడిపేవాడే ఆవేదనతో అన్నాడు నందకిషోర్

శ్రీకాంత్‌కి ఏదో మాట్లాడాలని అనిపించింది ఈ మాటలతో ఆతనికీ ధైర్యం వచ్చింది.

సార్ ఒక్క సందేహం మా అమ్మగార్ని అడిగితే కర్మ అంటుంది మా నాన్న గార్ని అడిగితే అప్రయోజకులు అని మమ్మల్ని నిందిస్తారు ఏది కర్మ ఏది సత్యం కొన్ని వందల లా పుస్తకాలు ఉన్నాయి నేనూ వీలయినప్పుడు చదువుతున్నాను చిన్నప్పట్నుంచీ కన్న పిల్లల మీద దృష్టి ఉంచి వారిని సవ్యమైన రీతిలో తీర్చిదిద్దలేని తల్లి దండ్రుల్ని శిక్షించటానికి లీగల్ పాయింట్స్ ఏమయినా ఉన్నయ్యా మీరు బాధ్యతా రహితంగా అశ్రద్ధగా వదిలేసి నందువల్లే మేం ఇట్లా చెడిపోయాం మా భవిష్యత్తును నాశనం చేసుకున్నాం అని తండ్రి మీద నేరారోపణ చెయ్యటానికి చట్టంలో ఏదయినా ప్రొవిజన్ ఉన్నదా మీరే చెప్పండి అన్నారు శ్రీకాంత్

విశ్వనాథ్ నందకిశోర్ ఒకరినొకరు చూసు కున్నారు సమాధానం చెప్పలేక పోయారు

ఒకరిది లీగల్ బ్రైన్ మరొకరిది ఎన్నో విషయాల్నీ సమస్యల్నీ సంఘాన్నీ సమాజాన్ని రాజకీయాల్నీ వంటబట్టించుకున్న మనో విశ్లేషణా భావంతో ఆలోచించే కంప్యూటరైజ్డ్ బుర్ర కాని పిల్లల పెంపకం విషయానికొచ్చే సరికి ఇద్దరూ అట్టర్ ఫెయిల్యూర్ కారణం? స్టేటస్ అభిజాత్యం ఈ రెండూ కలిసి వారిపేరు ప్రతిష్టల్ని ద్విగుణీకృతం చేస్తూ పిల్లల జీవితాల మీద దెబ్బ తీసినయ్యి ఒక్క ప్రభుత్వోద్యోగి ఒక్క బ్యాంకు ఉద్యోగి ఒక్క ఇంజనీరు వారి పిల్లల్లో ఎవ్వరూ లేరు



శ్రీకాంత్ బి కాం పూర్తి చేస్తాడా? భరత్ తిరిగి ఇంటికి వస్తాడా? జయగోపీ కాపీ కొట్టకుండ టెన్త్ క్లాస్ పాసవుతాడా? అనేది సంచలనాత్మకమైన సమస్యకాదు నందకిషోర్ కొడుకులకి గవర్నమెంట్ ఉద్యోగమో బ్యాంక్ ఉద్యోగమో వస్తుందా అనేది ప్రధానమైన సమస్యకాదు, ఇట్లా ఈ సమాజంలో ఎందరో!

మరో వారం గడిచింది లాయర్ విశ్వనాథ్ గుళ్ళూ గోపురాలూ స్వాములవార్లు జ్యోతిష్కులు చుట్టూ తిరుగుతున్నాడు వీలయినపుడు తనూ అనుసరిస్తున్నాడు నందకిషోర్

శాస్త్రి గారు పురాణం చెప్తూ కర్మ సిద్ధాంతాన్ని గురించి చెప్తున్నారు

కర్మలు మూడు రకాలు ప్రారబ్ధ కర్మ ఈ జన్మలోనే అనుభవించ వలసినది (2) సంచిత కర్మ గత జన్మలో కూడ బెట్టినవి (3) ఆగామి కర్మ రాబోయే జన్మలలో ఫలించేవి ఆ కర్మలు ఎంతటి వారయినా అనుభవించక తప్పదు ఈ రోజుల్లో కపట చిత్తులూ డాంబికులూ, దుష్కార్యాలు చేసిన వారూ సుఖంగా జీవితాన్ని గడపటం చూస్తున్నాం అంటే వారు గతంలో చేసిన సత్కర్మ యొక్క మంచి ఫలితాలను ఇప్పుడు అనుభవించటం వల్ల మంచి జీవితాన్ని గడుపుతున్నారు ఇద్దరూ విన్నారు నిజమో కాదో వారికి అర్ధం కాలేదు

మరొక రోజున శాస్త్రి గారు చెపుతున్నారు

ఎవరు స్వశక్తి మీద ఏ ప్రయత్నమూ చేయకుండా ఆడంబరంగా తిరుగుతూ కాలాన్ని వ్యర్ధం చేస్తారో ఎవరు ఎంత మేధావి అయినా తన బాధ్యతను విస్మరించి సంచరిస్తారో అట్టి వానికి కర్మ పాశ సిద్ధాంతం అనే సూత్రం వర్తించదు మానవ జన్మ ఎత్తి నందుకు భవిష్యత్తుకై మంచి పునాదులు వేసుకునే శక్తి మనలోనే ఉన్నది

ఇద్దరూ ఇంటికి వచ్చారు భార్యా బిడ్డలతో ఈ విషయాలు ముచ్చటించారు

ఏది కర్మ ఏది సమర్ధత అనే సూత్రంలో నా దొక చిన్న సందేహం నాన్న గారూ మనదేశంలో ఉన్న రిజర్వేషన్ల కోటాల వల్ల కొన్ని వర్గాల వారు అనేక విధాలుగా ప్రయోజనాలు పొందుతున్నారు కొన్ని వర్గాల వారు ఈ కారణం చేత అప్రయోజకులుగా పరిగణించ బడుతున్నారు వారు చేసిన సత్కర్మలు ఏవి? వీరు చేసిన దుష్కర్మలు ఏవి? ఏది కర్మ ఏది బాధ్యత ఏది ప్రయోజకత్వం ఏది అప్రయోజకత్వం? అని ప్రశ్నించాడు హోల్ సేల్ లిక్కర్ కంపెనీలో గుమాస్తాగా పని చేస్తున్న నందకిషోర్ పెద్ద కొడుకు వరప్రసాదరావు

కోహినూర్



ఝల్లు మనే చల్లగాలులు విసిరి వీచే వేళ
జగమంతా ప్రకృతి ఒడిలో నిదురించే వేళ
వెచ్చని సుతిమెత్తని నీ వలపు వెలుగు
అలముకుంటుంది నా హృదయాన్ని చలి తెలియకుండా
అనురాగం చిందే నీ హృదయం నాకు వేయి విధాల విదితం

KOHINOOR®

గులాబీ రంగు
సుఖదాయకమైన లూబ్రికేటెడ్
కాండోమ్స్ ఎలెక్ట్రానిక్
ఉపకరణాలతో పరీక్ష
చేయబడినవి



ఇప్పుడు
ఖర్చు ఆదా చేసే
విధంగా ఒకే
ప్యాక్‌లో పది

tk తయారీ

MAA (S) LRC1A TEL 86

(42వ పేజీ తరువాయి)



"దొంగగారూ! స్వాగతం!" లో విజయశాంతి, కృష్ణ


భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 9వ చిత్రం

అక్టోబర్ 12 నుంచి 15 వరకు ఫస్ట్ షెడ్యూల్ జరిగింది తదుపరి షెడ్యూల్స్ నవంబర్ 1–20 డిసెంబర్ 11–20 షెడ్యూల్స్, అన్నారు ఎస్ గోపాల్‌రెడ్డి ఈయన నిర్మిస్తున్న భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 9వ చిత్రంలో నాగార్జున రజని గొల్లపూడి మారుతీరావు వై విజయ చంద్రిక ఆదిగాగల వారు పాల్గొంటున్నారు గణేష్ పాత్రో సంభాషణలు స నారాయణరెడ్డి గీతాలు కె వి మహాదేవన్ సంగీతం కె ఎస్ హరి ఛాయ కె ఎదరామలింగేశ్వరరావు శిల్పం సాహుత్ సాహసాలు శివసుబ్రహ్మణ్యం నృత్యాలు రావుశ్రీ సంయుక్త దర్శకత్వం కె సత్యం కూర్పు నిర్వహిస్తున్నారు

గోపాలరావుగారి అబ్బాయి

ఆఖరి షెడ్యూల్ అక్టోబర్ 20 నుంచి 25 వరకు జరిగింది అన్నారు విజయదుర్గ ఎనీ ప్రొడక్షన్స్ అధినేత కాకర్ల సత్యనారాయణ ఈయన నిర్మించే ఈ శృంగార హాస్యభరిత చిత్రంలో రావుగోపాలరావు రాజేంద్రప్రసాద్ కార్తీక్ వేలు మల్లికార్జునరావు పొట్టిప్రసాద్ శ్రీరామ్ భీమేశ్వరరావు అశ్విని రమ్యకృష్ణ కుయిలీ వగైరా నటవర్గం డి వి నరసరాజు మాటలు సీతారామశాస్త్రి పాటలు ఇళయరాజా ఎ సబాపతి ఛాయ కుమార్ నృత్యాలు సూపర్ సుబ్బరాయన్ సాహసాలు అనిల్ మల్నాడ్ కూర్పుతో మణివణ్ణన్ కథ స్క్రీన్‌ప్లే సమకూర్చి దర్శకత్వం వహించారు

ఈ పిల్లకి తెలుగు రాదంటయ్యా
అయితే ఈ పిల్లని హీరోయిన్‌గా పెట్టి
రెండర్థాల మాటలు లక్షచెప్పించొచ్చు!



నాగార్జున – శ్రీదేవి జంటగా రాఘవేంద్రరావు దర్శకత్వంలో "ఆఖరి పోరాటం"

"నా డైరెక్షన్‌లో యండమూరి వీరేంద్రనాథ్ కథ సమకూర్చడం, ఇళయరాజా సంగీతం సమకూర్చడం, గాయని లతామంగేష్కర్ పాడడం ఇదే తొలిసారి. అక్టోబర్ 18 నుంచి 30 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. నవంబర్ 15 నుంచి 30, డిసెంబర్ 15 నుంచి 30 వరకు మూడు షెడ్యూల్స్‌లో మద్రాసు, గోవా, బెంగళూరు ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుంది," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ అధినేత సి. అశ్వనీదత్ నిర్మిస్తున్న పై చిత్రంలో నాగార్జున సరసన శ్రీదేవి, తొలిసారిగా నటిస్తోంది. సుహాసిని, చంద్రమోహన్ సత్యనారాయణ, హిందీ నటుడు అమ్రేష్‌పురి, జగ్గయ్య, నూతన్‌ప్రసాద్, వేలు, స్టంట్‌మాస్టర్ విజయన్, జయంతి ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. జంధ్యాల సంభాషణలు, వేటూరి గీతాలు, కె. ఎస్. ప్రకాష్ ఛాయ. రఘు నృత్యాలు, ఎ. ఎస్. రెడ్డి సంయుక్త దర్శకత్వం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు నిర్వహిస్తున్నారు.

శోభన్, రవిరాజా పినిశెట్టితో "అన్నా చెల్లెలు"

"అన్నా చెల్లెళ్ళుగా శోభన్‌బాబు, జీవిత నటించారు. నవంబర్ నెలాఖరున విడుదల," అన్నారు. రవిరాజా పినిశెట్టి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వి. ఎస్. సుబ్బారావు, కె. రవీంద్రబాబు నిర్మించిన పద్మావతి ఫిలిమ్స్ డివిజన్ వారి పై చిత్రంలో రాధిక, శరత్‌బాబు, ప్రభాకరరెడ్డి, గుమ్మడి, ప్రసాద్‌బాబు మల్లికార్జునరావు, డాక్టర్ శివప్రసాద్, అరుణ్‌కుమార్, వై. విజయ, అన్నపూర్ణ, ఆలీ ఇతర పాత్రధారులు. సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, సురేష్ ఛాయ, కృష్ణశిల్పం, కె. ఎస్. ప్రసాద్ సహకార దర్శకత్వం, దోనేపూడి ప్రసాద్ – రాజేంద్రరాజు ప్రొడక్షన్, వెళ్లైస్వామి కూర్పు నిర్వహిస్తున్నారు.

తాతినేని రామారావు దర్శకత్వంలో కృష్ణ, భానుప్రియ


"ఫిబ్రవరి నుంచి షూటింగ్," అన్నారు ఎం. రామ కృష్ణారెడ్డి. ఈయన సమర్పణలో ఎం. శ్యామలారెడ్డి నిర్మించే సుమన్ క్రియేషన్స్ వారి చిత్రంలో కృష్ణ, భానుప్రియ నాయికా నాయికలు. తాతినేని రామా రావు దర్శకుడు.




"భామాకలాపం"లో రాజేంద్రప్రసాద్, రజని

విడుదలకు సిద్ధమైన "అహా.... నాపెళ్ళంట!"

"సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 4 వరకు కేరళలో మూడు పాటలు చిత్రీకరించడంతో మొత్తం షూటింగ్ పూర్తయింది. పూర్తి వినోదాత్మక చిత్రం. భార్య కిచ్చిన మాటకు తగ్గట్టు కొడుక్కి తగిన సంబంధం తీసుకురావడానికి తండ్రి శుష్క ప్రయత్నాలు చేస్తాడు. ఈలోగా కొడుకు తన కాబోయే భార్యను ఎన్నుకుంటాడు. దీంతో తండ్రీ కొడుకుల ఛాలెంజ్‌లు అనూహ్యమైన మలుపులు తిరుగుతాయి. ఆదివిష్ణు రచన "సత్యంగారి ఇల్లు" ఆధారం," అన్నారు సురేష్ ప్రొడక్షన్స్ (ప్రైవేట్) లిమిటెడ్ అధినేత డి. రామానాయుడు. ఈయన నిర్మించిన పై చిత్రంలో రాజేంద్రప్రసాద్, రజని, నూతన్‌ప్రసాద్, కోట శ్రీనివాసరావు, వీరభద్రరావు, రాళ్ళపల్లి, విద్యాసాగర్, జానకి, సంధ్య, బ్రహ్మానందం, హనుమంతరావు, గెస్ట్‌గా వేలు నటించారు. వేటూరి, జొన్నవిత్తుల గీతాలకు రమేష్‌నాయుడు స్వరకర్త. గోపాలరెడ్డి ఛాయ, రఘు– తార నృత్యాలు, మార్తాండ్ కూర్పుతో జంధ్యాల రచన, దర్శకత్వ బాధ్యతలు వహించారు. □



శత చిత్ర నటి సుమలత సమాధానాలు



జి అనిల్‌ప్రకాశ్, హైదరాబాద్

ప్ర అందాల తార శత చిత్ర నటి సుమలతగారూ! మీ పేరును నిర్వచించుచున్నాను సు అనగా సుకుమారమైన మ అనగా మనసు ల అనగా లత (తీగ) త అనగా తనువును కలిగినవారని వ్రాయుచున్నందుకు క్షమాపణలు ఇందులో ఏదైనా అతిగా ఉందా?

జ చివరన క్షమాపణలు'

పి రాద, గోకరాజు పల్లి

ప్ర మీరు ప్రేక్షకుల దృష్టిలో ఉత్తమ నటిగా పేరు పొందటానికి ఇలా ప్రశ్నలకు సమాదానాలిస్తున్నారా?

జ ఇలా సమాదానాలిచ్చినంత మాత్రాన ఉత్తమ నటిగా పేరు పొందటానికి వీలవుతుందా?

ఎం సునీత కరీంనగర్

ప్ర తెలుగులో ఎక్కువ మార్కులు సంపాదించే పేద విద్యార్థికి మీరు సినిమా రంజని పత్రిక ద్వారా ప్రతి ఏటా రెండున్నర వేలు స్కాలర్‌షిప్ ప్రకటించడం మీ దాతృత్వానికి గొప్పతనానికి నిదర్శనమంటాను మీరేమంటారు?

జ అబ్బ! పొండి- మీరు మరీనూ!

ఐ ఉమ, పర్లాకిమిడి

ప్ర మీ అందంలో ఒక ప్రత్యేకత మీ మాటల తీరులో ఒక ప్రత్యేకత మీ నడకలో ఒక ప్రత్యేకత మిమ్మల్ని చూసిన నాకు ఏదో ఒకటి ప్రత్యేకంగా కనిపిస్తుంది ఏమిటి మీ ప్రత్యేకత?

జ ఇక నేను చెప్పడానికి ఏముందీ? అయినా నన్నింతగా మునగచెట్టు ఎక్కించేస్తున్నారేమిటీ!

వాడ్రేవు గురునాదం పలమనేరు

ప్ర ఏమండోయ్! మనం ఈ భూమ్మీద పుట్టగానే నేర్చుకునే మొదటి పాఠం ఏమిటి?

జ ఆకలేస్తే ఏడ్వడం

ఎగినాటి రవీందర్, అమ్మాపాలెం

ప్ర మహిళా చిత్రాల ద్వారా స్త్రీ సమస్యలు పరిష్కారమవుతాయంటారా?

జ కొంత వరకు

గోపిశెట్టి అనూరాధ, హవురా-5

ప్ర మీరు ఎంతమంది అప్పచెల్లెళ్ళు?

జ నలుగురు

> **ఉత్తమ ప్రశ్న**
>
> రావెళ్ళ శ్రీనివాసరావు, బలిజేపల్లి
>
> ప్ర నటనలో జీవించడం గొప్పా? జీవితంలో నటించడం గొప్పా?
>
> జ మొదటిది సినిమా రంగంలో గొప్ప రెండొవది రాజకీయ రంగంలో గొప్ప

కె సుధా, మద్రాసు-79

ప్ర మీరు స్వంత చిత్రం నిర్మిస్తారని విన్నాం నిజమేనా?

జ అసలా విషయం నేనే అనుకోనప్పుడు మీరెలా వినగలిగారు సుదాగారూ!

పి వెంకటాద్రి మైలవరం

ప్ర సుమలతగారూ! మీ పేరు ముందు శ్రీమతి ఎప్పుడొస్తుంది?

జ ఎవరికైనా వివాహమయ్యాకే అలా వస్తుంది కదా?

ఎం రంగయ్య తూర్పు విప్పర్రు

ప్ర అదికారంలో ఉన్న వారికి అహంకారం ఎందుకు!

జ అహంకారం కూడా అదికారికి ఒక అర్హతే!

ఐ లక్ష్మీపతి షోలాపూర్

ప్ర ఆశ మానవునికి ఉండరాదంటారు మరి మీరేమంటారు?

జ ఆశ లేని బ్రతుకెందుకు? జీవించాలనేది కూడా ఒక ఆశే కదా?

సకిలం లక్ష్మీపతి కోలారు

ప్ర మరు జన్మ అంటూ ఉంటే వచ్చే జన్మలో మీరు ఏమిగా జన్మింతురు!

జ పసి పాపగా

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న...


....

....

పంపినవారి పేరు...

పూర్తి చిరునామా..

నిత్య నూతన సీరియల్



(గత సంచిక తరువాయి)

శరదృతువు వచ్చెను నిర్మేఘమైనయాకాశము నుండి సూర్యుడెండలు కురిపించెను చంద్రుడు వెన్నెలలను గురిపించెను తెల్లుపూవులు వికసించెను గుండేటినీరు వట్టిపోయెను ఊరి పడమట నున్న కాలువలో నీరు నలుపు విరిగెను తెల్లనిమేఘములు దూదిపింజల వలె గాలి ఉప్పని ఊదగా కొట్టుకొనిపోవుచుండెను వరిచేలన్నియు కంకుల మీద ఉండెను బోదెలలో రెండు వైపుల పేరియున్న ...ండు పైనిదేరి తెల్లని సన్నని నీటిజాలులు ప్రవహించుచుండెను కాడి గట్టుల వేసనమినుప కాడ బలిసి పెరిగి మనుసుల నడవనిచ్చుటలేదు వెన్నెలలు కాసెను మెట్టచేల మిద దూరపు చీకటులతో కలసి నువ్వులు బియ్యము కలిసిపోయినట్లుండెను కళాశాల లోపలి ఆవరణములో వెన్నెలలు ఎండియార బోసినట్లుండెను పట్టణములో ఇండ్ల చాటున పడి తెల్లని వెన్నెలలే కొంచెము నల్లనై ఉన్నట్లు తోచెను ఒకనాటి రాత్రి ధర్మారావు నిదురపోవు చుండగా బలరామయ్యయు శివరావును సీతాపతియు ముగ్గురు వచ్చి ధర్మారావును లేపిరి ఇంత రాత్రి వేళ ఏల వచ్చితిరని ధర్మావడిగెను వారు పనియున్నది నేడొక మహావిషయము జరిగినది మీ కదిచెప్పవచ్చితిమి కళాశాలలో జెప్పెదము పోవుదమురండు అనిరి ధర్మారావరుంధతిని తలుపు వేసికొమ్మని తాను వారి వెంట పోయెను కళాశాల క్రీడార్థముంచబడిన విశాలసమ ప్రదేశమున అందరును గూర్చుండిరి సుందరుడై ఎర్రనై బక్కపలుచనై యున్న శివరావు వెన్నెలలో మొగలి పూవు వలె తళతళలాడెను ధర్మారావు గాక తక్కిన ముగ్గురు అతని వంక భగవంతుని వంక వలె చూచుచుండిరి ధర్మారావు విశేషమేమి చెప్పు డనెను వారిలో వారు నీవు చెప్పుమన్న నీవుచెప్పు మనుకొనిరి తక్కిన ముగ్గురును శివరావునే చెప్పుమనిరి శివరావు మాటాడుచున్నప్పుడు కూడ ఒకవిధమైన తన్మయత్వము నటించును కనులెత్తి ఎప్పుడు ఏదో ఊర్ధ్వగత విషయములనే విచారించుచున్నట్లుండును మొగమునందు మందహాసము రానీయడు అతడు సరే నేనే చెప్పెద నని ధర్మారావు ఒక కృష్ణ కర్ణామృతము లోని శ్లోకమును చదువుమనెను ధర్మారావు


ఆవ జనుషి పరస్మిన్నాత్త పుణ్యో భవేయం
తటభువి యమునా యా స్సాద్ధృశో వంశనాళః
అనుభవతి య ఏష శ్రీమదా భీరసూనో
రధరమణి సమీపన్యాస ధన్యో మవస్థామ్

అని బేగడరాగము మీద ఆలపించెను ధర్మారావునకు నిద్దుర మత్తు సరిగా వదలలేదు కొంత విశ్రమించుట చేత అతని కంఠము చక్కగా జీరపోగెను శరజ్జ్యోత్స్నాతరంగనిశ్శ్రేణిపై అతని కంఠ స్వరము తద్గత భావము స్వర్గ వీధీ విహారము సల్ప నెక్కుచున్నట్లు గాలిలో సుమధురమై వినిపించెను తక్కిన నలువురును అతని కంఠ మాధుర్యమునకు భావానుగుణ రాగాలాపనకు అర్థద్యోతకమైన చదువు ఫణితికి ఆనందించిరి శివరావునకు సంస్కృతము రాకపోయినను కర్ణామృతము తెలుగు తాత్పర్యముతో చదివెను కర్ణామృతములోని యే శ్లోకమైనను అతనికి పరిచితమే ఈ శ్లోకము వినినంతనే అతడు ధర్మారావును ఆహా! మీరు మహా భక్తులు మీ గాన మాధుర్యము చేత ఆకర్షింపబడి భగవంతుడు మీ సమీపముననే ఉన్నాడు అని ఉద్విగ్న మూర్తి అయ్యెను ధర్మారావు విశేషమేమో చెప్పు డనెను శివరావు విద్యార్థులు ముగ్గురి వంక చూచెను వారు మేము వెళ్ళెదము మీరు చెప్పు డని అచటి నుండి లేచిపోయిరి

శివరావారంభించెను నేను నాల్గు రోజుల నుండి మనస్సులో గొప్ప పరివర్తనము పొందుచున్నాను మీరు కూడ నా ఉద్వేగము గుర్తు పట్టియే ఉందురు నాకు చాల దినముల నుండి మన మేల కృష్ణునిలో లీనము కాగూడ దని ఉండెడిది తత్ప్రయత్నము లెప్పుడును చేయుచునే ఉంటిని తాడుము చుట్ట బీడీ సిగరెట్టు మొదలైనవి నా జన్మలో నేను తాగలేదు అతి పవిత్రమైన జీవితము గడిపితిని అతి పవిత్రమైన జీవితము గడిపితిని అని శరీరోర్ధ్వ భాగమును దీర్ఘీకరించి మొగమునందు తీక్ష్ణత తెచ్చుకొని కన్నులు విస్తరించి చూచెను వెన్నెలలు కొంచెము నల్లబడెను చంద్రుడు పశ్చిమ దిశ యందు జారిపోవుచుండెను శివరావు మరల ఆరంభించెను సృష్టిలోనున్న జీవాత్మలన్నియు ఒక్కటియే కదా! ఈ మాయ తెలిసికొనినచో జీవాత్మ పరమాత్మ అగునని అద్వైతులు చెప్పుదురు భక్తి చేత భగవంతుని మనము ధ్యానించితిమేని అది గూడ పరమాత్మతో కలియుటయే రెండును రెండు భిన్న మార్గములు నేను ప్రతి ఉదయమున లేచి శ్రీకృష్ణదేవుని ధ్యానించుచుందును రాత్రులందును ధ్యానింతును ఇది కడచిన పది పదునేండ్ల నుండి చేయుచుంటిని భగవంతుడు వచ్చి నాలో చేరుటకు నా శరీరమును దేవాలయమును శుభ్రపరచి ఉంచితిని శివరా విదియంతయు ఇంగ్లీషు భాషలో చెప్పుచుండెను ఆనాడు శుక్ల దశమి రాత్రి సుమారు రెండు గంటలు కావచ్చెను చంద్రుడు పశ్చిమ దిక్కున దిగెను దిగిన కొలది చంద్రుడెఱ్ఱ నగుచుండెను వెన్నెలలు బియ్యపు గింజల రంగునకు తిరిగెను శివరావు మరల ఆరంభించెను నాల్గు నాళ్ళ నుండి నేను తిరుగుళ్ళు పడిపోయితిని భగవంతుడు నాకు కనిపించక

జరిగిన కథ — 30 రంగారావు గారు దొరసానిని వివాహం చేసుకుంటాడు ధర్మారావు హరప్పనాయనికి రోజూ చదువు చెప్పడానికి కోటలోనికి వెడతాడు గుండేటికి వరదవచ్చి సుబ్బన్నపేట ముంచెత్తుతుంది పంటలన్నీ నాశనం అవుతాయి హరప్ప నాయుడు తెలుగులో మంచి ప్రవేశాన్ని సంపాదిస్తాడు గవర్నరుగారు పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తాడు పురపాలక సంఘ ఎన్నికలలో రామేశ్వరము చంద్రారెడ్డి పోటీ పడతారు. చంద్రారెడ్డి డబ్బు వెదజిమ్మి ఎన్నికలలో గెలుస్తాడు శివరావుని జాతీయ కళాశాల క్రొత్త అధ్యక్షునిగా చంద్రారెడ్డి నియమిస్తాడు రామేశ్వరము సుబ్బన్నపేటలో సినిమా హాలు కట్టిస్తాడు

పోయినచో నేనాత్మహత్య చేసికొందుననుకొంటిని నేను కూర్చుండి తెల్లవారులును దీర్ఘముగా విచారించుచుంటిని మూడు రోజుల క్రింద రాత్రి నేను కూర్చుండి ధ్యానించుచుండగా నా కంటి ముదట మహా జ్యోతి కన్పించెను ఆ జ్యోతి వెలుగు భరించలేక నేను కన్ను తెఱచితిని మూడు రాత్రులు వరుసగా అట్లేయయ్యెను నేటి రాత్రి మరల ధ్యానమునకు కూర్చుండగా నాలో నాకే ఒక ఊహ వచ్చెను భగవంతుని ధ్యానించుట ఎందులకు? అతడు మనకు ప్రసన్నుడగుట ఎందులకు? మహా తపస్సు చేసినచో మనమే భగవంతులము కావచ్చునని నేటి రాత్రి భోజనము చేయకుండనట్లే కూర్చుంటిని నా భార్య తాను వండుకొని తిని నిదురపోయెను నేను మనసా కృష్ణుడనై నట్లే ఊహించ మొదలుపెట్టితిని ఒక్క గంటలో మనసా దశావతారము లెత్తితిని చివరకు కృష్ణావతారము వచ్చినది ఈ సంగతులన్నియు నా అనుభవము లోనికి వచ్చెను కాదనుటకు వీలు లేదు ధర్మారావు గారూ! మనకు మంచి రోజులు వచ్చినవి క్రమముగా దేవుడు ప్రసన్నుడైన తరువాత లోపమేమున్నది? సర్వార్థములును చేతిలో సమకూరినట్లే కూర్చుండి ఆలోచించుచుండగా నేను కామ క్రోధాదుల నన్నింటిని జయించినట్లే తోచినది బుద్ధ దేవుడు పొందిన పరీక్ష వంటి పరీక్ష నేను పొందినట్లు తోచినది ఏదో ఒక నల్లని భూతము నన్ను లొంగదీయవలెనని ప్రయత్నించినది నేను దానికి లొంగలేదు సైతాను క్రీస్తు మహాత్మునికాశ పెట్టినట్లు నాకు కూడ ఆశ గొలిపెను నీవు మహానుభావుడవే యైనచో జాతీయ



కళాశాల అంతయు విచ్ఛిన్న దశలో ఉన్నది ఒకసారి బాగు చేయరాదా' అని కొండ కొమ్మునకు పోయి క్రిందికి దూకుమని సైతాను క్రీస్తుకు బోధించినట్లే నేను ప్రేమ చేత సర్వ ప్రపంచము నావరించితిని నాకు శారీరకములైన మహత్తులతో ఏమి పని?

కృష్ణుడు బుద్ధుడు క్రీస్తు ముగ్వురును కలసి నాలో వచ్చి నివసించినట్లే ఊహించితిని ఇప్పుడు నాకు విరోధులు లేరు నారాయణరావుగారిని గూడ నేను విచారము లేకుండ మనస్సులో ఎదియు మార్పు లేకుండ కౌగలించుకొనగలను ఇట్టి ఉత్తమానుభవము నాలో నే ఇముడ్చుకొనలేకపోయి నరేంద్రరావు బలరామయ్య సీతాపతులతో చెప్పితిని వారు మూడు దినముల నుండి నేను పొందుచున్న హృదయ వేదన ఎరుగుదురు

నేనెప్పటికప్పుడు వారితో నా అనుభవ రహస్యమును చెప్పుచునే ఉంటిని నాకు దివ్య జ్ఞాన సభవారి గ్రంథములు చదివినప్పటి నుండియు ఏదో నా మనస్సులో ఇట్టి ప్రత్యక్షము నాకు జరుగునని మనసునకు తోచుచునే ఉండెను కాలము పరిపక్వమైనది మహావతార మొకడు కలుగునని బీసెంటు లెడ్ బిటరు చెప్పుచునే ఉండిరి వారు పరమాత్మ జిడ్డు కృష్ణమూర్తి గారిలో కవతరించునని అనుకొనుచుండిరి అని శివరావు నవ్వి మఱల

అది నాలో అవతరించినది నేను పొందిన హృదయ శిక్ష కృష్ణమూర్తి పొందలేదు కృష్ణమూర్తి మెత్తని పరుపులపై ఎదిగెను బాల్యమునందేమో బుద్ధి యెరింగిన నాటి నుండి కష్టములే అనుభవించితిని నాకు బుద్ధి తెలిసినప్పుడే మా నాయనగారు చనిపోయిరి అప్పటి నుండి నేను పడ్డ కష్టములకు మితి లేదు నా అనుభవము చాల విశాలమైనది నేను ఖైదులో కూడ నుండి వచ్చితిని కృష్ణమూర్తికీ అనుభవమేది? నేనిప్పుడు పొందిన అనుభవము నా అవతారములో ప్రథమ దశ నాకు సర్వజనుల యందు వసించు జీవాత్మ నేనే అన్న స్మృతి మాత్రమే యిపుడు కల్గినది శివరావు కను బొమలు పైకెత్తి మొగమునందు గంభీర భావమును తెచ్చుకొని

దర్మారావుగారూ! ఈ అవతారము చాల గొప్పది బుద్ధుడును క్రీస్తును ఖడ్గవాదులు కాదు వారు హృదయ రాజ్యాధిపతులు నేను కృష్ణుని శక్తి కూడ సన్నిహితత్వమును పొందిన వాడనగుట చేత ఖడ్గవాదిని గూడను నా అధికారము హృదయము మీదనే లేదు శరీరము మీద కూడ కలదు అని ఆకాశము వంక చూచెను చంద్రుడస్తమించు చుండెను ఎఱ్ఱనై అర్ధాధిక చంద్రబింబము వృక్షముల చాటున క్రుంకబోవు సమయమున పక్షులు కూయనారంభించెను శోకాది దేవత అరుణమూర్తియై పక్షి కూజితములను మూల్గుల చేత దుఃఖమందుచున్నట్లుండెను శోకాది దేవత అమంగళమైన తన మొగమును లోకమునకు చూపించు నిచ్ఛలేక వృక్షశాఖలన్న చేతులతో తన మొగము కప్పుకొనినట్లుండెను శివరావనెను

అదిగో చూచితిరా నేనవతరించినంతనే ప్రాత పడిన సంస్థలకు జీర్ణములైన శక్తులకు నస్తమయ మారంభించెను అని ఒక వికృత హాసము చేసెను ఆ హాసమునం దున్మత్తత గోచరించెను శివరావు నేను వెళ్ళెదను నాకు కలిగిన యీ మహానుభవమును బలరామయ్య మొదలగు ముగ్గురును విశ్వసించిరి వారిని పిలిచి కనుగొను డని తాను దూరముగా పోయి బలరామయ్యను పంపించెను ఒకరి వెంట ఒకరు మువ్వురును వచ్చి తాము శివరావుగారి అవతారము నమ్మితిమని చెప్పిరి నాల్గు నాళ్ళ నుండి శివరావుగారేమి ఆవేశములో నుండిరి! ఎమి ఆవేశములో ఉండిరి! వారిలో పదునాలుగు లోకములు గిర గిర తిరిగిపోయెను వారెప్పటి అనుభవము నప్పుడే మాకు చెప్పుచుండిరి మన కళాశాలకు హిందూ దేశమునకు సకల జగత్తుకు కళ్యాణము సమకూరు దినములు సమీపించినవి అని వారు చెప్పిరి ధర్మారావున కేమియు తోచినది కాదు చమత్కారమున కనిరను కొనునా! అట్లు లేదు దివ్య జ్ఞాన సభ పిచ్చి శివరావునకు మిక్కిలి కలదు తద్విషయములన్నియు అతడు పవిత్రము గాపించును వానితో అతడు పరిహాసములాడడు శివరావునకు పిచ్చి ఎక్కెననుకొనునా? తక్కిన మాటలన్నియు చక్కగా మాట్లాడుచుండెను శివరావు మోసము చేయుచుండెననుకొనునా? దర్మారావునకు తెలిసినంత వరకు శివరావు చాల సాదువైన మనిషి ఎదుటి వారిని మోసము చేయు వాడు కాడు అంతఃకరణ ప్రవృత్తి ప్రమాణముగా నడచుకొను వాడు బుద్ధి పూర్వకముగ ఇట్టి వంచన నాటకమాడడు

దర్మారావు స్వగృహమునకు పోయి మఱల పరుండెను తెల్లవారుటకు ప్రొద్దెంతయో లేదు ప్రక్కను వచ్చి పండుకొన్న భర్త కదలిక చేత అరుందతికి మెలకువ వచ్చెను ఆమె యిప్పుడే వచ్చితిరా? అని అడిగెను దర్మారావు అవు ననెను అరుందతి ఏదో రాచ కార్యము చేసి వచ్చినట్లున్నదే జాతీయ కళాశాలలోని ఉద్యోగమునకు పవళ్ళు రాత్రులొకటే కొలువై పోయినది వసిష్ఠుల కరుందతి కాని మీ కరుందతి ఎందులకు! ఇంటిలో నాకొక్కతెకు బయము వేయదా? అనెను సావిత్రమ్మగారు లేచి సందె కసవూడ్వనారంభించెను అరుందతి లేచి తాను గూడ పోబోయెను దర్మారావామెను పట్టుకొని నీ ఉద్దేశము నే నెచ్చటికి పోతినని? అని అడిగెను ఆమె మీరెచ్చటికి పోయిన నాకేమి? నాకు నిద్ర పట్టదా? అనెను దర్మారావు బయమంటివి కదా అనెను అరుందతి అసలు మీరన్ననే బయ మనెను దర్మారావు నేను బూచివాడనా? అనెను అరుందతి మీరంగారు అవతార పురుషులు నాకు బయము కాదా? అనెను దర్మారావు తెల్లపోయి చూచెను అరుందతి మొగములో దర్మారావనుకొన్న విజ్ఞానచ్ఛాయ గోచరించలేదు ఆమె గిరికా వృత్తాంతమును తడవుచుండెను దర్మారావునకుశివరావు వృత్తాంత మనిపించెను దర్మారావు తెల్లబోవుట చూచి అరుందతి ఏదో కథ ఉన్నది ఎందుకట్లు దిగాలపడి చూచెద? రనెను దర్మారావు నేనే మవతారము! అరుందతి కనబడుచునే ఉన్నది కదా! దర్మావతారము అనెను మగని పేరు చెప్పినందులకు నగ్గుపడి ఆమె భర్త పరిష్వంగమున ఒదిగెను దర్మారావామెను ముహుర్ముహుశ్చుంబనము గావించి నేనింత కామప్రవృత్తిని దర్మావతారము నేమిటి అనెను అరుందతి కామము దర్మములో బాగమే అనెను

రామేశ్వరముగారు పాఠశాలల తనిఖీలకు తిరుగుచుండెను రంగాపురములో ఒక ఉపాధ్యాయుడుండెను అతడు బోర్డు పాఠశాలాధ్యక్షుడు ఆయన యే యెండకా గొడుగు పట్టు మనిషి తాలూకాలోని యితరోపాధ్యాయులదరును రామేశ్వరముగారి అధికారాతపమున మల మల మాడిపోవుచుండగా అతడు మాత్రము తదధికార జ్యోత్స్నలో చకోరము వలె ఆనందమనుభవించు చుండెను అతని పేరు జోస్యులు ఆయన సుబ్బన్న పేటకు చాల దూరముననున్న ఊరిలో పూర్వ ముండెడివాడు అతడు పేటకు దగ్గఱగ ఉండవలయునని రామేశ్వరముగా రతనిని

కూపన్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చింతలూరు ఫార్మసీ

చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వారి

వైద్య సలహాలు

ప్రశ్న: ....

....

పంపినవారి పేరు: ....

పూర్తి చిరునామా: ....

9

అతడు గీసిన గీత బొమ్మై
అతడు పలికిన పలుకు పాటై
అతని హృదయములోని మెత్తన
అర్థవత్యతియై
అతడు చూచిన చూపు మెఱుపై
అతడు తలచిన తలపు వెలుగై
అతని జీవికలోని తియ్యన
అమృత రస దునియై

ఇది మా నాయనగారు శ్రీ అడివి బాపిరాజు గారిని గురించి చెప్పిన కవిత్వం బాపిరాజు గారు మ నాయన గారికి బావ బావ గొప్ప చిత్రకారుడాయన!

కిన్నెరసాని పాటలు, వేనరాజు, ఆంధ్ర ప్రశస్తి – ఆ రోజుల్లో మా నాయనగారి పుస్తకం ఏది



వెలువడినా, దాని మీద బాపిరాజు గారి చిత్రం ఉండి తీరవలసిందే!

వీళ్ల స్నేహం ఇల్లా ఉండగా ఆ రోజులిల్లాంటివి?! మా నాయనగారి బాషలోనే చెప్పాలంటే – బ్రాహ్మణ సమాజ పతనా విర్భూతి ప్రదాన హేతువైన శాఖా బేదములు



బాపిబావస్నేహం

విజృంభించుచున్న రోజులు

ఆంధ్ర విశ్వవిద్యాలయ నవలల పోటీకి మొత్తం ఎన్ని నవల లొచ్చాయో తెలియదు కాని వచ్చిన వాటిలో కమిటీ వారికి నచ్చినవి రెండు. ఒకటి 'వేయి పడగలు' – రెండు 'నారాయణరావు'.

చూడగా చూడగా – ఈ రెంటి యందున్న గుణము లల్లా ఉండగా, అవి వ్రాసిన వాళ్ళు అస్మదీయులంటే అస్మదీయులనే లక్షణం, కొందరు కమిటీ సభ్యులలో ఎక్కువగా కనబడసాగిందట. చివరికి బహుమతి దేనికివ్వాలి అనే విషయం వచ్చేటప్పటికి పట్టుదలలు పెరిగినాయి. బరువు సమతూకంగా ఉంది. కరవమంటే కప్పకు కోపం, వదలమంటే పాముకు కోపం. పైగా ఎవరు కప్పో ఎవరు పామో తెలియడం లేదు. నిదానించి చూస్తే రెండూ పాము లల్లేనే ఉన్నాయి. ఇరకాటంలో పడిన విశ్వవిద్యాలయం, ఎందుకొచ్చిన గోల అని మతిని ఉంచి, బహుమతిని కొంచెం పెంచి, అది ఇద్దరికీ చెరిసగంగా పంచి బయట పడిందట

కాని మధ్య జనం ఉందే అది ఊరుకోదుగా! శివుడు గొప్పా కేశవుడు గొప్పా? దానికేమో తేలదు ఆ శివకేశవు లిద్దరూ – శివశ్చహృదయం విష్ణు విష్ణోశ్చ హృదయగ్ం శివః అందుచేత ఈ గోల వాళ్ల దాకా తీసుకు వెళ్ళాలి – వెళ్ళింది

మా బాపి బావతో బహుమతి పంచుకోవడం కన్నా నా కానందం ఏముంది? అని ఈయన

సత్యనారాయణతో కలిసి బహుమతి తీసుకోవడం నా అదృష్టం కాదా? అని ఆయన


అబ్బే! జనానికి తాడు తెగితే కాని లాగినట్టుండదుగా ఓ రోజున –

సత్యనారాయణా! ఎల్లాగైనా నీ వేయి పడగలు గొప్ప గ్రంథమోయ్! అన్నాడు బాపిబావ

జనం సంతోషించింది పరవా లేదు– ఇహ నిప్పు రాజకుంటుంది ఈయన అహంకారి కదా? ఔనన్నాడా పూర్తి ఉరుకున్నాడా సగం

కాని ఆయన విశ్వనాథ సత్యనారాయణ కదా? రెండు నవలల గొప్పదనం కొంత సేపు ఉపన్యసించి

–న భావనా పటిమ నాకు లేదోయి
నా శబ్దార్థ శక్తి నీకు రాదోయి–



అని లేచాడట.

ఎంత లాగినా ఆ తాడు తెగేది కాదు పతనావిర్భూతి హేతువైన బేద బావం మహాబావుకులైన ఆ మిత్రులిద్దరి మద్యా లేదు మరి!

(ఇంకా ఉంది)


–విశ్వనాథ పావనిశాస్త్రి

రంగాపురము తెచ్చిరి జోస్యులు రామేశ్వరము సాక్షాన్మాందాత్య చక్రవర్తి అవతరించె నను దర్మమంతయు రామేశ్వరముగారే రామేశ్వరము దయాపయోది ఆశ్రిత పక్షపాతి రూపజిత మన్మథుడు రామేశ్వరమునకు తాలూకాలో ఉన్న ఉపాద్యాయులందఱకన్న జోస్యులు పరమ వివేకి పిల్లలకు చదువు చెప్పుట అనునది జోస్యులే ఎరుగును

ప్రెసిడెంటుగారు రంగాపురము మకాము వేసిరి పూర్వము రామేశ్వరముగారినెప్పుడును జోస్యులు బోజనమునకు పిలువ లేదు తనకు వేతనాబివృద్ధి నిచ్చి సర్వ విషయములందును తన సలహా తీసికొనుచు తన్ను దగ్గఱకు పిలిపించుకొన్న తాలూకా పతి యందు తన గౌరవము ప్రకటించుటకు రామేశ్వరమును బోజనమునకు పిలిచెను రామేశ్వరముగారు సరే అనిరి జోస్యులు బార్యయు తానునిద్దరే రాజ్యలక్ష్మమ్మగారి యింటిలో ఒక బాగమందు నివసించుచుండిరి కుమారుడు చనిపోయిన తరువాత రాజ్యలక్ష్మమ్మగారు దుఃఖించి దుఃఖించి మంచము పట్టెను ఏదో దీర్ఘవ్యాధి ఆమెను సంక్రమించి ఆమె చిక్కి శల్యమై ఊర్వశి వలె స్వ సౌందర్య ప్రవాహసమాక్రాంత స్వర్గ రోచిష్కయై ఆమె నేడు నిరంతర బాదా పరిదూత తేజస్కయై బల్లి వలె మంచము నంటుకొని ఉండెను ఆమెకు కేశవరావుగారొక్కడే కొడుకు ఆ కొడుకెదిగి ఎదిగి మహా వృక్షము వలె ఆకాశమునంటి పెనుగాలికి కూకటి వ్రేళ్ళతో పెల్లగించుకొని పడిపోయెను కేశవరావుగారికి సంతానము లేదు అతని బార్య పుట్టినింటికి పోయెను రాజ్యలక్ష్మమ్మగారి బర్త ప్రొద్దున ఇంత వండును తాను తిని బార్యకు పెట్టును బోజనమైన తరువాత పోయి గ్రామ చావడిలో కూర్చుండి చీట్ల పేక ఆడుచుండును బార్యకు మందులిప్పించి యిప్పించి అతని ప్రాణము విసిగెను అంత కుమారుడు పోగా బార్య అట్లుండగా ఇతడిట్లు చీట్ల పేక ఆడుచు కాలము గడుపుట లోకమునకు విడ్డూరముగా ఉన్నది ఆ వృద్ధుని మనస్సులో అగ్ని పర్వతములున్నవి లోపల తిరుగుళ్ళు తిరుగుచున్న మన్ను లోహములు గలిసి మహాగ్నిచేత గరగి మహా వేగముగా గర్బ గోళమున ఘోరాకృతి దాల్చియున్న అగ్ని పర్వతము పటాలుమని పగిలి తన్నిస్స్ఫృతి కాక ముందు సామాన్య పర్వతము వలెనే కనిపించును ఆ వృద్ధుడు అట్లే అతని ముందు కేశవరావు పేరు చెప్పుము ఆ దౌర్భాగ్యుని పేరు ఆ యల్పాయుష్కుని పేరు నా ముందు తేకుము నా చెవిని వేయకుము

వేయకుమని ఆ ముసలివాడు దూర దూరముగా పోవును పోయిన తరువాత ఎవ్వరును లేని ఏ చెట్టు క్రిందనో కూర్చుండి ఏ పొలము గట్టుననో కూలబడి త్రవ్వుకొని త్రవ్వుకొని దు ఖించును ఎన్ని వందల సారులో ఆత్మహత్య చేసికొనవలెననుకున్నాడు తను చనిపోయినచో రాజ్యలక్ష్మమ్మకు చేయు దిక్కు లేదు ఆ ఊర్వశి తన్నొకనాడు పురూరవశ్చక్రవర్తి ని చేసి తనకు యయాతి మహారాజును సమర్పించినది ఆ యయాతి తన దారిని తాను పోయెను ఆ ఊర్వశి మరల నారాయణాంక భాగమున లీనమగుదాక ఆమెను పరిత్యజించుటకతనికిష్టము లేదు శిదిలమైన రాజధాని వలె నున్న రాజ్యలక్ష్మమ్మ కెదురుగా సర్వ కాలము కూర్చుండలేక పోయి గ్రామ చావడిలో ఉండును దొడ్డిలో వేరే పాక ఉన్నది రాజ్యలక్ష్మమ్మగా రొక కుక్కి మంచములో పవళిల్లు ఆ పాకలో పండుకొని ఉండును గృహమంతయు పల్లెటూరిది బుద్ధికన్న వివేకముకన్న ధనమునందే యెక్కువ అభిమాను కలది మనిసి యెఱ్ఱనిది మొగమునందు సౌందర్యము లేకపోయినను పెద్ద కన్నులు చూచిన వారి కందగత్తె యనిపించును జోస్యులు నల్లని వాడు మశూచికము పది యేండ్ల క్రింద వచ్చిపోయి మొగమంతయు బాడెలు బాడెలయ్యెను మనిసి వికారముగ ఉండును ఊహల యందెంత వక్రత ఉన్నదో మనిసియాకృతి యందు అంత వక్రత వారికి వారికిని కలసిన సంబంధము జోస్యుల తండ్రియు పురోహితుడే జోస్యులు థర్డు ఫారముదాక చదివి ట్రెయినింగై ఉపాధ్యాయుడుగా వచ్చెను మంగమ్మ ఒంటి మీద నగలు లేవు అందు చేత ఆమెకు భర్త ను చూచినచో నిరాదరణ

జోస్యులానాడు రామేశ్వరముగారు వచ్చునని పచ్చి మిరపకాయలు అల్లము వేయించి గారెలు



జోస్యుల మగడు పెండ్లామిద్దరే వాడుకొను చుండిరి అది వఱకు బడి ఉదయ మేడుగంటల నుండి పది గంటల వఱకును సాయంకాలము రెండు నుండి అయిదున్నర వఱకు ఉండెడిది రామేశ్వరముగారు ప్రాతః కాలము మార్చి పది నుండి ఒంటి గంట వఱకే చేసిరి అందుచేత జోస్యులు భోజనము చేసి బడికి పోయిన తరువాత సాయంకాలమగు వఱకును జోస్యుల భార్య మంగమ్మ యింట ఒక్కతియే ఉండును అప్పు డప్పుడు పోయి రాజ్యలక్ష్మమ్మగారితో మాట్లాడినను తక్కిన కాలమంతయు బిక్కు బిక్కుమనుచు ఒంటరిగ నింటనే ఉండును జోస్యుల భార్య పురోహితుని యింటి ఎల్ల ఆమెకు నాగరిక లక్షణములు తెలియవు ఎక్కువ లజ్జపడుట పురుషులతో మాటాడకుండుట మాటి మాటికి పయ్యెద సర్దుకొనుట విలాసముగ లజ్జ నభినయించుట యీ మార్గములు తెలియని వండించెను సగ్గు బియ్యపు పరమాన్నము చేయించెను అందులో కుంకుమ పూవు జీడిపప్పు వేయించెను కొబ్బరి కోరి పోయించెను బంగాళ దుంపలు మసాలా బెట్టిన కూర రంగాపురములో కమ్మని తోడుపెట్టిన పెరుగు దొఱకును

జోస్యులు ప్రధానోపాధ్యాయుడు కనుక గంట ఆలస్యముగా వత్తునని తోటి యొజ్జతో చెప్పి రామేశ్వరముగారికి మర్యాద చేయుట కాలస్యము చేసెను రామేశ్వరముగారు బ్రాహ్మణ గృహ భోజన మది వఱకు చేయలేదు అందులో జోస్యులు దగ్గఱ కూర్చుండి పదార్థములన్నియు జాగ్రత్తగా చేయించెను ముందర రామేశ్వరముగారికే వడ్డించిరి రామేశ్వరముగారికి భోజనమమృతాయ మానముగా ఉన్నది అతడు విస్తరిలో పదార్థముల వంక చూచును మంగమ్మ వంక చూచును మంగమ్మ వంక చూచుచుండెనని జోస్యులకు తెలియును కాని అతడదికారి ఏమనగలడు? ఐన ఊరికే చూడరాదా? భోజనము చేసినంతసేపును రామేశ్వరముగారు పదార్థములు మెచ్చుకొనుచునే ఉండెను మంగమ్మ ఎదుట జోస్యులతో మీ భార్య వంట చాల బాగుగ చేయునండీ అనెను జోస్యులు పదార్థముల రుచికి తాను హేతువని చెప్పుకొనలేదు మంగమ్మ సంతోషపడెను రామేశ్వరమునకు విస్తరిలో తినుటయలవాటు లేక భోజనపుగు వఱకు విస్తరి అంతయు పాడై పోయెను గారెలేమి పరమాన్నమేమి కూరలేమి పెరుగేమి ఒకదానికన్న ఒకడు రుచ్యముగా ఉండెను మంగమ్మ తలుపు చాటున నిలుచుండి యేమి కావలయునో అని ఎదురు చూచుచుండెను రామేశ్వర మామె వంక చూచియే తనకు కావలసినది చెప్పును

భోజనమైన తరువాత ముందు గదిలో ప్రక్క వేయించెను దాని మీద రామేశ్వరముగారిని విశ్రమించుడని చెప్పి జోస్యులాదరాబాదరా రెండు మెతుకులు కతికి బడికి పోయెను మంగమ్మ భోజనము చేసెను ఎప్పుడైనను తమ ఇంటి గారెలు చేసికొనినను క్షీరాన్నము చేసికొన్నను ఇట్లుండదు ఆమెయు సుఖముగా భుజించెను భుజించి గొల్లదానిచేత రామేశ్వరముగారు తిన్న విస్తరి తీయించి తాను వెనుక గదిలో మంచము మీద పరుండెను రామేశ్వరముగారు పరున్న గదికిని తాను పరున్న గదికిని గోడ అడ్డము తలుపు లేని ఉన్నది

పగలు రెండు జాములైనది ప్రక్క గదిలో రామేశ్వరము నిద్ర మేల్కొన్నట్లు ధ్వని చేసి మంచి తీర్థము కొంచెమిప్పింతురా అనెను మంగమ్మ లోనికి పోయి కంచు చెంబుతో నీరు తెచ్చి తలుపు తీసి వాకిటిలో చెంబుంచి తానొడ్డిగిలి నిలుచుండెను రామేశ్వరముగారు చెంబు తీసికొనుచు ఆమె వంక చూచెను ఆమె తలుపు చాటునకు పోయెను రామేశ్వరమా నీటితో చేతులు ముఖమును కడిగికొని యింక గొంచెము నీరు తెచ్చి పెట్టు డనెను ఆమె తీసికొని వచ్చెను రామేశ్వరముగారు చెంబు పట్టెను ఆమె చెంబులో నీరు వడ్డించెను ఆయన మంగమ్మ చేయి పట్టుకొనెను మంగమ్మ బెదిరిపోయెను చెంబచ్చట వదలి పెట్టి లోనికి పరుగెత్తెను రామేశ్వరము పది రూపాయల నోటు తీసి ఆమె నిలుచున్న చోటికి విసరెను ఆమె ఆ నోటు పరిశీలించి చూచి కొంచెము సేపాగి ఆ నోటు మరల రామేశ్వరమున్న గదిలో గుమ్మము వద్ద నుంచి తాను తలుపు వేసికొనెను రామేశ్వరమునకు భయమయ్యెను జోస్యులతో ఆమె చెప్పునేమో! అయినను జోస్యులు తన్నేమి చేయగలడు? అయినను రామేశ్వరము హృదయములో దడ తగ్గలేదు ఆయన బడికిపోయి పరీక్ష చేసి అంతయు బాగున్నదని వ్రాసెను ఎల్లవాడొకడు వ్యాసము వ్రాయుచు స్నాన మున



రెండేళ్ళ పాటు వేడిగా ఉండే రెడీమేడ్ ఆహారం

మహారాష్ట్రలోని నాసిక్ వద్ద ఉన్న ఆప్ నజన్ ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ తన ఉత్పత్తులని ఇండియన్ అమెరికన్‌ల కోసం అమెరికాకు ఎగుమతి చెయటానికి సంకల్పించింది

ఈ సంస్థ ప్రతినిది శ్రీ ఎ మశాండ్ ఇటీవల న్యూయార్క్ సందర్శించినప్పుడు తమ సంస్థ ఇప్పుడు బారత దేశంలో 50 రకాలకు పైగా ఆహార పదార్థాలని అందజేస్తున్నదని అన్నారు ఇతర రెడీమేడ్ పాస్ట్‌ఫుడ్‌ల మాదిరిగా శీతలీకరణ పద్ధతులు తమ ఉత్పత్తులకి అవసరం లేదని సాదారణ ఉష్ణోగ్రతలోనే రండేళ్ళు నిల్వ ఉంటుంది. రుచికూడా తాజాగా ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధి అన్నారు

పదార్థాల వేడిని నిల్వ చేసే ప్రక్రియను విలక్షణమైన రీతిలో వినియోగించటం తమ సంస్థ తయారీలలో ఒక ప్రత్యేకాంశం అని ఆయన చెప్పారు ఈ ప్రక్రియ కింద ఆహార పదార్థాలని తనకు తానే వేడ చేసుకోగల ఒక 'సెల్ఫ్ హీటింగ్ మీల్ ప్యాక్ లో ఉంచుతారు దీనివల్ల వినియోగదారులు ఓవెన్‌గానీ స్టౌవ్‌గానీ లేకుండానే కొద్ది నిమిషాల్లో వేడి వేడి ఆహార పదార్థాలని ఆరగించవచ్చని అన్నారు

ఆహారాన్ని ప్యాక్ చేస ఉంచే ట్రే చుట్టూ అమర్చే ఇన్‌సులేటిడ్ కార్టన్‌లో ఉండే ఒక సురక్షితమైన హీటింగ్ కాప్స్యూల్ ద్వారా దీనిని సాదించినట్లు ఆహార పొట్లంపైగల ఒక చిన్న కొసని లాగితే కొన్ని రసాయనాలు విడుదలై రసాయనిక చర్య ద్వారా పాకెట్ వేడెక్కి లోపలి ఆహారం వెచ్చబడుతుందని అన్నారు నాసిక్‌లోని ఈ సంస్థకి ఏడాదికి 30 వేల మెట్రిక్ టన్నుల ఉత్పాదన సామర్థ్యం ఉన్నది

—అ స శా

వ్రాసెను రామేశ్వరముగారు దానిని కొట్టి వేస స్తానమని దిద్దిరి ఆయన వెడలిపోయిన తరువాత నలుగురు ఉపాద్యాయులు నవ్వుకొనిరి వెళ్ళిపోవుచు జోస్యులుగారి ఆతిథ్యమును పున పున ప్రశంస చేసిరి జోస్యులు తనకు గొప్ప ఆశ్రయము దొరికినదని సంతోషించెను

దర్మారావు ప్రతి దినము కళాశాలకు పోవును శివరావు తన అవతార కథా ప్రస్తావనలతో అతనిని ముంచి ఎత్తును రోజు రోజున కాయవతార ప్రసంగము వృద్ధినొందుచున్నట్లే గాని తిరుగు చున్నట్టు లేదు ఈ అవతార కథ యీ యిద్దరి మద్యనే కాని ఆఱవ వానికి తెలియదు ఒకనాడు ప్రొద్దున దర్మారావు కళాశాలకు పోయెను శివరావు దర్మారావుగారూ! ఇంకొక నూత్న విషయము జరిగినది మీకది చెప్పవలయును మీరు కళాశాల వదలిపెట్టిన తరువాత ఇంటికి పోవలదు మా యింటికి పోదము అని చెప్పెను దర్మారావంగీకరించెను పదునొకండు గంటలకు బోజనమైనది మఱల రెండు గంటల వఱకు కళాశాల లేదు శివరావు రహస్యముగా దర్మారావుతో చెప్ప నారంభించెను నేటి తెల్లవారు జామున యథా ప్రకారముగా లేచి మేమందరమును బజన చేయుచుంటిమి పాటలు పాడుచు పాడుచునే నరేంద్రుడు మూర్ఛపోయెను అతనిని మేము దూరముగా తీసికొని పోయి మొగము మీద నీళ్ళు చల్లి మూర్ఛదేర్చితిమి అతడు కనులు తెఱచి దివ్య జ్యోతిస్సులు వెలుగు నేత్ర పద్మములతో నా వంక చూచెను నేనా కన్నులలో రాదికను గుర్తు పట్టితిని నీవు రాదవా అంటిని నరేంద్రుడు చేతులు చాచి హా! వాసుదేవా! అనెను ఇద్దఱమును మరు నిముసమునొక కొఽఽ గాడాలింగనమునందొకర మున్నాము శివరావు కన్నులు పైకెత్తి తలయాడించుచు నా కొఱకు రాద మనుష్య జన్మమెత్తినది నరేంద్రుని చూచినప్పటి నుండియు నాకనుమానమే అతని మొగములో చూడడు స్వర్గ సౌందర్యమున్నది అనెను ఇంతలో కళాశాల ఆవులు నాలుగు పర్ణశాల ముందు నిలబడియున్నవి నరేంద్రుడు శివరావు ఇంటికి వచ్చుచు ఆ ఆవుల మద్య నిలుచుండెను శివరావటు చూడుడు అటు చూడు డనెను దర్మారావు చూచెను శివరావు చూచితిరా! చూచితిరా! గోలోకము వదలి నన్ను పొంద వచ్చిన రాదికను గోవులు సేవించుచున్నవి నాది సంపూర్ణావతారమని నేను జెప్పలేదా! ప్రతి చిన్న విషయమునందు అవతార సాదృశ్యము నాకు కనిపించుచునే ఉన్న దనెను దర్మారావు శివరావు పురాణ కథా విజ్ఞానమునకు సంతోషించెను పది మందికి పది రకాల వెర్రులు తనకు దానితో జోక్యము లేదని శివరావు చెప్పిన ప్రతి దానికి అతడూ కొట్టును

ఈ నాటకములో బలరామయ్య అబిమన్యుడు సీతాపతి ప్రద్యుమ్నుడు దర్మారావు బలరాముడు కథ పెరిగి పోవు చున్నది

మరునాడు కిరీటి పశుపతులు దర్మారావును చూచి పోవుటకు వచ్చిరి పశుపతి దర్మారావుతో సత్య హరిశ్చంద్రుడవనగా నీవు బార్యతో కలసి మూడు నెలలు తిరుగక ముందు మా యింటికి వచ్చితివి అనసూయకు నీ మీద వచ్చినంత కోపము మరి ఎవ్వరి మీదను రాలేదు మాయమ్మాయి పుట్టుకకు వత్తునంటివి ఎన్ని ఉత్తరములు వ్రాసినను రావు ఆనాడు కనిపించుటయే కనిపించుట అని సాదించెను దర్మారావు మీ అమ్మాయికిప్పుడెన్ని ఏండ్లు? అనెను కిరీటి ఎన్ని ఏండ్లేమిటి? మగడు కావలయు ననుచున్నది అనెను పశుపతి నవ్వి నాలుగేండ్లు కిరీటికి మామ పిల్లనిచ్చురా? పెట్టునా? కిరీటికిచ్చి పెండ్లి చేసెద ననెను కిరీటి అరుందతి పేరు పెట్టి నాకేల యిత్తువు? ఇద్దరును కలసియే ఉందురు దర్మారావునకిమ్మనెను దర్మారావు మా ఆవిడ మొన్న కృష్ణావతారము చూచుటకు పోయినప్పుడే అనుమానపడినది నాకెందుకీ గోల? అనెను కిరీటి కృష్ణావతారమేమిటి? అనెను దర్మారావు కథ అంతయు చెప్పెను సాయంకాలమున ముప్వురును కలసి కళాశాలకు పోయిరి దర్మారావునకు కిరీటి పశుపతులకు గాటపు చెలిమియగుట వారితో శివరావునకు కూడ చెలిమి కలిగెను కిరీటి శివరావు నది వరకే ఎరుగును ఇద్దరును నెల్లూరి వాసులే కిరీటి ప్రేమ కథ దర్మారావు పశుపతి శివరావులకు చెప్పెను కిరీటి సహజముగా ముగ్ధుడు మెత్తని మనసు కలవాడు దర్మారావు వలె దురుసుగా మాటాడడు కిరీటి మొగము చూచినంతనే యతడు మంచి వాడని ఎంచును అతని ఆకృతికి తత్ప్రేమ కథ మెరుగు తెచ్చును శివరావు కిరీటి అన్నచో ప్రాణములు వదలెను (ఇంకా ఉంది)

వారఫలం

6-11-1987 శుక్రవారం నుండి 12-11-1987 గురువారం వరకు

★ **మేషం** మేష రాశికి సర్వానుకూల సమయం గ్రహ మందు మార్పులు అనుకూలదాయకాలు వృత్తి రీత్యా అనుకూలం రాజకీయంగా మేలు సబా మర్యాదకు ఆస్కారం స్థల మార్పు సుఖాంతంగా కొనసాగుతుంది స్త్రీలకు లాబదాయక వారం బందుమిత్ర సమాగమం

★ **వృషబం** వారపలం మీకు సర్వోత్తమం దన విషయంగా ఎలాంటి అసంబవం రాదు వృత్తియందు ఎలాంటి లోపం రాదు అనుకూల మిత్ర సందర్శనం ఆదాయమందు అబివృద్ధి ఆరోగ్యమందు వృద్ధి స్త్రీలకు వృత్తియందు వికాసం రాజకీయరంగాబివృద్ధి ఉద్యోగస్తులకు హాయి ప్రశాంతి దనలబ్ధి

★ **మిదునం** ఒకరిద్దరిని కలుపుకొని వ్యాపారం చేయటం మేలు గాని కొందరతో చేరుట మేలు గాదు అప్పులిచ్చి యిబ్బంది పడుట గ్రహించారుగా! ఇకనైనా జాగ్రత్తగా సంచరించండి ఆశించిన ప్రతి విషయం మీకు లాబదాయకమైన సమయం స్త్రీలకు దూరబారాలకు పోగల అవకాశాలు వ్యవహారానుకూలం

★ **కర్కాటకం** వృదా ప్రయాసతో కాలం వ్యయిస్తారు ముందుగా యోచించిగాని కార్య క్రమానికి దిగరాదు గ్రహచారం వారాంతాన అనుకూలం ఎంతో కాలంగా యిల్లు వదలిన వారు హటాత్తుగా యింటికి రాగలరు స్త్రీలకు వస్తు సేకరణ కొందరకు వాహనానుకూలత ఉద్యోగాన అబివృద్ధి గమనిస్తారా!

★ **సింహం** మీ యింట శుబం జరుగుటకు అనుకూలంగల గృహానుకూలమున్నది దన దాన్య వసతికి ఆస్కారం కృషియందు రాణింపు పదిమందిలో గుర్తింపు గల వారం వ్యాపారాన చెప్పదగిన మార్పు రావచ్చు లాబదాయకమే స్త్రీలకు అనుకూల మిత్ర సంపద అపూర్వ వస్తు సేకరణకు అవకాశం

★ **కన్య** ఎవరేమనుకొంటారో ఎమో! అని కొన్ని వ్యవహారాలు అనవసరంగా వదులుకొంటారు సుఖశాంతులందు లోపం రావచ్చు మాట చెలామణికాలేదని బాదపడటం కూడా గ్రహించండి జరుగునా అని అనుకోరాదు స్త్రీలకు సర్వానుకూల సమయం వారాంతాన అదిక ఆదాయమున్నది

★ **తుల** కళారంగాన ప్రతిబ గల వారికి సదవకాశాలు లబ్యమవుతాయి ఏ వ్యవహార మయినా మీకు అనుకూలంగా సాగుతుంది శిష్యుల సహకారం లబ్యమవుతుంది కొందరు వాహన సేకరణకు చేసే యత్నాలు సానుకూలం స్త్రీలకు వృత్తియందు అబివృద్ధి బందు సమాగమం

★ **వృశ్చికం** ఈ వారం చాలా విజయప్రదం ఉద్యోగం గాని వ్యాపారంగాని అబివృద్ధికరం ఖర్చులు అదికమయినా ఎలాగో వారం గడుపుకో గలరు త్రిప్పుట మతిమరుపు అశక్తి కొందరి విషయంలో చెప్పవచ్చు అనవసర పొగడ్తలకు చోటివ్వకండి స్త్రీలకు కొందరకు నగలు సేకరించుకొనుటకు అవకాశం


★ **దనుస్సు** ఉద్యోగం సమకూర్చుకొంటారు ఈ వారం త్రిప్పట ఎక్కువ దన వ్యయమూ అదికమే ఒక పని ప్రారంబించి సానుకూలం కాకుంటే వదులు కొంటారు ఇలాంటిది ఎమాత్రం మేలు రాజకీయ వాదులకు మేలుగాదు స్త్రీలకు పత్రికారంగాన ఉద్యోగరీత్యా ఏదో మేలు సంబవింప నున్నది గమనింపగలరు


★ **మకరం** ఉద్యోగం సంపాదించుకొంటారు సంతాన ఉద్యోగాలరీత్యా చేసే ప్రయత్నాలు అనుకూలం మాటకు విలువ చేకూరుట వార గ్రహానుకూలత గ్రహించండి ఆస్తి సంపాదనకు ఆస్కారం దైవ కార్యాచరణం కుంటుపడుతుంది స్త్రీలకు శుబ కార్యానుకూలం వృత్తియందు వృద్ధి పత్రికారంగాన గౌరవం చేకూరుతుంది

★ **కుంబం** అసాద్యమైన పనులు సుసాద్యమవు తాయి దర్మ మార్గానుసరణం వలన మేలేదో జరుగుతుంది కళా సాహిత్యరంగాన సదవకాశాలు కొందరకు దన విషయంలో తృప్తిగా కొనసాగగల వారమే ఒక విషయం సంపూర్ణం కాక యిబ్బందులకు గురి అవుతారు స్త్రీలకు వారమంతా విజయప్రదమే దనలబ్ధి వృత్తియం దబివృద్ధి

★ **మీనం** కళారంగాన మీ యత్నాలు సానుకూలమయినాయా? అనుకున్న విదంగా డబ్బు అందిందా! వృత్తిలో ప్రగతి ఎర్పడిందా? ఎదీ సానుకూలం కాలేదని బాదపడకండి స్త్రీలకు వృత్తి సాగుతుంది చిక్కులున్నాయిగా నివృత్తి అవుతాయి గ్రహించండి మేలు పొందండి

- విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి






వధువు కావలెను

Gold Medalist is Degree and Post-graduate Level in India అల్‌బర్టా యూనివర్సిటీ (కెనడా)లో Doctorate in Pharmasutical Technology పూర్తిచేసి ప్రస్తుతం న్యూజెర్సీ U S లో రిసెర్చి సైంటిస్ట్‌గా పనిచేస్తున్న యువకుడు చామనచాయ, 5'8" అ॥ ఎత్తు, 29 సం॥ల వయస్సు పునర్వసు 2 వ పాదం, కౌండిన్యస గోత్రం నియోగి డిశంబరులో స్వల్ప కాలవుపై ఇండియా వచ్చెదరు ఉన్నతశ్రేణి విద్యార్హతలు, విదేశాలలో రిసెర్చిలో ప్రవేశించే ఆసక్తి గల వధువు కావలెను శాఖ ఉపశాఖ పట్టింపులేదు ఆసక్తికలవారు వివరములతో క్రింది ఎడ్రసులో డిశంబరు మొదటివారంలోపుగా సంప్రదించండి

తాడిమేటి కైలాసరావు,
వీరభద్రపురం, రాజమండ్రి 5





దూరదర్శనం

లత

హమ్ హిందూస్తానీ

(నాటిక)

అన్ని బాషల వాళ్ళూ ఐకమత్యంగా ఉంటూ షమీకబాబ్‌లు తింటారు శాకాహారులు కూడా

మధ్యలో మొగవాళ్ళంతా వెళ్ళి డాక్టర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పి మీరు ఎందుకు పెళ్ళి చేసుకోలేదంటే అజాదీ కాలడాయి తెరగా ఉంది కనక అందులో పాల్గొని అందరూ తన బిడ్డలే అనుకొన్నాడట ఇది అకటా వికటపు పనికిమాలిన నాటిక హమ్ హిందూస్తానీ కావచ్చు కాని ఆంధ్రులు గుజరాతీ వంటకాలూ శాకాహారులు షమీకబాబులూ తిననక్కర్లేదు

తెనాలి రామకృష్ణ

ఈ బాగంతో తెనాలి రామకృష్ణ అయిపోయినట్లుంది సమాప్తం అనలేదు గాని రామకృష్ణుడు సర్వేజనాస్సుఖినోభవంతు అన్నాడు కెమెరా వంక చూస్తూ

ఈనాటికాగుచ్ఛంలో కథలు పాతవే అయినా హీరో అశోక్ కుమార్ అక్కినేని నాగేశ్వరరావుగారి స్థానం నిస్సంశయంగా ఆక్రమించగలడు నటన వాచికం చిలిపితనం అన్నీ బాగున్నాయి దూళిపాళ నటన సరే ఏమయినా ఈ జూనియర్ అక్కినేని అద్భుతంగా నటించి శెబాష్ అనిపించుకొన్నాడు అతనికి అభ్యుదయం కలగాలి నాగేశ్వరరావు గారంతటి మహానటుడు కావాలి

మనోరంజన్

సినిమా కథ అంటే రచయిత ఒకడే వ్రాసుకు పోయేదికాదు అనేక మంది అరుపులతో ఇన్‌స్పిరేషన్‌తో గందరగోళంగా పూర్తిచేసేది అందుకే కథ కావాలని గోలే గాని సీరియస్‌గా రచయితని కథ వ్రాయనియ్యరు ఇది నా స్వానుభవం కూడా నేను వ్రాసింది రెండు సినిమాలే అయినా ఇందులో మదన్‌బాబు కన్నా బాదలుపడ్డాను మొదటి నుంచీ ఈ కథ బాగుంది రచయితలకు ముఖ్యంగా సినిమా రచయితలకు సంబంధించి ఉండటం చేత మరీ బాగుంది

మాల్గుడీ డేస్ ఆర్ కె నారాయణ్ రచించిన స్వామి హాజ్ ఫ్రెండ్స్ అనే చిన్న నవల చాలా పాపులర్ ఇది ఎల్లలకు నాందిటైటిల్‌గా పెట్టినట్లు గుర్తు ఎనౌన్సరు స్వామి మొదటి బాగం అంది ఆ నవల పూర్తిపేరు స్వామి హిజ్ ఫ్రెండ్స్

స్వామినాదన్ అనే స్వామికి తల్లీతండ్రీ బామ్మా స్నేహితులు ఉంటారు కాగితం పడవలో చీమ నెక్కించి ఆ చీమ నీళ్ళలో పడితే చెంపలేసుకొనే తత్వం స్వామిది ఇద్దరు స్నేహితుల మధ్య నలిగిపోతాడు చివరకి కలుసుకుని పులిహోర తింటారు అంతవరకయింది కథ ఇది బాగానే ఉంటుంది మరి

బహదూర్ షాజఫర్

పెహదూర్‌షా భగవాన్ ఝాన్సీ లక్ష్మీబాయి తాంతియాతోపే వాజిదలీషాల కంటే [illegible] చేసేదేముంది వృద్ధుడిని అనటం చాలా హృదయవిదారకంగా ఉంది ఆ రోజుల్లో ఢిల్లీ సింహాసన పక్షపాతులు చాలామంది చంపబడ్డారు



బహదూర్ షా జఫర్ లో ఒక దృశ్యం

అయినా రొట్టెల్లో పెట్టి వార్తలు అటూ ఇటు తిరుగుతున్నాయ్ ఒక గూఢచారిని చంపేశారు కంపెనీ గాడిదలు అసలు హిందూస్తాన్ అంత బలహీనమయిన వేళ ఐకమత్యం లేక పోయింది బాగుంది నాటకం

రామాయణ్

కబంధుడిని గంధర్వుడిని చేసి శబరిని అనుగ్రహించి ఆమెకి ముక్తిని ప్రసాదించి శ్రీరామచంద్రుడు స్వయంగా ధన్యుడైనాడు ఇందులో భక్తి జ్ఞానం యొక్క అవధి చూపించారు అసలు రామ కథే సుందరాతి సుందరమైనది అందులో శబరి కథ ఆటవికులకు కూడా మోక్షార్హతఉందని వాల్మీకి కవిచంద్రుడు మనకి తెలియచెప్పాడు ఎన్ని జన్మల పుణ్యం చేసుకున్నారో భారతీయులు శ్రీరామ కథ తమ జాతీయ కథ అగుటకు రామానందసాగర్‌జీ ఎంత పుణ్యవంతుడో ఈ దృశ్య కావ్యం మలిచి మనకి ఇవ్వటానికి అదృష్టం ఎందులో ఉంది? భారతీయ తలో ఉంది

నయీదిశా(యే)

రచన రవీంద్రవర్మ కుశల్ మందు మత్తులో స్నేహితుడినే చంపినట్లున్నాడు కుశల్ తల్లి తల్లి కాదు రోగ్ చంపబడిన వాడితల్లి కుశల్ జబ్బుగా ఉన్నాడని విని చూట్టానికి వస్తుంది ఆమెకు పుత్ర ప్రేమ అవదిలేనిది అప్పటికే ఉంగరం ఇచ్చి వార్డు బాయి చేత మత్తు మందు తెప్పించుకున్న కుశల్ ఆ తల్లి రొట్టె ఇవ్వగానే ఒక చేతిలో ఉన్న మందును వదిలేస్తాడు ఏమిటో ఈ మత్తు మందుల గోల దక్షిణానికి ఇంకా రానందుకు దక్షిణామూర్తికి నమస్కరిద్దాం ఇక ఈ మత్తు మందుల నాటకలు ఆపాలి ఈ వారంతో అయిపోయిందా?

శ్రీ తాపీ ధర్మారావుగారి శతజయంతి

డాక్టరు ఏటుకూరి ప్రసాద్‌గారు బొల్లిముంత శివరామకృష్ణ**గారు అక్కిరాజు** రమాపతిరావుగారు **పాల్గొన్నారు**

నేపాళం అంటే జాఫ్నా అన్నారుట తాతాజీ ఈ విషయం **ఆయన అన్నాడు** గదా అని పండితులొప్పుకుంటారా మరి విజయ విలాస కావ్యానికి వ్యాఖ్య నేను చదవలేదు విషయం వినటం వరకే

కాని ఇనప కచ్చడాలో స్త్రీ పవిత్రత కోసం చేస్సేటీ వెల్సుగా వాడారనీ ఆయన కాలంలో ఆడపిల్లలు ధరించే సిగ్గు బిళ్ళ దానికి చిహ్నమనీ అన్న తాపీ వారితో చాలామంది ఏమోగాని నేను ఏకీభవించను ఈఇనపకచ్చడాలు ముని మ్రుచ్చులు కూడా ధరించినట్లు పెద్దనగారి సిద్ధాంతం అది స్త్రీలకే పరిమితమైనది కాదు పెళ్ళి దాని పుట్టు పూర్వోత్తరాలులో దండలు చాలని తేల్చారు అగ్ని సప్తపది లాంటివి అవసరం లేదన్నారు ఆ మాటకొస్తే దండలు మాత్రం దేనికి? మాట చాలు దేవాలయం మీద బూతు బొమ్మలెందుకు? అనే దాని మీద వారి వ్యాఖ్యానంతో నేటివారు ఏకీభవించరు

సెక్సు ఎడ్యుకేషనునాడే అత్యంతావశ్యకమని మనవాళ్ళు గ్రహించారు పాత పాళీ కొత్త పాళీ లాటివి పరవాలేదు కన్యాశుల్కం లాగానో రాజశేఖర చరిత్రలానో అదొక మైలురాయి కాదు ఆయన జర్నలిజం గురించి నార్లగారి లాటి వారికి తెలియాలి సినిమాల్లో ఆయన వాడుక బాష ప్రవేశపెట్టిన ఖ్యాతి చలంగారి మాలపిల్లకి దక్కుతుంది అంతకు ముందు తాపీరు దేనికయినా వ్రాస్తే నాకు తెలియదు అయితే టి వి వారు పిలిచారు కదా అని పొగిడేయటం పండితుల అలవాటు ☐


సియోల్ ఒలింపిక్ క్రీడోత్సవ సన్నాహాలు

సియోల్‌లో ఒలింపిక్ క్రీడోత్సవాలు ప్రారంభం కావటానికి యింకా సుమారు 300 రోజులు మాత్రమే ఉన్నాయి. ఈ పోటీలు నిర్వహణ గురించి అనేక విధములైన వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని అగ్రగామి క్రీడా దేశాలు సియోల్ ఒలింపిక్స్‌ను బహిష్కరిస్తాయి అనే వార్త ప్రచారములో యున్నది. అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య అధ్యక్షుడు చేసిన ప్రకటనలు యిందుకు ఆధారము అయాయి. ఏది ఏమైన ఒలింపిక్ క్రీడలు సియోల్‌లో జరగటం ఖాయం అని వారు అనటం జరిగినది. ఒలింపిక్ క్రీడలు సియోల్‌కు కేటాయించి నప్పటి నుండి కొన్ని అగ్రగామి దేశాలు వ్యతిరేకత తెల్పాయి. నేడు అంతర్జాతీయ క్రీడారంగము రెండుగా విడిపోయిన దనటం ఖాయం. మాస్కో ఒలింపిక్స్ నుండి బహిరంగము అయినది. ఇట్టి అస్తవ్యస్త పరిస్థితులలో దక్షిణ కొరియా "సియోలు ఒలింపిక్ క్రీడోత్సవాలు" దిగ్విజయముగా జరుపుటకు దృఢసంకల్పముతో ముందుకు వెళ్తూ ఉన్నది. అక్కడి ప్రజలలో కూడా వ్యతిరేకత కనిపిస్తూంది. ఒలింపిక్ క్రీడలు నిర్వాహణ వలన తమ ఆర్థిక పరిస్థితి తారు మారు అవుతుందన్న భయము వారిలో కనిపిస్తూంది.

1986 ఆసియా క్రీడోత్సవాలు దిగ్విజయముగా జరిపి సియోలు తన నిర్వహణ శక్తి ప్రపంచానికి చాటింది. రెండేళ్ళ తర్వాత జరగనున్న ఒలింపిక్స్‌కు ఆసియా క్రీడలు "రిహార్సలు"గా భావించి వజ్ర సంకల్పముతో వాటిని నిర్వహించి. ఏదైనా కొద్దిపాటి పొరపాట్లు, అవకతవకలు జరిగిన వాటిని యిప్పుడు సరిదిద్దు కుంటున్నది. సియోలు ఒలింపిక్స్‌లో పాల్గొనే దేశాలు అన్నీ యిప్పటికే చాలా వరకు తమ జట్లలో, క్రీడాకారులను సిద్ధపరచుకొని శిక్షణ యిస్తున్నాయి. ఒలింపిక్స్‌లో పాల్గొనుట అనుమానాస్పదముగా యున్న జట్లు సహితము తమ జట్లను రూపొందించు కొనుటలో ఎట్టి నిర్లక్ష్యము వహించక ఆఖరి నిమిషములో తీసుకునే నిర్ణయము కొరకు వేచియున్నవి. అన్ని దేశాలలో తమ ప్రతిష్ఠ కాపాడు కొనుటకు, సియోల్‌లో పతకములు సాధించుటపై ఆధారపడి యున్న దన్న ధైరిలో యున్నవి. రాజకీయ విభేదాలు అంతర్జాతీయ క్రీడా రంగములో బాగా కనిపిస్తున్నాయి. ఇది ఒలింపిక్ క్రీడల మౌలిక సిద్ధాంతానికి వ్యతిరేకమని అందరికి తెలుసు. కాని ప్రతిష్ఠ కోసము, రాజకీయ కారణములకై మౌలిక సిద్ధాంతమునే వమ్ము చేస్తున్నారు

గత ఆసియా క్రీడోత్సవాల సందర్భములో నే సియోలు ఒలింపిక్ స్థాయి క్రీడాంగణములు విరామ మందిరాలు, క్రీడా కారుల గ్రామములు (ఒలింపిక్ విలేజి), పార్కులు నిర్మించు కోవటంతో పాటు నగరాన్ని అందముగా తీర్చి దిద్దటం జరిగినది. అంతటితో సంతృప్తి పొందక యిప్పటి వరకు జరిగిన ఒలింపిక్ క్రీడల కన్న బాగా జరిపారు అనిపించు కోటానికి ప్రయత్నము చేస్తున్నది. సియోలు నగరమును సుందరముగా తీర్చి దిద్దుటతో పాటు కళాత్మకము రూపొందించ టానికి 16 మిత్ర దేశముల నుండి అగ్రగామి శిల్పులను ఆహ్వానించి "ప్రప్రథమ శిల్పుల సమావేశము" ఏర్పాటు చేసి వారి వద్ద నుండి సూచనలు పొందు తున్నారు. (ఫస్ట్ యింటర్నేషనల్ ఓపెన్- ఎయిర్ స్కల్పచర్ సింపోసిజం) ఒలింపిక్ పార్కులో 17 బ్రహ్మాండమైన శిల్పాలను ప్రదర్శనకు ఉంచారు. ఒలింపిక్ క్రీడల సందర్భములో సియోలు ఒలింపిక్ క్రీడల నిర్వహణ సమాఖ్య ప్రత్యేకముగా రూపొందించిన 12 పోస్టర్లను విడుదల చేసినది. క్రీడలు, ప్రాచీన దక్షిణ కొరియా నాటి కళల మిశ్రమముగా "ఒలింపిక్ పోస్టర్"లు తయారు చేయబడ్డాయి. 18 మంది విదేశీ చిత్రకారులు నలుగురు స్థానిక చిత్రకారులు కలసి అనేక రకాల ప్రచార సామగ్రి రూపొందిస్తున్నారు. సియోల్ ఒలింపిక్స్ నిర్వహణ కార్యాచరణ సమితి "లాయిడ్ షిన్ గ్యాలరీ" అధికార లైసెన్సీలుగా ఒలింపిక్ పోస్టర్లు తయారు చేయటానికి నియమించారు. రాబోవు మార్చి నుండి డిసెంబరు వరకు కళాత్మక మైన వివిధ ఒలింపిక్ పోస్టర్ల ప్రదర్శన ప్రపంచములో ఎంపిక చేయబడిన వంద నగరములలో జరుగు తుంది. మన దేశములో యీ అవకాశము ఏ నగరము యివ్వవలసినది యింకా నిర్ణయము చేయబడ లేదు.

వాల్‌పోస్టర్



ఒలింపిక్ క్రీడలు తిలకించుటకు వచ్చు విదేశీయులకు తమ స్వంత నివాసములో ఉన్నట్లు భ్రాంతి కలగించు విధముగా ఏర్పాట్లు చేయబడినవి. సియోల్ మెట్రోపాలిటన్ గవర్నమెంటు "కొరియన్ ట్రావెల్ బ్యూరో (కె టి.బి.)ని అధికారముగా "హోమ్- స్టే- ప్రోగ్రాం నిర్వాహకులుగా నియమించింది. 1988 ఒలింపిక్స్ తిలకించుటకు వచ్చు విదేశీయులు పోటీల సమయములో కొరియా కుటుంబముతో యుండు ఏర్పాట్లు యీ సంస్థ చేయును పోటీలు తిలకించుటకు వెళ్ళ దలచిన మన దేశస్థులు- 'కొరియన్ ట్రావెల్ బ్యూరో, సిసిడీ బాక్స్ 3533 సియోల్ (ద. కొరియా) టెలెక్స్ 27360 ద్వారా అన్ని వివరములూ తెలుసుకో వచ్చును. కె. టి బి త్వరలో అన్ని దేశములలో తమ ప్రతినిధులను నియమించ నున్నది. ఈ ఏడు జూలై 1 నుండి వచ్చే ఏడు సెప్టెంబరు 30 లోగా అన్ని రిజర్వేషనులు చేయబడును. ఆ తర్వాత అవకాశము యుండదు హోమ్- స్టే కాలము రాబోవు సెప్టెంబరు 3 నుండి అక్టోబరు 2 వరకు. ఇంకా మనము అతిధి మర్యాదలకు చెల్లించ వలసినది ఒక వ్యక్తికి ఒక గదికి 25 అమెరికన్ డాలర్లు. ఇద్దరికి 30 అమెరికన్ డాలర్లు. మన దేశములో గల బుకింగ్ ఏజంట్లు ద్వారా లేదా కె. టి.బి.కు ముందుగా డబ్బు చెల్లించాలి. ఉదయం "బ్రేక్‌ఫాస్ట్ పాశ్చాత్య పద్ధతులలో యింటి వద్ద లభించును అదనముగా ఏమైన కావాలంటే ముందుగా తెల్పాలి ఆఖరి నిమిషము వరకూ పర్యటన రద్దు చేసుకొన్నా మనము చెల్లించిన అడ్వాన్సు తిరిగి యిస్తారు మనకు పరిచయస్థులున్న వారి వద్ద యుండుటకు అవకాశము యిస్తారు. ఇక సియోల్ విమానాశ్రయములో దిగగానే మనకు ఏర్పాటు చేసిన నివాసము, చేర్చు బాధ్యత కె. టి.బి వహిస్తూంది మనకు కావలసిన వివరాలు, సహాయము గైడ్ యిస్తాడు. కొరియా ఆడవారు అంటే కొంత చులకన భావము కలదు. ఆ అభిప్రాయము నిజము అనిపించకుండా యుండుటకు దక్షిణ కొరియా ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకొన్నది వ్యభిచారిణులను సియోలు నుండి దూరముగా పంపి వేసినది. విదేశస్థులను మోసగించిన పడుపు వృత్తి చేసినా కఠిన చర్య తీసుకొనుటకు గట్టి ఏర్పాట్లు చేసినది. రాబోవు సియోల్ ఒలింపిక్స్ మరువరాని ఘట్టము అనిపించునట్లు చేయుటకు కృషి జరుగు చున్నది

– ముకరమ్

హైదరాబాద్ నోట్‌బుక్

మంచి పని –

గ్రామీణ ప్రాంతాల ఆస్పత్రులకు, డిస్పెన్సరీలకు 664 మంది డాక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ప్రశంసనీయమైన కార్యం ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అక్టోబర్ 10 వ తేదీన ఈ 664 మందికి ఉత్తర్వులు స్వయంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమానుసారం విశేషార్హతలను బట్టి ఈ డాక్టర్ల ఎంపిక జరిగింది. ఉత్తర్వులు అందజేయడం జూబ్లీ హాలులో జరిగింది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రజలకు సేవచేయడానికి బద్ధ కంకణమైన ప్రభుత్వపు ఆదర్శాలకు అనుగుణంగా జరుగుతున్న ఈనియామకం చరిత్రాత్మకమైందని అన్నారు. డాక్టర్లు డబ్బు విషయంలో పేరాస మాని రోగులను సేవాభావంతో ఆదుకోవాలి. డబ్బుకు అన్నిటి కన్నా హెచ్చు విలువ వున్నంత వరకు అవినీతిని రూపుమాపలేము, ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం సంఘంలో లేమిని తొలగింప జేయడం వైభవోపేతమైన అపార ధనాన్ని చేకూర్చుతున్న చలన చిత్ర ప్రపంచాన్ని వదలి, ప్రతివారికి అభివృద్ధ్యవకాశాలు కలిగించే సంఘాన్ని రూపొందించడానికి అంకితం కావాలని వచ్చాను. కనుక డాక్టర్లూ అంకిత భావంతో రోగులకు సేవ చేయాలి. గ్రామ ప్రాంతాలలో "పని చేసిన డాక్టర్లకే ప్రమోషన్ల అవకాశాలు ఎక్కువగా వుండాలనేది ప్రభుత్వ విధానం. దానిని మరొకమారు నొక్కి చెబుతున్నాను. నేడు నియమితులైన 664 మంది సివిల్ అసిస్టెంట్ సర్జనులలో 329 మంది మహిళలు ఉండడం నాకు సంతోషకరంగా వుంది. నేను మిమ్ములను ప్రభుత్వ ప్రతినిధులుగా గ్రామీణ ప్రాంతాల ప్రజల వైద్య సేవకై పంపుతున్నాను. – అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ వేంకటేశ్వరరావు రాష్ట్రంలోని ప్రాథమికారోగ్య కేంద్రాలలోని దుస్థితికి విచారం ప్రకటిస్తూ, ఈ కేంద్రాలను నెలకొక మారైనా పర్యవేక్షించాలని సీనియర్ మెడికల్ ఆఫీసర్లకు ఆదేశాలిచ్చామని అన్నారు. గ్రామ ప్రాంతాలలో వైద్య సహాయం అభివృద్ధి చేయడానికి వివిధ పరిశీలక బృందాల నివేదకలను బట్టి చర్యలు తీసుకుంటాము. గ్రామీణారోగ్య కేంద్రాలకు, డిస్పెన్సరీలకు పక్కా భవనాలు నిర్మించడం విషయంలో వైద్య సహాయ గృహ నిర్మాణ సంస్థ నెలకొల్పబడిందని. ఇది 60 కోట్ల రూపాయల భవన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో 1049 ప్రాథమికారోగ్య కేంద్రాలున్నాయి. వీటిలో 451 కేంద్రాలలో భవన నిర్మాణం పూర్తయింది. ఇప్పుడు నియమించిన 664 మంది కొత్త డాక్టర్లు కాక ప్రభుత్వపు సర్వీసులో 6221 మంది డాక్టర్లున్నారు. కొత్తగా నియమితులైన వారిలో 128 మంది ఎం. డి.లు, ఎం. ఎస్.లు వున్నారు. 110 మందికి వివిధ ప్రత్యేకార్హతలు ఉన్నాయి – అని ఆరోగ్య శాఖామంత్రి అన్నారు. ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ పి.ఎల్. సంజీవరెడ్డి ప్రారంభంలో స్వాగతం చెబుతూ, క్రీస్తు శకం 2000 వ సంవత్సరానికి రాష్ట్రంలోని అందరికీ ఆరోగ్యం కలిగించడం ప్రభుత్వ లక్ష్యమని, శిశు మరణాలను తగ్గించడానికి, ఆయుఃప్రమాణాన్ని పెంచడానికి, కుటుంబ నియంత్రణ పథకం వ్యాప్తికి ప్రయత్నిస్తున్నదని ఆయన తెలిపారు. ఆరోగ్య సేవల డైరెక్టర్ డాక్టర్ డి. సుందరరావు వందన సమర్పణ చేశారు. ఈ నియామకం జరిగిన తర్వాత నేను నియామక పత్రాలు తీసుకొన్న కొందరు మహిళలను అడిగాను ఏమమ్మాఎప్పుడు వెళ్తున్నారు కొత్త ఉద్యోగాలకు? అనడిగాను. ఎక్కడ వెళ్లతాంఅంకుల్! గ్రామాలలోని పరిస్థితి మీకు తెలీదా? అక్కడ మోతుబరి వారంతా పెత్తనం చేస్తారు. ఆ మందు ఇవ్వండి, ఈ మందు ఇవ్వండి అనిపెత్తనం చేస్తారు. ఆడ డాక్టర్ల వెంటబడే వాళ్ల సంగతి చెప్పక్కర్లేదు. ఇండ్లు సరిగ్గా దొరకవు. ఏఊరి పెద్ద ఇంట్లో అద్దెకున్నా, అతడు డాక్టర్లు తమ గులాములనుకుంటాడు. ఈ పరిస్థితిలో ఎలా వెళ్లగలుగుతాం? – అని ఎదురు ప్రశ్న వేశారు ఈ సమస్యలు నిజంగా న్యాయమైనవి. ప్రభుత్వం ఆడడాక్టర్లకు తగిన రక్షణ కల్పించడం అవసరం మందులు, వసతి విషయంలో ఆరోగ్య శాఖామంత్రి ఇచ్చిన హామీలు ఎంత త్వరగా కార్యరూపం దరిస్తే అంత మంచిది.

విశాలాంధ్ర సంచార పుస్తకాలయం

ప్రజలలో మూఢాచారాలను అనవసరమైన భీతాహాన్ని పోగొట్టి విజ్ఞాన వికాసాలు కలిగించడానికి అభ్యుదయ సాహిత్యం పంచి పెట్టే ఉద్దేశంతో కృషి చేస్తున్న విశాలాంధ్ర ప్రచురణాలయం గ్రామీణులకు ఇంటివద్దనే సాహిత్యాన్ని అందించే ఉద్దేశంతో విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని– వ్యానును ఏర్పాటు చేసింది. దీని ప్రారంభోత్సవం అక్టోబర్ 15వ తేదీ సాయంకాలం విశాలాంధ్ర విజ్ఞాన భవనంలో జరిగింది. సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ప్రారంభంలో విశాలాంధ్ర ప్రచురణా లయం జనరల్ మేనేజర్ శ్రీ రాజేశ్వరరావు స్వాగతం చెబుతూ విశాలాంధ్ర ప్రచురణాలయం 37సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ, 1200 పుస్తకాలు ప్రచురించిందని, వ్యాపార దృష్టితో కాక కేవలం అభ్యుదయ, విజ్ఞాన సాహిత్య ప్రచార లక్ష్యంతో సేవ చేస్తున్నదని అన్నారు ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర భూమి సంపాదకులు శ్రీ గజ్జల మల్లారెడ్డి విశాలాంధ్ర ప్రచురణాలయం కృషిని ప్రశంసిస్తూ అజ్ఞానాంధ తమస్సును భేదించడానికి సాహిత్యం సరైన అస్త్రమని, అనేక విరుద్ధ శక్తుల కోలాహలంలో అభ్యుదయ సాహిత్యాన్ని పంచిపెట్టే

అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా "లయన్ లేడీస్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెట్రో వారు, లిటిల్ సిస్టర్ ఆఫ్ ది పూర్" నంబూరులో ప్రసిడెంట్ : జి. మాలతీ కిషోర్ ఆధ్వర్యంలో స్టీలు సామాన్లు, బట్టలు, డ్రింక్స్ వగైరా పంచిపెడుతున్న దృశ్యం.



అవీ - ఇవీ - అన్నీ



విద్వాన్ విశ్వం కన్నుమూత

ప్రముఖపత్రికా రచయిత, కవి, పండితుడు విద్వాన్ విశ్వం (72) 1987 అక్టోబరు 19న తిరుపతిలో కన్ను మూసారు.

శ్రీ విశ్వం 1915 లో అనంతపురం జిల్లాలోని తరిమెల గ్రామంలో జన్మించారు. విద్వాన్ విశ్వంగా ప్రసిద్ధులయారు. 1945లో "మీజాన్" అనే తెలుగు పత్రిక ద్వారా రచయితగా పరిచయమయ్యారు. ఆ తరువాత "ప్రజాశక్తి" లో 1948 వరకు పని చేశారు. మద్రాసులో కొన్నాళ్ళు ఉపాధ్యాయుడిగా ఉన్నారు. ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ మొదలయిన పత్రికలలో పని చేసారు.

శ్రీ విశ్వం స్వాతంత్ర్య సమరయోధులు కూడా. ఆయన స్వంత రచనలు, అనువాదాలు దాదాపు నూట పది పైగా ఉన్నాయి. అథర్వణ వేదం 5 సంపుటాలను తెలుగులో తర్జుమా చేసారు. సంస్కృత పంచతంత్రాన్ని కథలుగా తెలుగులో అనువదించారు.

వీరు రచించిన పెన్నేటిపాట తెలుగులో ఎంతో ప్రాముఖ్యాన్ని పొందింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదును, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వారు డి. లిట్. బిరుదును ఇచ్చి సత్కరించారు. 1981 నుంచి తిరుమల - తిరుపతి దేవస్థానం ప్రచురణలకు సంపాదకులుగా పని చేస్తున్నారు. వీరికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వ్యోమా '88

స్వామి వివేకానంద 125 వ జయంత్యుత్సవం సందర్భంగా వివేకానంద కేంద్రం వోమా '88 అనే అఖిల భారత యువజన సదస్సు నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ శ్రీ ఎం. హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు వివేకానందపురం కన్యాకుమారిలో '88 జనవరి 18 నుంచి 24 వరకు జరుగుతుంది.

కళాశాలల, విశ్వవిద్యాలయాల లేదా ఏ ఇతర సంస్థల నుంచి, వ్యక్తిగతం కూడా 18-30 సం ల యువతీ, యువకులు పాల్గొనవచ్చును. వివరాలకి కన్వీనర్ - వ్యోమా '88, వివేకానంద కేంద్రం వివేకానందపురం, కన్యాకుమారి - 629702కు రాసి తెలుసుకోవచ్చును.

జి. ఎస్. ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పోటీలు

నటుడు, ప్రయోక్త, స్వర్గీయ జి. ఎస్. ఆర్ మూర్తి స్మారక అఖిల భారత నాటక పోటీలు 1988 జనవరి 22 నుంచి 26 వరకు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగుతాయి వివరాలకు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పరిషత్, కేరాఫ్ స్వదేశీ భండార్ ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002 అనే చిరునామాకి రాయవచ్చు.

ఉత్తమాశయ ప్రేరితమైన విశాలాంధ్ర ప్రచురణాలయం చేస్తున్న సేవకు ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నానని, పణ్యవీధిలో పుణ్యాంగనలాగ విశాలాంధ్ర ప్రచురణాలయం వ్యాపారిక దృష్టిగల సంస్థల మధ్య నిలవదొక్కుకుని సేవా దృష్టితో విజ్ఞానం పంచుతున్నదని అన్నారు. భారతదేశంలో సోవియట్ యూనియన్ వ్యాపార ప్రతినిధి శ్రీ వి. ఐ. నెమిషయేవ్, ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు, భారతదేశంలో సోవియట్ యూనియన్ వ్యాపార ప్రతినిధి వర్గం అసిస్టెంట్ ట్రేడ్ కమిషనర్ శ్రీ ఎ. వి. ఊహొవే, విశాలాంధ్ర విజ్ఞాన సమితి కోశాధికారి శ్రీ ఎస్. సుధాకర్‌రెడ్డి విశాలాంధ్ర ప్రచురణాలయం కృషిని ప్రశంసిస్తూ సందేశాలిచ్చారు. శ్రీ జనార్దన్ ధన్యవాదాలతో ప్రారంభోత్సవం సమాప్తమైంది.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నిరసన

భారతీయ మహిళా జాతీయ సమాఖ్యకు అనుబంధమైన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవజోషీని బర్తరఫ్ చేయాలని, గడచిన నెల రూప్‌కుంవర్ సహగమనం జరిగిన దేవరాలా గ్రామంలో జరిగిన "ఛుండీ మహోత్సవం"లో పాల్గొన్న రాజస్థాన్ శాసన సభ్యులను అరెస్టు చేయాలని కోరుతూ అక్టోబర్ 15న ఊరేగింపు జరిపి సచివాలయం వద్ద ధర్నా చేసింది. ఈ సమాఖ్య ప్రతినిధివర్గం రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బేన్‌జోషీని కలుసుకొని, దేవరాలా గ్రామంలో సతీ స్మారక నిర్మాణాన్ని ఆపాలని, రూప్‌కుంవర్ పేరుతో సేకరించిన విరాళపు ధనాన్ని జప్తు చేయాలని, సహగమన సంఘటనను గొప్పగా ప్రశంసిస్తున్న శాసన సభ్యులను అరెస్టుచేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేసింది. ఈ రాష్ట్రంలో సతీ సహగమనానుకూల ప్రదర్శనలను, మందిరాల నిర్మాణాన్ని నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని కూడ ఈ ప్రతినిధి వర్గం గవర్నరును కోరింది. ఈ సంఘటనను ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ మూడు వారాల తర్వాత ఖండించడం ఆశ్చర్యకరంగా వుందని, ఈ సంఘటనలో పాల్గొన్న వారిపై తీసుకొన్న చర్య కూడ తీవ్రంగా లేదని ప్రతినిధి వర్గం విమర్శించింది. సమాఖ్య ఆవేదనను కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వాలకు తెలియజేస్తానని గవర్నర్ శ్రీమతి జోషి ప్రతినిధివర్గానికి హామీయిస్తూ, స్వచ్ఛంద సంస్థలు ఈ సమస్యను పెద్ద యెత్తున ప్రజలకు తెలియ జేయవలసిన అవసరం ఉందని అన్నారు. నిజానికి సహగమనం ప్రాచీనకాలంలో లేనే లేదు. అలావుంటే కౌసల్య కైకేయి, సుమిత్రలు, కుంతి భర్త మరణానంతరం బ్రతికి వుండేవారుకారు. అత్యంత ప్రేమ గలవారు భర్త వియోగం భరించక, ప్రేమ తీవ్రతతో మరణించారంటే, అది వేరేమాట. ఈ దారుణ కర్మ ఎక్కడ జరిగినా ఖండించవలసిందే.

హైదరాబాద్ నోట్‌బుక్

ఉపశ్రుతి

అయ్యా, మీరు ఇన్నిసార్లు విమర్శించారు గదా! జంట నగరాల రోడ్లు కొంచెమైనా బాగుపడ్డాయా?- అనడిగారు నన్ను వెక్కిరింతగా ఒకరు. మంచి పనులు చేయి, చెడు పనులు చేయవద్దు. అని వేదం మొదలు సకల మత గ్రంధాలూ కొట్టుకుంటున్నాయి కదా. చెడు ఏమైనా తగ్గిందా? లోపాలు చూపి బాగుపరచమని సలహా యివ్వడం పత్రికా రచయిత ధర్మం. వినకపోతే వినని వారి కర్మ- అన్నారు ఆ ప్రశ్న విన్న ఒకలో కజ్జాడు

- తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada 520 003 Acting Editor M Madhava Rao, Chief Editor S Radhakrishna
Phones Business 61247 61248 75569 Editorial 75667